ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 324 పేజీలు : 8+16 వెల : 8.00

ఇక ఆధార్‌కు పాస్‌పోర్టు తరహా వెరిఫికేషన్

గుజరాత్‌లో మద్యపాన నిషేధం సడలింపు 5లో




మాజీ ప్రధాని పివి 19వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని 'జ్ఞాన భూమి' వద్ద శనివారం నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి రేవంత్ తదితరులు

## తెలంగాణ మణిదీపం మన పివి

### దేశ కీర్తి ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి

### పివి 19వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్23:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 19వ వర్ధంతి వేళ హైదరాబాద్‌లోని 'పీవీ జ్ఞానభూమి' వద్ద గవర్నర్‌తమిళిసై నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా మంత్రులు,పీవీ కుటుంబ సభ్యులు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,కాంగ్రెస్ నేతలు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. దేశ ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టడానికి పీవీ చేసిన సంస్కరణలను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. పీవీ నరసింహారావును గుర్తు చేసుకున్న రేవంత్‌రెడ్డి దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి అని కీర్తించారు. ≫2

## ఇక టార్గెట్ 16

### ఎంపి సీట్లపై కాంగ్రెస్ ఫోకస్

### లోక్‌సభ ఎన్నికలు లక్ష్యంగా అడుగులు

### మల్కాజ్‌గిరి లోక్‌సభపై తుమ్మల, యాష్కి సమీక్ష

### 11 స్థానాలకు అభ్యర్థులు రెడీ



**హైదరాబాద్, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విజయో త్సాహంతో ఉన్న కాంగ్రెస్‌రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో విజయదుందుబి మ్రోగిం చేందుకు కసరత్తు చేస్తున్నది. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ రానున్న లోక సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి బరిలో నిలుపాలని టిపిసిసి రాజకీయ వ్యవ హారాల కమిటీ సమావేశం ఇటీవలే తీర్మానించింది. ఈ తీర్మానంతో కూడిన లేఖను సోనియాగాంధీకి, అదిష్ఠానికి పంపింది. త్వరలో జరగబోయే లోకసభ ఎన్నికల కోసం మంగళవారం జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావే శంలో కార్యాచరణ సిద్దం చేసింది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు గాను 16 దక్కించుకోవడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే అధ్యక్షతన గాంధీభవన్‌లో రెండుగంటలకు పైగా జరిగిన ఎపిఎసి సమావేశం కార్యచరణ చేసింది. సంక్రాంతి తరువాత లోక్‌సభ అభ్య ర్థులను ప్రకటిస్తామని కూడా విస్పష్టమైన ప్రకటన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసి లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించారు. అంతేకాదు లోక్‌సభ ఎన్ని కల ఇంచార్జులను కూడా ఖరారు చేశారు. చేవెళ్ళ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత తీసుకున్నారు. సికిందరాబాద్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాల ఇంచార్జ్ బాధ్యత డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇచ్చారు. మంత్రులు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలకు కూడా లోక్‌సభ ఇంచార్జ్ బాధ్యతలు కట్టబెట్టారు. రాష్ట్ర మంత్రులు ఇంచార్జ్‌లుగా వుండే లోక్ సభ స్థానాలు మెదక్ దామోదర రాజనర్సింహా ఆదిలాబాద్ సీతక్క, నల్లగొండ ఉత్తమ్, భువనగిరి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, వరంగల్ కొండసురేఖ, ఖమ్మం మహబూబాద్ పొంగులేటి పెద్దపల్లి శ్రీధర్‌బాబు, కరీంనగర్ పొన్నం ప్రభాకర్, మల్కాజిగిరి తుమ్మలనాగేశ్వరావు, నాగర్‌కర్నూల్ జూపల్లి కృష్ణారావు, నిజామా బాద్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జహిరాబాద్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డిలకు బాధ్యత ఇచ్చారు. ఓవైపు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులను ప్రకటిస్తే ఏఐసిసి కూడా అదే రోజు లోక్‌సభ నియోజకవర్గ పరిశీలకులను నియమించింది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా బిజెపి, బిఆర్‌ఎస్ నుంచి ముఖ్యనేతలను చేర్చుకొని టికెట్టు ఇచ్చి గెలిపించుకోవాలనే ఎత్తుగడపై కూడా సమాలోచనలు టిపిసిసిచేస్తున్నది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక కూడా తెలంగాణ నుంచి బరిలో దింపాలని కాంగ్రెస్ శ్రేణుల నుంచి డిమాండ్ వస్తున్నది.

లోక్‌సభలో పోటీలో నిలిచేందుకు 11 చోట్లలో ఇద్దరేసి బలమైన అభ్యర్థులు వున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. పెద్దపల్లి, ఖమ్మం, మహబూ బాబాద్, వరంగల్, మెదక్, జహిరాబాద్, చేవెళ్ళ, నాగర్‌కర్నూల్,మహబూబ్ నగర్, భువనగిరి నల్లగొండలో ఇప్పటికే ఇద్దరేసి అభ్యర్థులు పోటి పడుతు న్నారు. అయితే అభ్యర్థుల ఎంపిక ఈ స్థానాలకు పెద్ద కష్టం కాదని తెలుస్తోం ది. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని జానారెడ్డి పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే పటేల్‌రమేష్‌రెడ్డి అసెంబ్లీ నియో జకవర్గం సీటు త్యాగం చేయడంతో ఆయనకు ఇచ్చేందుకు రాహుల్‌గాంధీ కట్టుబడి వున్నట్లు విశ్వసనీయ వర్గాల భోగట్టా. భువనగిరి నుంచి కొమటిరెడ్డి లక్ష్మి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలలో ఒకరికి టికెట్టు ≫2



## రాష్ట్ర కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షీ

### ఠాక్రే గోవాకు, మాణికం ఠాకూర్ ఎపికి

**హైదరాబాద్, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇంచార్జ్‌గా దీపా దాస్ మున్షీని ఏఐసిసి కార్యదర్శి కెసి వేణు గోపాల్ నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహు ల్‌గాంధీ,ఏఐసిసి అధ్యక్షుడు నిర్ణయం మేరకు దక్షిణాది రాష్ట్రాలలోని ఇంచార్జ్‌లలో సవరణ చేపట్టారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు తెలంగాణకు కాంగ్రెస్ ఇంచార్జ్‌గా వ్యవహా రించిన మాణిక్యరావ్ ఠాక్రేను గోవా కాంగ్రెస్ ఇంచార్జ్‌గా నియమించారు. మాణిక్యరావ్ ఠాక్రే రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్‌గా వున్న సమ యంలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది. దీపాదాస్ మున్షీ తెలంగాణ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కని వారిని బుజ్జగించేందుకు జానారెడ్డితో కలిపి ఏర్పాటు చేసిన బృందంలో ≫2



## 27న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాక

### బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన: సిఎస్

**హైదరాబాద్, డిసెంబరు23 ప్రభాతవార్త:** ఉప రాష్ట్రపతి జగదీశ్‌ధన్‌ఖడ్ ఈనెల 27న హైద రాబాద్‌కు రానున్న నేపథ్యంలో అన్ని విభా గాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన రీతిలో అన్ని ఏర్పాట్లుచేయాలని ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికా రులను ఆదేశించారు. శనివారం ఉపరాష్ట్రప తి పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పా ట్లపై సిఎస్ వివిధ శాఖల అధికారులతో సచి వాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఉపరాష్ట్రపతి రావడం ఇదే తొలిసారి కావడంతో పోలీసు బందోబస్తుతో పాటు పోలీసు బ్యాండ్‌ను కూడా ఏర్పాటు చేయా లని సిఎస్ ఆదేశించారు. బ్లూబుక్ ప్రకారం తగిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయా లని సిఎస్ సూచించారు. ఆరోగ్య, రోడ్లు భవనాలు, జిహెచ్ఎంసి, ≫2

### ఆటో డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్‌లకు

## రూ.5 లక్షల ప్రమాద బీమా

### రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం

### భవనం పైనుంచి పడి మరణించిన స్విగ్గి డెలివరీ బాయ్ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయం

### ఓలా మాదిరిగా టిహబ్ ద్వారా ఒక యాప్

### ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్‌లు, ఆటో డ్రైవర్లతో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్23:** క్యాబ్ డ్రైవర్లు,ఫుడ్ డెల వరీ బాయ్‌లు, ఆటో డ్రైవర్ల కోసం రూ.5లక్షల యాక్సిడెంటల్ పాలసీ తీసుకురావడంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. 4 నెలల క్రితం స్విగ్గి డెలివరీ బాయ్ కుక్క తరిమితే భవనం పైనుంచి పడి మృతి చెందిన ఘటనలో మృతుడి కుటుంబం వివరాలను సేకరించి సిఎం సహాయనిధి నుంచి ఆ కుటుంబానికి రూ.2లక్షలు అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదే శాలు ఇచ్చారు. అదే విధంగా క్యాబ్ డ్రైవర్ల కోసం ఓలా మాదిరిగా టీ-హాబ్ ద్వారా ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. శనివా రం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్‌లు, ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకోవడానికి నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. సామాజిక రక్షణ కల్పించడంలో మా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరి స్తుందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అసంఘటిత కార్మికుల ఉపాధి,సామాజిక భద్రతకు చర్యలు తీసుకుంటామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఈ క్రమం లో విధాన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇందుకోసం రాజస్థాన్‌లో చేసిన చట్టాన్ని అధ్యయనం చేసి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సమర్థవంతమైన చట్టాన్ని ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. 'సంస్థలు కూడా కేవలం లాభాపేక్ష మాత్రమే చూడకుండా.. కార్మికులు,ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి పెట్టాలి. గివ్ అండ్ టేక్ పాలసీని పాటించని ఎంత పెద్ద సంస్థలపైనైనా చర్యలు తీసుకోవడానికి వెనుకా డబోమన్నారు. నాలుగు నెలల క్రితం స్విగ్గి బాయ్‌ను కుక్క తరిమితే భవనంపై నుంచి పడి మృతి చెందాడని అప్పటి ప్రభుత్వం వైపు నుంచి ఏదైనా సాయం అందిస్తారని ఆనాడు చూశాను, కానీ ఆ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. ప్రభు త్వాలు ఇలాంటి సంఘటనలు జరిగిన సమయంలో మానవత్వంతో వ్యవహరిం చాలని పేర్కొన్నారు. అందుకే ఈ కుటుంబం వివరాలు సేకరించి సిఎం సహా యనిధి నుంచి ఆ కుటుంబానికి రూ.2లక్షలు అందించాలని అధికారు లకు ఆదేశాలు ఇస్తున్నామన్నాని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈనెల 28 ≫2




## పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లు

### హుజూర్‌నగర్‌లో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా ఇండ్లు,ఇండ్లస్థలాలు ఇస్తామని పౌరసరఫరాలు,నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.గృహనిర్మాణ,రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామిగట్టు వద్ద గత కాంగ్రెస్ హయాంలో నిర్మించబడిన 2,160మోడల్‌కాలనీ గృహాలను ఆయన పరిశీలించి అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయిరాజ్,గృహ నిర్మాణ, ఆర్అండ్‌బి,నీటిపారుదలశాఖల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఒక ఆర్థిక సంవత్సరంలో 13లక్షలకుపైగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందన్నారు. అసెంబ్లీ ఎని న్నికలలో తెలంగాణ రాష్ట్రప్రజలు నియంతృత్వ,దుర్మా ర్గ అవినీతి పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారు కన్నకలలను నిజం చేస్తామన్నారు.బిఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్‌పాలనలో అవినీతి ఉండదని,ప్రజా సంక్షేమమే లక్ష్యం గా పనిచేసి పేదప్రజల చిరునవ్వులో భాగస్వామ్యం అవుతామన్నారు.నియోజకవర్గంలోపెండింగ్‌లోఉన్న లిఫ్ట్‌ఇరిగేషన్,ఆర్అండ్‌బి,పంచాయితీరాజ్,గృహనిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అధికారులు సమన్వ యంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.పార్టీ ఎన్నికలహామీలో భాగంగా ఆరుగ్యారంటీల్లో రెండుగ్యారంటీలు ఒకటి మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం,రూ.10లక్షల వరకు ఉచిత కార్పోరేట్‌వైద్యం అమలు జరుగుతున్నాయన్నారు.వంద రోజుల్లో మిగతా నాలుగుగ్యారంటీలు అమలుచేసికాంగ్రెస్ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామన్నారు.గృహనిర్మాణ,రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో గృహనిర్మాణమంత్రిగా ఉన్న సమయంలో 109ఎకరాల దేవాదాయభూమిని రూ.20కోట్లతో కొనుగోలు చేసి నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను 70శాతం పూర్తయిన తర్వాత ప్రభుత్వం మారి కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30శాతం పనులు పూర్తి చేయలేక పేదలకుఇండ్లుఇవ్వలేని చేతగాని నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు.గత 10సంవత్సరాల బిఆర్‌ఎస్ పాలనలో 150డబుల్ బెడ్‌రూం ఇండ్లు మాత్ర మే ఇచ్చి గొప్పలు చెప్పుకున్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.77ఎకరాల్లో ఆదర్శ మోడల్ కాలనీలో ఉన్న 2,160 డబుల్ బెడ్‌రూం ఇండ్ల ను రాబోయే ఆరునెలల్లో పూర్తి చేసి అర్హులైన అసలైన పేదలకు ఇండ్లు పంచిపెడతామన్నారు.అలాగే 32 ఎకరాల్లో ఉన్న ఖాళీ స్థలంలోఅర్హులైన పేదలం దరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకుంటామన్నారు.కాంగ్రెస్ పాలనలో మేం పాలకులంకాదు,సేవకులం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 10రోజుల్లో అభివృద్ధి పై విమర్శలు చేసిన బిఆర్‌ఎస్ నేతలకు కాంగ్రెస్‌పార్టీ ఆరు హామీలను వందరోజులలో అమలుచేసి చూపిస్తామన్నారు.ఈనెల 25న సిఎం రేవంత్‌రెడ్డి ద్వారా ప్రజలకు తీపికబురు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావు,అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, ఎ.వెంకటరెడ్డి,నీటి పారుదలశాఖ ఛీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య,ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, సిఈవో సురేష్‌కుమార్, పిడి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేడో, రేపో ఉత్తర్వులు జారీ

### క్రిస్మస్, సంక్రాంతి పండుగల నేపథ్యంలో ప్రభుత్వం ఆలోచన

## మాస్క్ తప్పనిసరి!



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ దేశ వ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొవిడ్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనుంది. అందులో భాగంగా మాస్క్‌ను ≫2



## చిదంబరం నేతృత్వంలో ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కాంగ్రెస్ పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం 16 మందిసభ్యుల తో కూడిన మేనిఫెస్టో కమిటీని నియమిం చింది. సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి రాజ్యసభ సభ్యుడు పి.చిదం బరం ఈ కమిటీకి చీఫ్‌గా వ్యవహరిస్తున్నా రు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కమిటీలో కీలకంగాపనిచేస్తారు. కాం గ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంనుంచే సార్వ త్రిక ఎన్నికలకు పార్టీ నగారా మోగించింది. క్షేత్రస్థాయినుంచి కేడర్‌ను అప్రమత్తంచేసింది. దీనికితోడు వరుసవెంబడి కాంగ్రెస్ కమిటీ లను నియమిస్తూ వస్తోంది. ప్రస్తుత మేనిఫె స్టో కమిటీకి ఛైర్మన్‌గా చిదంబరం, ఛత్తీస్‌ఘ ర్ మాజీ డిప్యూటిసిఎం టిఎస్ సింగ్‌దేవ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. సీనియర్ నాయకులు కేంద్రమాజీ మంత్రులు ఆనంద్‌శర్మ,జైరామ్ రమేష్‌తో ≫2



ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం తిరుమలలో భక్తుల రద్దీ దృశ్యం



భద్రాచలంలో ఉత్తరద్వారం ద్వార సీతారామచంద్రస్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

## వైకుంఠ ఏకాదశి.. కిటకిటలాడిన ఆలయాలు

### ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు బారులు

### తిరుమల, భద్రాచలం, యాదాద్రి, అన్నవరం తదితర పుణ్యక్షేత్రాలకు వెల్లువెత్తిన భక్తులు

### తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో రాక

### తిరుమలలో 10 రోజులు కొనసాగనున్న ఉత్తరద్వార దర్శనం

**ప్రభాతవార్త, న్యూస్‌నెట్‌వర్క్:** ముక్కోటి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని పలుఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వార నుంచి స్వామి వారి దర్శనానికి తెల్లవారు జామున నాలుగుగంటల నుంచే భక్తులు బారులు తీరారు. అన్ని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సంద ర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరుమల, సింహాచలం, అన్నవరం, శ్రీశైలం వంటి ముఖ్య పుణ్యక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి రోజున ఆలయాల్లోన్ల ఉత్తర ద్వారం గుండావిష్ణుమూర్తిని సందర్శిస్తే సమస్త పుణ్యపరంపంరలు చేకూరుతాయని ≫2



శనివారం బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వీడ్కోలు పలుకుతున్న గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

# ఇక టార్గెట్ 16

≫ ఇవ్వనున్నారు. మమబూబ్‌నగర్ నుంచి వంశీచందర్‌రెడ్డి, సీతా దయాకర్‌రెడ్డి పేర్లు పరిశీలిస్తున్నారు. నాగర్‌కర్నూల్ నుంచి మల్లురవి పరిశీలిస్తున్నారు. చేవెళ్ళ అభ్యర్థిగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి లేదా బిఆర్‌ఎస్ నుంచి వచ్చే మరొక వ్యక్తికి ఇవొచ్చు అని ప్రచారం సాగుతోంది. మల్కాజ్‌గిరి నుంచి మైనంపల్లి హనుమంతరావును దిపించే అవకాశం వుందని కూడా చర్చ జరుగుతోంది. పెద్దపల్లి నుంచి వెంకటస్వామి మనుమడు వివేక్ కుమారుడు వంశీ లేదా పెరికశ్యాం ను బరిలో నిలుపనున్నారు. ఖమ్మం నుంచి హానుమంతరావు, రేణుకచౌదరి, పొట్లనాగేశ్వరరావులో ఒకరిని ఎంపికచేస్తారని సమాచారం. మహబూబాబాద్ నుంచి బలరామ్‌నాయక్, విజయబాయిలోఒకరిని నిలిపే అవకాశం వుంది. వరంగల్ నుంచి ఎస్ రాజయ్య, దొమ్మట సాంబయ్య, అద్దంకిదయాకర్ పేర్లు పరిశీలనలో వున్నాయి. మెదక్ నుంచి సోనియాగాంధీ పోటీ చేయకపోతే విజయశాంతికి ఇచ్చే అవకాశాలు వున్నాయి. అయితే జగ్గారెడ్డి కూడా పోటి పడొచ్చు అని వినపడుతోంది. జహీరాబాద్‌నుంచి సురేష్ షెట్కార్ పేర్లను పరిశీలించే అవకాశం వుంది.

**ఐదు లోక్‌సభ స్థానాలలో త్రిముఖ పోటి**

ఆదిలాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ స్థానాలపై ప్రత్యేక దృష్టిని కాంగ్రెస్ సారించింది. ఇక్కడ బిఆర్‌ఎస్ బిజెపి నుంచి కూడా పోటీ ఎదురవుతుందని కాంగ్రెస్ అదినాయకత్వం భావిస్తోంది. త్రిముఖ పోటిని ఎదరుక్కొనే సత్తాగలవారిని ఎంపిక చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలు జారిచేసింది. దీనితో ఇక్కడ బలమైన అభ్యర్థికోసం అన్వేషణ జరుగుతోంది. హైదరాబాద్ నుంచి అజాహారుద్దీన్ లేదా ఫిరోజ్‌ఖాన్, సికిందరాబాద్‌నుంని అనిల్ కుమార్ యాదవ్ లేదా నవీన్‌యాదవ్, నిజమాబాద్ నుంచిధర్మపురి సంజయ్ లేదా టి.జీవన్‌రెడ్డి, కరీంనగర్ నుంచి అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి లేదా ఎమ్మెస్సార్ మనుమడు రోహిత్‌రావు, పాడి ఉదయానంద్‌రెడ్డి, ఆదిలాబాద్ నుంచి నరేశ్ జాదవ్, లేదా మరో అదివాసి పేర్లు పరిశీలిస్తున్నారు. అసెంబ్లీ సీట్లు త్యాగం చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఏదీ ఏమైనా కాంగ్రెస్‌కు అనుకూలంగా వాతావర్ణం వుండటంతో ఇన్నాళ్ళు ముసుగుపెట్టి పడుకొన్న వాళ్ళు కూడా మేమున్నాము అని కలుగులోంచి బయటికి వస్తున్నారు.

**చిదంబరం చైర్మన్‌గా మెనిఫెస్టో కమిటి**

లోక్‌సభ ఎన్నికలకు మెనిఫెస్టో రూపొందించేందుకు ఏఐసిసి కసరత్తు ప్రారంభించింది. చిదంబరం చైర్మన్‌గా, టిఎస్‌సింగ్ డియో కన్వీనర్‌గా మానిఫెస్టో కమిటీని ఏర్పాటు చేసింది. మానిఫెస్టోకమిటిలో సిద్దరామయ్య, ప్రియాంకవధేరా, ఆనంద్‌శర్మ, జయరాంరమేష్, శశిథరూర్, గైకాంగమ్, గౌరవ్‌గొగాయ్, ప్రవీణ్ చక్రవర్తి, ఇమ్రాన్ ప్రతాఫ్‌ఘర్, కె.రాజు, ఓంకార్‌సింగ్, రంజిత్‌రంజన్, జిగ్నేష్‌మేవాని, గురుదీప్‌సింగ్‌సప్పల్ వున్నారు. ఇదిఇలా వుంటే తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు ఇంచార్జీలు వారి వారి నియోజకవర్గాలల్లో ఎన్నికల వ్యూహాలపై కసరత్తు ప్రారంభించారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆ నియోజకవర్గంపై శనివారం సమీక్ష నిర్వహించగా తెలంగాణ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ హాజరైనారు.

## ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

### వీడ్కోలు పలికిన గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్23:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటన ముగిసింది. హాకీంపేట్ విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క అధికారులు రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ఈనెల 18 నుంచి 23వ తేదీ వరకు హైదరాబాద్ బొల్లారంలో ఉన్నారు. శనివారం ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఐదు రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న ద్రౌపది ముర్ము పర్యటనలో భాగంగా పోచంపల్లిని సందర్శించారు. థీమ్ పెవిలియన్ పార్కులో చీరల తయారీ యూనిట్‌కు వెళ్లి అక్కడ కార్మికులు మగ్గాలపై నేస్తున్న చీలరను ఆసక్తిగా పరిశీలించారు. నేత కార్మికులతోనూ ముచ్చటించారు. ఆనవాయితీలో భాగంగా బొల్లారంలోని తన నివాసంలో రాష్ట్రపతి శుక్రవారం తేనేటీ విందు(ఎట్‌హోం)ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గవర్నర్, సిఎంతో పాటు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

## తెలంగాణలో కొత్తగా 12 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 23:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 1322 కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా 12 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ శనివారం సాయంత్రం బులిటెన్ విడుదల చేసింది. కొత్తగా నమోదైన కేసుల్లోహైదరాబాద్‌లో 9, వరంగల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఒక్కటి చొప్పున నమోదయ్యాయి. ఒక్కరోజు వ్యవధిలో ఈ మహమ్మారి నుంచి ఒకరు కోలుకోగా, మరో 38 మంది చికిత్స తీసుకుంటున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. నిలోఫర్ ఆసుపత్రి ఒక పాజిటీవ్ కేసు నమోదైంది. ఒకరోజు ముందు 51శాంపిల్స్ టెస్ట్ కోసం పంపగా ఒక్క పాజిటీవ్ కేసు నమోదైంది. 6నెలల చిన్నారికి కరోనా పాజిటీవ్‌రాగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు.

## వైకుంఠ ఏకాదశి.. కిటకిటలాడిన ఆలయాలు

≫ భక్తుల విశ్వాసం. తిరుమలలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ముందుగానే టోకెన్లు జారీ చేశారు తెల్లవారు జామున ఒంటిగంటన్నర నుంచే భక్తులకు వైకుంఠద్వారం ద్వారా దర్శనం కల్పించారు సుమారు నాలుగు వేల మందికి విఐపి బ్రేక్ దర్శనాలు కల్పించారు క్యూలైన్లలో భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ ఉత్తర ద్వార దర్శనం పది రోజుల పాటు కొనసాగనుందని టిటిడి అధికారులు వెల్లడించారు. శ్రీశైల మహాక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. తెల్లవారు జామున శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శోభాయమానంగా ముస్తాబుచేసి స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం ముఖంగా కొలువు దీర్చారు. ఉత్సవ మూర్తులను రావణ వాహనంపై కొలువు దీర్చి గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి 5 గంటల తరువాత ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకునే వెసులుబాటు కల్పించారు. అయితే అర్ధరాత్రి నుంచే భక్తులు బారులు తీరి కనిపించారు. శేషపాన్పుపై పవళించిన శ్రీ మహా విష్ణువు, ఆయన పాదాల చెంత మహాలక్ష్మి అమ్మవారు అలంకరణలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకునే అవకాశం కల్పించారు తెలంగాణలోని రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు, తెల్లవారు జామున ఐదు గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి భక్తులు బారులు తీరారు. హన్మకొండలోని శ్రీదేవీ భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, వరంగల్‌లోని శ్రీ బాలాజీ అలయాలకు భక్తులు పోటెత్తారు, యాదాద్రిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే భక్తుల తాకిడి పెరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు అన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న వైష్ణవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఆలయ కమిటీలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున మొదలైన ఉత్తర ద్వార దర్శనం సందడి రాత్రి పది గంటల వరకు కొనసాగింది. అలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

## చిదంబరం నేతృత్వంలో ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

≫ పాటు సీనియర్ నాయకుడు డా.శశిథరూర్, గైకాంగం, గౌరవ్‌గగోయ్, ప్రవీణ్ చక్రవర్తి, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి, కె.రాజు, ఓంకార్‌సింగ్ మార్కమ్, రంజీత్ రంజన్, జిగ్నేష్‌మేవాని, గురుదీప్ సప్పల్‌లను సభ్యులుగా నియమిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రకటన విడుదలచేసారు. కాగా ప్యానెల్‌లో ఏకైక ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య మాత్రమే ఉన్నారు. అంతకుముందు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఆనంద్‌వర్మ, చిదంబరం, జైరామ్‌రమేష్‌లు ఉన్నారు. ప్రజలనుంచి అభిప్రాయసేకరణజరిపి మేనిఫెస్టోను రూపొందించాలని పార్టీపరంగా నిర్ణయించారు. వీరిలో కొందరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మరికొందరు రాజ్యసభ, లోక్‌సభ సభ్యులుగా కూడా ఉన్నారు. లోక్‌సభలో పార్టీపరంగా డిప్యూటీ లీడర్‌గా ఉన్న గౌరవ్‌గగోయ్‌కూడా ఈ కమిటీలో ఉన్నారు.

# మాస్క్ తప్పనిసరి!

≫ తప్పనిసరి చేయనుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను నేడో, రేపో జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సమూహాలు, గుంపులు, దేవాలయాలు, పెళ్లిళ్లు, పండుగల సందర్భంగా మాస్క్‌ను తప్పనిసరి చేయాలని భావిస్తోంది. ఇప్పటికే దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య 6వేలు దాటింది. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 3420కి చేరింది. కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 దేశంలో విజృంభిస్తున్న నేపథ్యంలో హర్యానా, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఇప్పటికే మాస్క్‌ను తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి. గత 24 గంటల్లో కేరళలో ఇద్దరు, రాజస్థాన్, కర్ణాటకల్లో ఒక్కొక్కరు కరోనా బారినపడి మరణించారని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. శుక్రవారం రాష్ట్రంలో 12 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 38 పాజిటివ్ కేసులు చికిత్స పొందుతున్నారు. మరో 30 మందికి సంబంధించిన రిపోర్టుల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి. సోమవారం జరిగే క్రిస్మస్ వేడుకలతోపాటు.. డిసెంబర్ 31, జనవరి 1 జరిగే న్యూ ఇయర్ వేడుకలు, సంక్రాంతి పండుగల నేపథ్యంలో మాస్క్‌ను తప్పనిసరి చేయాలని సర్కార్ నిర్ణయించింది. మాస్క్‌తోపాటు కొవిడ్-19 నిబంధనలను తప్పకుండా పాటించేలా ఉత్తర్వులు జారీ చేయనున్నారు.



మాజీ ప్రధాని పివి 19వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని 'జ్ఞాన భూమి' వద్ద శనివారం నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క తదితరులు

# తెలంగాణ మణిదీపం మన పివి

≫ పరిపాలనలో మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచారన్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. పేదలకు భూములు పంచడానికి బలమైన పునాదులు వేశారని తెలిపారు. పీవీ కీర్తిని పెంచేలా ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వం నిరాడంబరం, ఆయన మేథస్సు శిఖరాగ్రం, ఆయన చాణక్యం అసమానం, మన కీర్తి పతాక తెలంగాణ మట్టి బిడ్డ అని పీవీ నర్సింహారావు అని ట్విట్టర్ ద్వారా కూడా పేర్కొన్నారు. ఆయన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. పీవీ ఘాట్, జైపాల్‌రెడ్డి ఘాట్‌లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. వీరిద్దరూ తెలంగాణకు లంకె బిందెల్లాంటి వారని అభిప్రాయం వ్యక్తం చేశారు. వారి కీర్తిని పెంచేలా తమ ప్రభుత్వం పని చేస్తుందని రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు.' బంగారాన్ని కుదవ పెట్టి అప్పులు తేవడంపై ఆయన ఒకే మాట చెప్పారు. తెలివైన వాడు సగం ఆస్తిని కుదవపెట్టి అయినా సరే మిగతా ఆస్తిని కాపాడుకుంటారని ఆయన చెప్పారని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహారావు అని సిఎం అన్నారు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారని అన్నారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 28న తెలంగాణకు అమిత్‌షా, నడ్డా రాక!

**హైదరాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బిజెపి నేతలు కసరత్తు మొదలు పెట్టనున్నారు. వచ్చేవారం జాతీయ నేతలు హైదరాబాద్‌కు రానున్నట్లు సమాచారం. ప్రధానంగా ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల కసరత్తు, వ్యూహాలు పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే పాత, కొత్త నేల కలయికతో బూత్ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు పూర్తిచేసి పని విభజన చేయాలంటూ గత కొద్ది రోజుల క్రితం బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునిల్ బన్సాల్ ఆదేశించిన సంగతి తెలిసిందే. హాజరై పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై రానున్న రోజుల్లో కార్యకర్తలను దిశానిర్దేశనం చేయనున్నారు. ఈనెల 28న పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాగానీ, కేంద్రహోంమంత్రి అమిత్ షాగానీ పర్యటనకు రానున్నారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పార్టీ సమాయత్తంపై హైదరాబాద్‌లోనే చర్చించాలని నిర్ణయించారు. అంతేకాకుండా అత్యధిక ఎంపి స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా, పార్టీ శ్రేణులకు జాతీయ నాయకత్వం దిశానిర్ధేశనం చేయనుంది. గత ఎన్నికలతో పోలిస్తే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి ఓట్ల సంఖ్యతో పాటు సీట్ల సంఖ్య కూడా పెరిగింది. ఈక్రమంలో పార్లమెంటు స్థానాలను సైతం అత్యధికంగా గెలుచుకునేందుకు బిజెపి నాయకత్వం సిద్ధమైంది. ప్రధానంగా నాయకుల మధ్య ఎలాంటి గ్యాప్ రాకుండా ముందస్తు చర్యలు ప్రారంభించింది. ప్రధానంగా పార్లమెంటు ఎన్నికలలో వీలైనంత ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలన్నది బిజెపి లక్ష్యం. అందులో భాగంగానే ముందస్తుగా అభ్యర్థులను ప్రకటిస్తే మంచిందని సూచిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల ఎన్నికలలో ఓడిపోయిన పలువురు నేతలు సైతం పార్లమెంటు స్థానాలకు పోటీ చేయనున్నారు. ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రచారం ఉధృతంగా చేసుకోవచ్చన్న భావం నేతలలో వినిపిస్తుంది. ప్రస్తుతం ఎంపిలతో పాటు ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన పలువురు నేతలు కూడా పార్లమెంటు స్థానాలపై దృష్టిసారించడంతో పాటు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాగా పార్లమెంటు ఎన్నికలలో జనసేనతో బిజెపి పొత్తు లేనట్లేనని తెలుస్తోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఈసారి తెలంగాణలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపితో సీట్ల సర్దుబాటు చేసుకున్న జనసేనకు ఒక్కసీటు కూడా రాలేదు. దీంతో జనసేనతో పొత్తు వద్దని బిజెపి నేతలు అంటున్నారు. పొత్తు వల్ల బిజెపికి ఒరిగింది ఏమీలేదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ.8.01, త్రయోదశి తె.5.55,
కృత్తిక రా.9.19, వ.ఉ.9.19-10.55,
దు.సా.4.11-4.55
శుభసమయం ఉ.6.00-6.50, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వారాఫలం

**మేషం :** లోహపు వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం :** వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారు. అప్పు చేసి కొన్ని ముఖ్యమైన పెట్టుబడులు పెడతారు.

**మిథునం :** ఇ-మెయిల్స్ వంటివి సకాలంలో చూసుకోవడం వలనలాభపడతారు. ధనలాభం.

**కర్కాటకం :** చేతిపని వారికి, కళా సాంస్కృతిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి.

**సింహం :** ఇష్టం లేకపోయినా కొన్ని పనులను చేయవలసి వస్తుంది. ఋణ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** విలువైన సమాచారాన్ని సకాలంలో తెలుసుకుని లాభపడతారు. వాహన యోగం.

**తుల :** దూరప్రాంతాల నుండి రావలసిన ధనం చేతికందివస్తుంది. క్రీడాకారులకు అనుకూలం.

**వృశ్చికం :** అత్యంత ఆశ్చర్యకరంగా ఎక్కువగా శ్రమించకుండానే మంచి ఫలితాలను సాధిస్తారు.

**ధనుస్సు :** భూ, వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మకరం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు.

**కుంభం :** మిమ్మల్ని అభిమానించే వారికి నేడు సహాయ పడతారు. స్వల్ప ధనలాభ సూచన.

**మీనం :** ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులేవీ ఏర్పడవు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాక

≫ విద్యుత్, సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని, ఉపరాష్ట్రపతి పర్యటన సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిజిపి రవిగుప్త, అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినా జోంగ్తూ, సెక్రటరి ఆర్‌అండ్ బి శ్రీనివాసరాజు, సిఎండి టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ ముషారఫ్‌తోపాటు పలువురుఅధికారులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షీ

≫ దీపాదాస్ మున్షీకూడా వున్నారు. టికెట్లు రాకపోవడంతో అలకపాన్పు ఎక్కిన పలువురు ఔత్సాహిక నాయకులను ఆమె బుజ్జగించి దారిలోకి తెచ్చుకుంది. లోక్‌సభ ఎన్నికలు వచ్చే మూడు నెలలో జరగబోతుండటంతో ఆమెను తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీగా ఏఐసిసి ప్రకటించడం వెనుక పార్టీలో సమన్వయం పెంచేందుకు కీలకంగా పనిచేస్తుందని అదిష్ఠానం బలంగా నమ్మడమే కారణంగా కనపడుతోన్నది. తెలంగాణలో 17 లోకసభ స్థానాలు వున్నాయి. ఇందులో 16 లోకసభ స్థానాలపై ఎలాగైనా పట్టు సాధించాలని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల జరిగిన టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని ఆయన ఆధ్వర్యంలో తీర్మాణం చేశారు. తీర్మాణం కాపిని సోనియాగాంధీకి వ్యక్తిగతంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు పంపినారు. సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే దాని ప్రభావం మొత్తం తెలంగాణ అసెంబ్లీ స్థానాలపై పడుతుంది. దీనితో 17 పార్లమెంటు స్థానాలు గెలిచే అవకాశం ఉంది. ఇది ఇలా వుంటే ముకల్‌వాసన్ గుజరాత్‌కు, రణదీప్‌సింగ్ సూరజ్ కర్నాటకకు, అవినాష్ పాండే ఉత్తరప్రదేశ్‌కు, మోహన్‌ప్రసాద్‌బీహార్‌కు, మాణిక్యం ఠాగూర్ ఆంధ్రప్రదేశ్‌కు సచిన్‌పాయిలెట్ చత్తీస్‌ఘడ్‌కు, రమేష్‌చెన్నితల మహారాష్ట్రకు, అజయ్‌కుమార్ ఒడిషాకు, రాజీవ్‌శుక్ల హిమాచల్ ప్రదేశ్‌కు ఇంచార్జీలుగా నియమించబడినారు.

## రూ.5 లక్షల ప్రమాద బీమా

≫ నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామసభలునిర్వహిస్తున్నామని, అక్కడ దరఖాస్తుల్లో మీ వివరాలు అందించాలని క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్‌లు, ఆటో డ్రైవర్లకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. డిజిటల్, మాన్యువల్ ఏ రూపంలోనైనా దరఖాస్తులు ఇవ్వొచ్చని అన్నారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అన్నింటిని పరిష్కరిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎఐసిసిసెక్రటరీలు రోహిత్ చౌదరి, మన్సూర్ అలీఖాన్, మధుయాష్కీ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తదితర నేతలు పాల్గొన్నారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:23/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 257330
2nd Prize Rs.7000/- 30580
3rd Prize Rs.3500/-
02109 14724 20409 29733 38827
40417 50892 73148 73633 86532
4th Prize Rs.200/-
1798 3638 4222 4390 5487 5634 6333
7269 7511 9452
5th Prize Rs.100/-
1530 1559 4232 4920 6274 6451 6719
7238 7891 9179
6th Prize Rs.50/-
0015 1007 2159 4061 5935 7313 9475
0119 1012 2360 4410 6100 7579 9499
0219 1028 2439 4411 6202 7651 9537
0228 1253 2453 4523 6215 7742 9555
0314 1285 2465 4660 6385 7817 9584
0333 1339 2550 4775 6555 7858 9675
0370 1372 2844 4777 6564 7972 9692
0402 1396 3039 5042 6576 8030 9758
0540 1423 3167 5113 6683 8036 9914
0669 1465 3417 5313 6738 8180 9948
0739 1499 3568 5600 6792 8218
0780 1880 3702 5747 6936 8398
0784 1891 3833 5754 6987 8471
0926 1971 3938 5872 7290 8885
0935 2065 4031 5892 7302 9379

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 839286
2nd Prize Rs.7000/- 20532
3rd Prize Rs.3500/-
28304 31732 33604 40475 42373
46933 52953 55645 56998 63089
4th Prize Rs.200/-
2490 2662 3139 3309 4025 4583 6870
8819 9316 9389
5th Prize Rs.100/-
1122 1566 2189 4133 6376 6390 7060
7182 8626 8826
6th Prize Rs.50/-
0087 1951 3208 4546 5842 7513 8509
0186 2008 3262 4570 5883 7514 8764
0240 2166 3392 4594 6014 7536 8780
0263 2206 3507 4867 6172 7610 9303
0354 2242 3544 4882 6428 7744 9342
0417 2411 3555 4931 6517 7805 9420
0446 2432 3780 4979 6577 7910 9462
0510 2454 3860 5188 6683 7916 9599
0522 2456 4051 5222 6868 7963 9835
0797 2476 4178 5270 6937 8013 9929
0948 2493 4280 5419 7054 8025
1059 2778 4304 5649 7215 8092
1378 2805 4363 5680 7219 8097
1909 2822 4464 5692 7310 8423
1943 3134 4526 5729 7351 8494

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:23/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 441820
2nd Prize Rs.7000/- 06253
3rd Prize Rs.3500/-
11965 15801 35865 43125 57155
63179 70630 71228 76324 86263
4th Prize Rs.200/-
0071 0801 0849 1836 4881 5139 5376
7121 8034 8146
5th Prize Rs.100/-
0555 0637 0745 1453 2190 3189 4041
5034 5143 8570
6th Prize Rs.50/-
0062 1644 3126 4487 5831 7503 9526
0130 1649 3290 4489 5975 7639 9586
0379 1668 3486 4596 6005 7740 9588
0387 1678 3704 4684 6054 7795 9625
0656 1851 3830 4793 6292 7983 9736
0752 1890 3854 4862 6439 8157 9759
0763 1902 3918 4901 6913 8217 9804
0780 2120 4025 4910 7109 8331 9811
0896 2272 4063 5003 7165 8828 9861
1013 2365 4084 5232 7187 8846 9874
1084 2418 4286 5274 7194 8999
1134 2727 4290 5377 7234 9060
1291 2813 4304 5495 7425 9178
1444 2973 4369 5540 7468 9315
1463 3019 4404 5552 7471 9322

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 174481
2nd Prize Rs.7000/- 17520
3rd Prize Rs.3500/-
08097 11781 11873 22272 34696
60164 62364 70102 75656 83585
4th Prize Rs.200/-
0704 2128 2314 5797 6051 7532 8204
8244 8307 9198
5th Prize Rs.100/-
0063 0330 0555 0599 1684 3114 7131
7165 7768 8898
6th Prize Rs.50/-
0285 2099 3660 4694 6307 7506 9262
0366 2232 3908 5083 6540 7696 9341
0503 2308 4015 5105 6646 7892 9425
0525 2365 4058 5288 6664 7900 9703
0657 2435 4092 5381 6704 7915 9751
0701 2500 4098 5576 6948 8088 9770
0746 2506 4154 5579 6968 8198 9789
0756 2530 4160 5624 6990 8234 9870
1409 2531 4198 5655 7019 8259 9921
1425 2718 4230 5691 7056 8613 9947
1512 2950 4332 6064 7149 8740
1720 3084 4386 6076 7345 8912
1912 3147 4413 6079 7386 9106
1932 3408 4535 6158 7462 9163
1938 3572 4673 6298 7503 9209

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:23/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 354119
2nd Prize Rs.7000/- 68172
3rd Prize Rs.3500/-
02616 38569 43151 45347 47556
61449 64569 86617 89695 97058
4th Prize Rs.200/-
0156 0234 1115 3126 6039 6893 6907
7064 8908 9442
5th Prize Rs.100/-
1190 2095 3370 4338 4339 4357 7839
8602 9678 9994
6th Prize Rs.50/-
0011 1197 2984 3777 5096 7078 8563
0149 1228 3123 3813 5200 7082 8697
0319 1271 3222 3864 5249 7189 8859
0355 1672 3232 4052 5286 7283 8879
0430 1680 3323 4493 5458 7370 9145
0434 1703 3347 4556 5545 7544 9201
0494 1882 3381 4560 5634 7601 9218
0574 1959 3408 4664 5858 7629 9288
0606 2000 3478 4684 6062 7677 9431
0783 2262 3496 4693 6158 7731 9962
0883 2337 3525 4694 6328 7974
0903 2454 3567 4842 6664 8095
0912 2600 3634 4923 6819 8196
1005 2684 3724 5071 6906 8252
1009 2720 3756 5084 6996 8506

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 126770
2nd Prize Rs.7000/- 46440
3rd Prize Rs.3500/-
14328 14425 31863 36289 36637
37866 70315 71075 90197 92562
4th Prize Rs.200/-
0543 2887 3158 3217 3266 3540 4999
5418 6539 6546
5th Prize Rs.100/-
1192 1605 2529 2613 3746 4727 5494
5593 6099 7413
6th Prize Rs.50/-
0130 1395 3156 4568 6346 7404 9171
0166 1500 3165 4604 6385 7408 9328
0173 1697 3534 4767 6460 7462 9343
0381 1838 3583 4942 6500 7506 9489
0496 1947 3609 4964 6666 7578 9542
0567 2115 3670 5126 6699 7634 9670
0764 2333 3714 5206 6701 7766 9705
0987 2516 3716 5587 6828 7954 9849
0993 2557 3731 5633 7159 8013 9903
1060 2626 3772 5657 7161 8647 9916
1068 2700 3823 5725 7162 8674
1138 2851 3867 5768 7222 8743
1213 2909 4040 5885 7239 8894
1244 3076 4101 6260 7370 9048
1314 3141 4230 6340 7403 9126

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:23/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 287306
2nd Prize Rs.7000/- 55024
3rd Prize Rs.3500/-
01636 02160 12078 17642 27619
39150 48399 70179 75054 91918
4th Prize Rs.200/-
0675 0737 0778 1176 2032 6180 7162
7867 8517 9524
5th Prize Rs.100/-
2460 3022 3046 4534 6846 7002 8114
8379 8655 9393
6th Prize Rs.50/-
0137 1950 3102 4248 5511 6947 8602
0189 2035 3159 4324 5535 7073 8862
0566 2076 3223 4373 5731 7149 8890
0607 2183 3465 4401 5775 7182 9035
0616 2199 3502 4460 5794 7366 9096
0643 2263 3535 4494 5944 7422 9177
0765 2309 3751 4508 6017 7595 9184
0868 2433 3768 4510 6036 7711 9322
0933 2470 3790 4609 6231 7784 9523
1050 2489 3828 4650 6272 7934 9723
1088 2500 3864 4740 6539 8230
1259 2608 3934 4885 6626 8268
1274 2724 4032 5275 6779 8347
1772 2787 4053 5346 6796 8431
1857 2946 4196 5436 6848 8581

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 583836
2nd Prize Rs.7000/- 47147
3rd Prize Rs.3500/-
04274 19255 21622 34775 63863
64661 71314 75720 79633 85002
4th Prize Rs.200/-
0299 1432 1771 2262 2272 2717 3906
5496 7935 8783
5th Prize Rs.100/-
0404 0895 1228 5035 5740 5990 7519
9133 9169 9456
6th Prize Rs.50/-
0182 1560 3454 5161 6040 7164 8885
0220 1965 3813 5207 6112 7171 9332
0326 2001 3856 5350 6244 7457 9391
0388 2075 3948 5443 6408 7571 9448
0413 2112 3962 5492 6610 7824 9547
0570 2173 4065 5508 6723 7923 9653
0705 2346 4140 5511 6745 7924 9714
0758 2420 4172 5517 6791 8337 9797
0837 2508 4361 5606 6842 8381 9899
1046 2547 4419 5631 6936 8409 9949
1184 2724 4527 5704 6942 8491
1262 2804 4763 5775 6976 8610
1323 2996 4772 5855 7011 8707
1405 3209 4808 5999 7065 8733
1519 3304 5119 6034 7138 8743

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:23/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 723753
2nd Prize Rs.7000/- 83618
3rd Prize Rs.3500/-
02955 08249 21250 29532 45050
51716 63852 63896 87283 94396
4th Prize Rs.200/-
0011 0180 1093 1660 3434 3786 6779
7123 7985 8921
5th Prize Rs.100/-
0738 0904 2361 2935 2960 6801 6867
7445 8369 8441
6th Prize Rs.50/-
0013 1244 2736 4560 6051 7904 9097
0111 1493 2917 4633 6057 7928 9242
0138 1558 2925 4868 6283 7958 9311
0143 1787 2941 4895 6570 8063 9384
0193 1832 3003 4906 6620 8259 9435
0265 1896 3104 4929 6733 8320 9890
0480 1934 3196 5040 6746 8436 9901
0565 1958 3630 5238 6755 8549 9907
0593 1999 3841 5326 6937 8589 9968
0652 2030 3980 5555 6972 8740 9971
0795 2058 4047 5628 7000 8747
1057 2071 4110 5660 7018 8815
1071 2345 4142 5678 7151 8892
1100 2556 4284 5708 7254 9004
1168 2566 4321 6005 7842 9056

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 642488
2nd Prize Rs.7000/- 72921
3rd Prize Rs.3500/-
09223 16023 16661 17423 42490
43113 49049 51550 73321 86410
4th Prize Rs.200/-
0755 2127 2175 2526 3312 3387 6261
6384 7461 7614
5th Prize Rs.100/-
0637 1102 1882 3935 4633 5581 5974
6781 7186 9161
6th Prize Rs.50/-
0012 1067 2845 4880 6414 7855 9508
0020 1074 2974 5008 6428 7982 9722
0025 1131 3028 5015 6674 8048 9729
0060 1411 3063 5448 6704 8095 9763
0092 1789 3078 5565 6850 8100 9823
0219 1926 3294 5566 7009 8137 9866
0263 2049 3316 5588 7060 8355 9904
0284 2169 3828 5771 7199 8461 9908
0290 2256 3905 5819 7238 8464 9913
0355 2368 3950 5866 7282 8565 9951
0467 2459 4103 5875 7497 8657
0471 2484 4225 5945 7544 9001
0619 2504 4400 5947 7546 9144
0724 2587 4515 6132 7601 9428
0763 2718 4649 6189 7636 9454

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:23/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 449439
2nd Prize Rs.7000/- 51961
3rd Prize Rs.3500/-
16381 27222 38428 49902 51410
62741 73217 73938 84979 95339
4th Prize Rs.200/-
0713 1278 1471 2082 3383 5681 7272
8770 9761 9991
5th Prize Rs.100/-
0282 0506 2282 2817 4610 4992 6900
7716 7944 8440
6th Prize Rs.50/-
0008 1224 2628 4262 5523 7118 9023
0105 1346 2678 4396 5561 7405 9034
0185 1377 2682 4412 5649 7418 9164
0227 1450 2766 4502 5705 7551 9570
0252 1614 2974 4525 5912 7588 9665
0353 1666 3119 4554 5942 7610 9681
0530 1672 3276 4692 6114 7975 9698
0538 1693 3616 4766 6406 7984 9752
0567 1887 3780 4880 6572 7997 9802
0647 1930 3787 4986 6636 8068 9857
0711 1940 3799 5155 6692 8075
0820 2044 3809 5207 6697 8131
0840 2398 3930 5245 6718 8463
0973 2531 4124 5332 6733 8849
1012 2556 4241 5374 6877 8936

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 315314
2nd Prize Rs.7000/- 94953
3rd Prize Rs.3500/-
15776 26861 37783 48909 59458
61388 72307 83137 83822 94488
4th Prize Rs.200/-
1251 1626 2470 4089 4758 5941 6471
6564 7259 8147
5th Prize Rs.100/-
0161 0840 5181 5226 6631 7130 7574
8481 8936 9316
6th Prize Rs.50/-
0004 1309 3406 5619 6874 7685 9037
0048 1342 3634 5717 6976 7904 9160
0283 1384 3737 5745 6988 7908 9416
0324 1630 3811 5842 7132 7909 9555
0460 1725 3974 5972 7305 8086 9583
0516 1893 4005 6021 7365 8101 9630
0721 2006 4009 6255 7385 8115 9741
0792 2229 4103 6295 7394 8126 9783
0915 2431 4438 6338 7404 8242 9839
0928 2437 4439 6420 7421 8393 9878
0969 2642 4796 6455 7430 8541
1035 2740 5407 6514 7586 8675
1105 2886 5514 6800 7593 8824
1152 3005 5560 6812 7627 8884
1274 3319 5609 6841 7639 9024

# సైబరాబాద్‌లో ఏడు శాతం పెరిగిన నేరాలు

విచారణలో ఉన్న ఎమ్మెల్యేల కొనుగోలు కేసు,
మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై హత్యాయత్నం కేసులు
మాదకద్రవ్యాల స్మగ్లర్లపై ఉక్కుపాదం..
అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు
సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొత్తు రూ.232.34 కోట్లు..
నూతన వత్సర వేడుకలు అర్ధరాత్రి ఒంటిగంట వరకే
సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొహంతి



సైబరాబాద్ కమిషనర్ వార్షిక నివేదికను విడుదల చేస్తున్న కమిషనర్ అవినాష్ మొహంతి. చిత్రంలో డిసిపిలు, ఇతర అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలో ఏడు శాతం నేరాలు పెరిగాయని, అయితే అనేక అంశాలలో నేరాలు తగ్గాయని, రికవరీ శాతం పెరిగిందని కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. సైబర్ నేరాలు ఎక్కువగా వుండడం ఆందోళన కలిగించే అంశమని ఈ ఏడాది ఈ తరహా కేసుల్లో మోసగాళ్లు దోచు కున్న నగదు విలువ 232.34 కోట్ల రూపాయలుగా తేలిందని ఆయన అన్నారు. ఏడాది క్రితం సంచలనం రేపిన ఎంఎల్‌ఎల కొనుగోలు కేసుతోపాటు అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై జరిగిన హ త్యాయత్నం కేసు విచారణలో వుందని ఆయన అన్నారు. సైబరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతున్నామని, విధుల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ఏడాది కూడా నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి ఒంటి గంట వరకే జరు పుకోవాలని, నిర్వాహ కులంతా నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం సైబరాబాద్ వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సంద ర్భంగా అవినాష్ మొహంతి మాట్లాడుతూ 2023 ఏడాది సైబరాబాద్ కమిషనరేట్‌కు శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణ సహా అనేక అంశా లలో కలిసి వచ్చిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు కూడా సాఫీగా ముగిశాయని ఆయన అన్నారు. భౌగోళికంగా జనాభా పరంగా సైబ రాబాద్ కమిషనరేట్ పెద్దదిగా వు ందని ఆయన అన్నారు. కమిషనరేట్‌కు దూరంగా వుండే ప్రాంతాల ప్రజలు ప్రతిచిన్న విషయానికి తనను కలవాల్సి న అవసరం లేదని, ఆయా ప్రాంతాలలోని డిసిపిలు, ఎసిపిలను కలిసి తమ సమస్యలను విన్నవించు కోవచ్చని ఆయన తెలిపారు. పోలీసు స్టేషన్లకు వచ్చే వారి విషయంలో పోలీసులు మర్యాదగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఇదే సమయంలో కేసుల విచారణ, సమస్యలపై దృష్టి సారించడం అంతా పారదర్శకంగా చట్టపరంగా వుండాలని, ఈ విషయంలో ఏమాత్రం తేడా వచ్చి నా ఉపేక్షించే ది లేదని ఆయన హెచ్చరించారు. విధుల్లో వుండే పోలీసులు కచ్చితంగా నిజాయితీగా వ్యవహరించాలని, అక్రమా లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన వెల్లడించారు. సైబరాబాద్ పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులపై నిరంతరం నిఘా వుంటుందని ఆయ న తెలిపారు. సైబరాబాద్‌లో వున్న సమస్య లలో భూ వివాదాలు కూడా ఎక్కువగా వుందని, ఈ తరహా కేసుల విషయంలో పోలీసులు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని విచారణ చేయాలని, ఏకపక్షంగా ద ర్యాప్తు వుండదని ఆయన స్పష్టం చేశారు. ఆర్థిక నేరాలు, సైబర్ నేరాల సమస్య తీవ్రంగా వుందని ఆయన తెలిపారు. ఈ విషయంలో పోలీసుల విచారణ కచ్చితంగానే వుంటుందని, ఇదే సమయంలో బాధితులు కూడా అడ్డగోలుగా వచ్చే ప్రకటనలను నమ్మరాదని ఆయన కోరారు. ఈ తరహా కేసులో బాధితులను ఆదుకునేందుకు తమవ ంతుగా గట్టిగానే కృషి చేస్తున్నామని, నేరగాళ్ల అరెస్టు, సొమ్ము రికవరీ కూడా బాగానే వుంటోందని ఆయన అన్నారు. ఈ తరహా నేరాల నివారణ ప్రజా చైతన్యం వల్లే సాధ్యమవుతుందని మొహంతి తెలిపారు. మాదకద్రవ్యాల కేసులపై విచారణ వేగంగానే సాగుతోందని, ఈ తరహా కేసుల్లో స్మగ్లర్లతో పాటు డ్రగ్స్ సరఫరాదారులపైనా చర్యలు తీసుకుంటు న్నామని, ఈ ఏడాది 277 డ్రగ్స్ కేసుల్లో 567 మంది అరెస్టు చేయడంతో పాటు 27.82 కోట్ల రూపాయల మాదకద్రవ్యాలను జప్తు చేశామని ఆయన వెల్లడించారు. డ్రగ్స్ కేసుల్లో నిందితులుగా వున్న వారు ఎంతటి వారైనా వదిలేది లేదని, సినీ పరిశ్రమకు చెందిన వారిపై వస్తున్న ఆరోపణలపైనా నిస్పక్షపాతంగా విచారణ చేస్తున్నామని మొహంతి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 2023లో కేసుల సంఖ్య పెరిగిందని అయితే ఆ స్తులకు సంబంధించిన కేసులు తగ్గాయని, కేసుల పరిష్కారం 58.60 శాతం నుంచి 63.53 శాతానికి పెరిగిందని ఆయన తెలిపారు. చోరీ కేసుల సహా ఇతర కేసుల్లో ఆస్తుల జప్తు గత ఏడాది 62.78 శాతం వుండ గా 2023లో ఇది 71.95 శాతానికి పెరిగిందని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలు 2022లో 3224 జరగగా 2023లో 3143కి తగ్గిందని, హత్యలు కొంత మేర పెరిగాయని, అత్యాచారాలు తగ్గాయని, చీటింగ్ కేసులు కొద్దిమేర పెరిగాయని ఆయన వెల్లడించారు. సైబర్ నేరాలు 2022లో 4850గా వుండగా 2023లో 5342 కు పెరిగిందని, ఇదే సమయంలో 2022లో 66 కోట్ల 66 లక్షల రూపాయలకు పైగా మోసగాళ్లు కాజేయగా ఈ ఏడాది 232 కోట్ల 34 లక్షల రూపాయలకు పైగా నగదును మోసగాళ్లు దోచుకున్నారని మొహంతి తెలిపారు. అయితే ఇదే సమయంలో 46 కోట్ల రూపాయల సొత్తు ను జప్తు చేశామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ వ్యవస్థను చక్కదిద్దడానికి తమ వంతుగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ విషయంలో పౌరుల స లహాలు తీసుకుంటున్నామని, ఆచరణ యోగ్యంగా వున్న వాటిని అమలు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. 52 మంది కరుడుగట్టిన నేరగాళ్లపై పిడి అమలు చేశామని ఆయన వెల్లడించారు. నేరగాళ్లకు శిక్షల శాతం కూడా పెరిగిందని మొహంతి వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే సంస్థలు కచ్చితంగా నిబంధనలు పాటించాలని, ఎక్కడా ఉల్లంఘనలు వుండరాదని, మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని, అర్ధరాత్రి ఒంటి గంటకే వేడుకలు ముగించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మేడ్చల్ డిసిపి శబరీష్, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్, ఆర్థిక నేరాల విభాగం అదనపు డిసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు తీర్చాలి

## ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయాలి

## ముఖ్య కార్యదర్శికి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలోని అన్ని కేడర్లకు చెందిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించి వైద్య, ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేయాలని కోరుతూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియాన జడ్ జోగ్త్‌కి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కె యాద నాయక్ విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకులు కవిత, విజయవర్ధన్‌రావు, హరి శంకర్, సుధాకర్, నవీన్ కుమార్, కుమార స్వామి, కిరణ్, శ్రీనివాస్, లక్ష్మి, విజయ్‌కుమార్, కిషన్, అనిల్ కుమార్‌లు కొత్తగా బాధ్యతలు చేపట్టిన డీఎంఈ, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్లకు విజ్ఞప్తి చేశారు. వైద్య, ఆరోగ్య రంగం ప్రభుత్వ శాఖల్లోఓ అతిపెద్ద రంగమని, ఈ రంగాన్ని పటిష్ట పరచడానికి నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంతోపాటు కొత్తగా నియమితులైన అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని కేడర్లలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేంత వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగులందరికీ ప్రతి నెలా మొదటి తేదిన వేతనం చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్స్‌ను వెంటనే ఇవ్వాలని.. ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. జీవో 142ను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయమైన సమ స్యలను వీలైనంత త్వరగా చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు యాద నాయక్ తెలిపారు.



# మాజీ ఐపిఎస్‌ల ఇళ్లలో ఆర్డర్లీలకు విముక్తి

**బెంగళూరు, డిసెంబరు 23:** కర్ణాటకలోని మాజీఐపిఎస్ అధికారులిళ్లల్లో పనిచేస్తున్న ఆర్డర్లీలను నిలిపివేయాలని కర్ణాటక హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. పాలనా విభాగానికి ఈమేరకు సర్క్యులర్ జారీచేసిన హోంశాఖ మాజీ ఐపిఎస్‌ల ఇళ్లల్లో వంటపనివారుగాను, మాజీ ఐపిఎస్‌ల నివాసాల్లో ఇంటిపనివారుగాను నియమితులవుతున్నారు. ఇకపై ఈ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో కర్ణాటక పోలీస్ శాఖపనిచేస్తోంది. పరిపాలనా విభాగం అదనపు డిజిపి సౌమేందు ముఖర్జీ ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీచేసారు. గత ఏడాది ఏప్రిల్‌లో మాజీ డిజిపి పి.రవీంద్రనాథ్ డిజిపికి లేఖరాస్తూ ఇప్పటికీ రిటైర్డ్ ఐపిఎస్‌ల ఇళ్లల్లో ఆర్డర్లీలుపనిచేస్తున్నారని, వారిని విముక్తిచేయాల్సి న అవసరం ఉందని పేరొనకన్నారు. ఈ లేఖను ప్రస్తావిస్తూ ప్రస్తుత ఎడిజి అందరునోడల్ అధికారులు ఇందుకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డర్లీలను నిలిపివేసి కేంద్రకార్యాలయానికి వారం రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీచేసారు.

# దేశీయ బొగ్గుతో 8.38 శాతం పెరిగిన విద్యుత్ ఉత్పత్తి

## కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** దేశీయ బొగ్గు ఆధారంగా తయరయ్యే విద్యుత్ ఉత్పత్తి పెరిగినట్లు కేంద్రం వెల్లడించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి నవంబరు నెల వరకూ దేశీ బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి 8.38 శాతం పెరిగినట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కాలానికి 779.1 బిలియన్ యూనిట్ల మేర విద్యుత్ పెరుగుదల నమోదైంది. ఇది గత ఏడాది ఇదే కాలానికి 718.83 బిలియన్ యూనిట్లుగా ఉంది. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు రావడం, ఉష్ణోగ్రతలు పెరగడం, రుతుపవనాల ఆలస్యం కారణంగా విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో దేశ విద్యుత్ ఉత్పత్తి సమీక్షలో ఉన్న కాలంలో 7.71 శాతం, ఏడాది ప్రాతిపదికన 11.19 శాతం పెరిగిందని మంత్రిత్వ శాఖ అధికారులు వివరించారు.


శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)
కేశవాపురం-జగన్నాధపురం గ్రా॥ పాల్వంచ మం॥ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
RC No. SKDD/86/2023 సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన - 7 తేది: 23.12.2023
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో నందు గల శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు షాపింగ్ కాంప్లెక్స్‌లోని 6 షాపులు అనగా షాపు నెం. 3, 5, 6, 7, 10, 11లకు 3 సంవత్సరాలు (36 నెలలు) కాలపరిమితికి గాను సీల్డ్ టెండర్-కం-బహిరంగవేలం పాట తేది: 26.12.2023 ఉదయం 11.00 గంటలకు దేవస్థాన ఆవరణలో జరుపుటకు నిర్ణయించడమైనది. బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచినవారు షాపు ఒక్కింటికి రూ.50,000/-లను ధరావతుసొమ్ము చెల్లించి వేలము పాటలో పాల్గొనవలెను. టెండర్ షెడ్యూల్ తేది: 20.12.2023 నుండి తేది: 26.12.2023 వరకు విక్రయించబడును. సీల్డ్ టెండర్ ఖరీదు రూ.200/-లు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములకు కార్యాలయము నందు సంప్రదించగలరు.
అధ్యక్షులు & ధర్మకర్తల మండలి సం/-. కార్యనిర్వహణాధికారి.
DIPR.No. 8936-PP/CL/Advt/1/2023-24 తేది: 23.12.2023



FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
Finkurve Financial Services Ltd. through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: 27.12.2023 వ సమయం 10 గంటలకు Augmont Gold For All, H. No. 2-2-66, 2nd Floor, Burmashell Road, Gandhi Chowk, Beside Harsha Hotel, Khammam, Telangana - 507003. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
MATRIX - KHAMMAM : KHAM-01661, KHAM-44193.
For More Details, Call : Kandula Vijaya Babu : Mob. 9440473167
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
Finkurve Financial Services Ltd. through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: 27.12.2023 వ సమయం 10 గంటలకు Augmont Gold For All H No 11-2-30, 1st floor, Near congress Bhavan, Wyra Road, Khammam-507001. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
SREE MAHEERA KHAMMAM :
SREE-89312, SREE-51054, SREE-64294, SREE-61615, SREE-38639, SREE-49918, SREE-13386.
For More Details, Contact : Kakkerla Sukumar : Mob. 9704858037
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)


# చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## నలుగురు మావోయిస్టుల మృతి

**రాయ్‌పుర్, డిసెంబర్ 23:** చత్తీస్‌గడ్‌లోని సుక్మాజిల్లా గోగుండా ప్రాంతలో కాల్పుల మోతమోగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులు మధ్య ఎదుకాల్పులు జరిగాయి. ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. సుక్మా డిస్టిక్ట్ రిజర్వ్‌గార్డ్, దంతేవాడ డిస్టిక్ట్ రిజర్వ్‌గార్డ్, సీఆర్‌పీఎఫ్ 2వ బెటాలియన్, సీఆర్‌పిఎఫ్ బెటాలియన్‌లు సంయుక్తంగా కూబింగ్ చేపట్టారు.

ఈ కూబింగ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టుల మధ్య ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు సుక్మా ఎస్పీ కిరన్ చవాన్ ధృవీకరించారు. ఘటనస్థలంలో గాయపడిన మరికొంతమంది మావోయిస్టులను చుట్టుముట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక బృందాలు

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## ఐలాపూర్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఒ రవీందర్‌రెడ్డి



ప్రత్యేక బృందంతో ప్రభుత్వ భూములను పరిశీలస్తున్న ఆర్డీఒ రవీందర్‌రెడ్డి

**అమీన్‌పూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఐలాపూర్ భూ అక్రమాలపై ప్రభు త్వం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని ఎంతటి వారినైనా సరే ఉపేక్షించ ేదిలేదని సంగారెడ్డి ఆర్‌డీవో రవీందర్‌రెడ్డి అన్నారు. ఐలాపూర్‌లోని వివాదాస్పద భూముల్లో కొనసాగుతున్న అక్రమాలపై శినవారం సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి స్థానిక తహసీల్దార్ గౌరీ వత్సలతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దీంతో అక్కడున్న భూ అక్రమణదారులు అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. కోర్టు ఆదేశాలను గౌరవించాల్సిం దేనని నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్కరూ ప్రయత్నించినా క్రిమినల్ కేసులు పెట్టాలని ఆర్డీవో స్థానిక అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆర్డీవో రవీందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఐలాపూర్ భూ అక్రమణలపై అంతు తేలుస్తా మని ఇకపై ఏ ఒక గజం కబ్జాకు గురైన చూస్తూ ఊరు కోపోమ న్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకే ప్రత్యేక కమిటీ వేసి గట్టిగా ఏర్పాటు చేస్తామని అందుకు అధికారులు సైతం సమన్వయంలోపం లేకుండా అన్ని శాఖల వారు పనిచేయాలని సూచించారు. అమీన్‌పూర్‌లో విలువైన ప్రభుత్వ భూము లు ఉన్నాయని అందుకు పరిరక్షించేందుకు జిల్లా సర్వే అధికారులు వారానికి రెండు రోజులు స్థానికంగా అందుబాటులో ఉంటారని స్థానిక అదికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు. సామాన్య ప్రజలు సైతం మాయమాటలు విని వివాదాస్పద భూమలు కొనుగోలు చేయొద్దని కొనేముందు పూర్తి వివరాల తెలుసుకుని అవసరమనుకుంటే తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఆర్డీవో రవీందర్‌రెడ్డి సూచించారు. ఆయన వెంట డిప్యూటీ సర్వేయర్ బాలరాజ్ ఆర్ఐ రఘునాద్‌రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శులు సచిన్, బిందు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పోలీసు అకాడెమీలో అఖిల భారత పోలీస్ ఈక్వెస్ట్రియన్ డ్యూటీ మీట్

**హైదరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** నగర శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమి మరో ప్రతిష్టాత్మక క్రీడల నిర్వ హణకు వేదిక కానుంది. క్రీడల్లో అశ్వాలతో పరిగెడుతూ కొనసాగే ఈక్వెస్ట్రియన్ పోటీలకు వుండే క్రేజీ అంతా ఇంతా కాదు. ఈక్వెస్ట్రియన్ పోటీలు అన్ని స్థాయిల్లో కొన సాగుతుంటాయి. పోలీసు విభాగాలు, పారా మిలటరీ విభాగాల్లోనూ ఈక్వెస్ట్రియన్‌కు మంచి పేరుంది. ప్రతీ రాష్ట్ర పోలీసు విభాగంలో అశ్విక దళం ప్రత్యేకంగా వుండడ ం తెలిసిందే.

ఈ విభాగం నుంచి పేరుగాంచిన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదిగి అంతర్జాతీయ స్థాయి వరకు వెళ్లిన ఉదంతాలు కూడా వున్నాయి. తెలంగాణ మాజీ డిజిపి అంజనీ కుమార్ సహా అనేక మంది పోలీసు అధికారులు అశ్వారోహులుగా పేరుగాంచారు. పోలీసు విభాగాల్లో అశ్వారోహకులు పెద్ద సంఖ్యలోనే వున్నారు. ఈ క్ర మంలోనే సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో ఈ నెల 26వ తేదీ నుంచి అఖిల భారత ఈక్వెస్ట్రియన్ డ్యూటీ మీట్ జరగనుంది. పది రోజుల పాటు జరగనున్న ఈ డ్యూటీ మీట్‌లో తెలుగు రాష్ట్రాల పోలీసు విభాగాలతో పాటు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలు, పారా మిలటరీ విభాగాలకు చెం దిన అశ్వారోహకులు పాల్గొనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, పారా మిలటరీ విభాగాల అశ్విక దళాలు పోలీసు అకాడమికి చేరుకున్నాయి. ఈ దళాలలోని గుర్రాలకు ప్రత్యేకంగా విడిది కేంద్రాలు ఏర్పాటు చేయగా అశ్వారోహకులకు కూడా విడిది ఏర్పాటు చేశారు. ఇంతకు ముందు కూడా పలుమార్లు జాతీయ పోలీసు అకాడమిలో అఖిల భారత పోలీసు ఈక్వెస్ట్రియన్ పోటీలు జరిగాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు-752

## మరో నలుగురు మృతి


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 752 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,04,964కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,212మంది కోలుకోగా 3420 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,332కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,050కి చేరగా,80,23,418మంది వరకు కోలుకున్నారు. 1,48,564 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,12,920కి చేరింది. అందులో 68,37,986 మంది కోలుకున్నారు.72,062మంది మరణించారు.

# పత్తి రైతులను మోసం చేస్తే లైసెన్స్ రద్దు

## మిల్లర్లను హెచ్చరించిన కాటన్ కార్పొరేషన్ సిఎండి లలిత్‌కుమార్‌గుప్తా

**హైదరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి మిల్లర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రాష్ట్ర సీఎండీ లలిత్‌కుమార్‌గుప్తా పత్తి మిల్లులకు విజ్ఞప్తి చేశారు. పత్తి మిల్లులను సందర్శించి ఆయన అక్క కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. అటువంటి పత్తి మిల్లుల లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. మిల్లులకు పత్తి విక్రయాలకు తెచ్చిన రైతుల వద్ద కొనుగోలు చేసే సమయంలో మిల్లర్లు కచ్చితత్వంతో ఉండాలన్నారు. రైతులు తెచ్చిన పత్తికి కాటన్ కార్పొరేషన్ కేటాయించిన గిట్టుబాటు ధర కంటే తక్కువకు కొనుగోలు చేయవద్దని స్పష్టం చేశారు. గిట్టుబాటు ధరల విషయంలో రైతును ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే అటువంటి వాటి మిల్లులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లు నిర్వాహకులు రైతులు తెచ్చిన పత్తిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని సూచించారు.

# ఎసిబి డిజిగా బాధ్యతలు స్వీకరించిన సి.వి.ఆనంద్



**హైదరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** అవినీతి నిరోధక శాఖ విభాగం డిజి గా సీనియర్ ఐపిఎస్ అధికారి సి.వి.ఆనంద్ శనివారం బాధ్యతలు చేబట్టారు. ఇంతకు ముందు రెండేళ్ల పాటు సిటీ పోలీసు కమిషనర్‌గా పనిచేసిన ఆనంద్‌ను ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ విధుల నుంచి తప్పించ డం తెలిసిందే. ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడిన తరువాత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆనంద్‌కు ఎసిబి బాధ్యతలు అప్పగించడం విదితమే. ఎసిబి డిజి గా నియమితులైన ఆనంద్ శనివారం బాధ్యతలు చేబట్టగా ఎసిబి అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎసిబి సీనియర్ అధికారులతో సమావే శమై కేసుల గురించి చర్చించారు.

# మంత్రుల పిఎ, పిఆర్వోలకై పోటీ

## అమాత్యులపై పెరుగుతున్న వత్తిడి

## ప్రభుత్వ అధికారులూ పెద్దఎత్తున యత్నాలు

**హైదరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకంపై కసరత్తు జరుగుతోంది. అయితే మంత్రుల వద్ద పీఏలు, పీఆర్వోలుగా పనిచేసేందుకు పలువురు ప్రభుత్వ అధికారులు, జర్నలిస్ట్‌లు, పోలీసులు సైతం పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక్కో మంత్రి పేషీకి ప్రతీ రోజూ దాదాపు 15 నుండి 20 దరఖాస్తుల వరకూ వస్తున్నట్లు సమాచారం. కొందరు ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు సైతం మంత్రుల వద్ద పీఏలుగా పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అలాగే పీఆర్వో పోస్టులకు మీడియాలో పనిచేసే పలువురు జర్నలిస్టులు ఉత్సాహం కనపరుస్తున్నారు. వీరిలో కొందరు తమ తమ మార్గాల ద్వారా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు అయితే పెద్ద నేతలతో సిఫార్సు లేఖలతో పాటు, మంత్రులపై వత్తిడి తెస్తున్నారు. పలువురు నేతలు రంగంలోకి దిగి మంత్రులతో పైరవీలు సాగిస్తున్నట్లు తెలియవచ్చింది. అంతేకాకుండా మంత్రులతో సన్నిహితంగా ఉండే వారితో పాటు, మంత్రుల కుటుంబ సభ్యులు, వారి పరిచయిస్తులతో పోస్టుల గూర్చి ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఉన్న పరిచయాలతో కొందరు నేరుగా మంత్రులనే ప్రస్తావిస్తున్నారు.

మంత్రుల పేషీల్లో పీఏలుగా పనిచేసేందుకు ప్రధానంగా సమాచార శాఖ, వ్యవసాయ, విద్యుత్, టూరిజం, విద్య, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖతో పాటు పోలీస్ శాఖ నుండి పలువురు మంత్రులపై వత్తిడి తెస్తున్నారు. ఎస్ ఒకరు తనకు పీఏగా అవకాశం ఇవ్వాలని ఒక కీలక మంత్రి పేషీఓల దరఖాస్తు ఇవ్వడం విశేషం.

అలాగే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు మంత్రుల పేషీల్లో పనిచేసేందుకు పెద్ద ఎత్తున లాబీయింగ్ నడుపుతున్నట్లు సమాచారం. మరోపక్క మంత్రుల వద్ద ప్రజా సంబంధాల అధికారి (పీఆర్వోలు) పదవులకు భారీ డిమాండ్ ఏర్పడింది.

సమాచార, పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు, వివిధ మీడియా సంస్థల్లోని జర్నలిస్టులు మంత్రుల వద్ద పని చేసేందుకు క్యూ కడుతున్నారు. తమ సన్నిహితుల ద్వారా వత్తిడి తెస్తూ తీవ్ర యత్నాలు చేస్తున్నారు. ఈ పోస్టుల కోసం ఇప్పటికే భారీ ఎత్తున సిపారసులు రావడం విశేషం. కొందరికి మంత్రుల వద్ద నుండి హామీ కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది.

కాగా గత కేసీఆర్ ప్రభుత్వ హయంలోని మంత్రుల వద్ద పని చేసిన పలువురు మళ్లీ ఇప్పుడు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. పీఆర్వో పోస్టుల కోసం కొందరైతే దరఖాస్తులు కూడా చేసుకున్నారు. అయితే మంత్రుల పేషీల్లో ఉద్యోగుల నియామకం విషయంలో ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం పలు ఆంక్షలు పెట్టింది. గత ప్రభుత్వంలోని మంత్రుల వద్ద పనిచేసిన పీఏలు, ఓఎస్డీలు, పీఆర్వోలు తదితర ఉద్యోగులను ఎవరినీ ఇప్పుడు తీసుకోవద్దని కొత్త మంత్రులకు స్పష్టం చేసింది. అంతేకాకుండా మంత్రులు తమ పేషీలకు అవసరమైన సిబ్బందిని తీసుకునే సమయంలో సీఎం కార్యలయం అనుమతి తప్పనిసరి చేసింది. పేషీల్లో నియామకం చేపట్టే సమయంలో వారి పూర్తి సమాచారం నిఘావర్గాల ద్వారా తెప్పించుకుని వాటిని పరిశీలించిన తదుపరి సీఎం కార్యాలయం గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అనంతరమే వారికి నియమించుకోవాల్సి న పరిస్థితి తప్పనిసరి కావడంతో వీరి ప్రయత్నాలు ఎంత వరకూ సఫరీకృతం అవుతాయనేది ప్రశ్నార్థకమవుతోంది.

# ప్రజాభవన్‌కు సమస్యల వెల్లువ

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిపై ఇటీవల సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన రేవంత్‌రెడ్డి అటుప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించడంతోపాటు, సచివాలయానికి వచ్చే ప్రజలకోసం మంత్రుల ఛాంబర్స్‌లో నిర్దిష్టమైన సమయం ప్రత్యేక అనుమతులు కల్పించేందుకు అధ్యయంచేయాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతి నెల మొదటివారంలో ఒకటిలేదా రెండు రోజుల పాటు నిర్వహించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరా



బాద్ వరకు వచ్చే అవసరం తగ్గుతుందన్నారు. ఇందుకుగానూ ప్రతినెలా రెండు రోజుల పాటు పట్టణాలు, గ్రామాల్లో సభలు నిర్వహించి, వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని, సమస్యల పరిష్కారానికి సమయం నిర్దేశించుకోవాలని సూచించారు. ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మంచి సంబంధాలు ఏర్పాడుతాయని సుహృదయ వాతావరణంలోప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులు, ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదు స్టేటస్‌నువారికి తెలియజేయాలనిపేర్కొన్నారు.

మాదగాని మహేష్

తెలంగాణలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాలనలో ప్రత్యేకముద్ర కనిపిస్తుంది. ప్రజాసమస్యలు నేరుగా తెలుసుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ యత్నాలు చేయడం ప్రజల్లో ఉత్సాహం పెంచింది. ప్రభుత్వానికి తమ బాధలు చెప్పుకునేందుకు ప్రజలు ప్రగతిభవన్ వైపు వెళ్లడం విశేషం. ప్రగతిభవన్ జ్యోతిభాపూలే ప్రజాభవన్‌గా మారిన తర్వాత ప్రజలు వేలసంఖ్యల్లో వచ్చి వినతులు సమర్పిస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలోనే రాబోతున్నది ప్రజా ప్రభుత్వం..అన్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన క్షణం నుంచి అదే దిశగా అడుగులువేస్తున్నారు. బాధ్యత స్వీకరణకు ముందే ఆదిశగా అందరికీ సంకేతాలు ఇచ్చిన సిఎం క్రమంగా తమ ప్రభుత్వ ఉద్దేశ్యాలను అర్థమయ్యేలా చేస్తున్నారు. అందులో అత్యంత కీలకమైనది ప్రజావాణి. ప్రజలనుంచి ముఖ్యమంత్రే వినతులు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ఈకార్యక్రమం కేంద్రంగా ఇప్పుడు పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. వారంలో రెండు రోజులు నిర్వహిస్తున్న ప్రజావాణికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. తెల్లవారుజామున 5గంటలకే రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి పంజాగుట్ట, బేగంపేట్ ప్రాంతాలకు చేరుకుని అక్కడి నుంచి ప్రజాభవన్‌కు వచ్చి క్యూలైన్‌లో వేచి ఉంటున్నారు. దీంతో ఉదయం 9గంటల వరకు ప్రజాభవన్ ముందు కిలోమీటర్ల మేర క్యూలైన్ పెరిగిపోతుంది. ఈనేపథ్యంలో ప్రజాభవన్‌వద్ద క్యూలో ప్రజలకు ఎక్కుసేపు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వచ్చినవారి నుంచి వెంట వెంటనే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అందులో కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం లభిస్తుండగా మరికొన్నింటికి ఆయా శాఖల వద్దకు పంపిస్తున్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల్లో అధికశాతం భూముల తగాదాలు, ఇండ్లు ఉద్యోగాలు, పెన్షన్లు వంటివి అధికంగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇంతటి ప్రజాదరణ ఉన్న ప్రజావాణి విషయంలో ప్రభుత్వ ఆలోచనలు ఏంటి అనేదానిపై పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. తొలిరోజు ప్రజాదర్బార్ పేరుతో ప్రారంభించిన ఈకార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి నేరుగా హాజరై ప్రజల సమ స్యలు తెలుసుకున్నారు. ఆ తర్వాత ప్రజాదర్బార్ పేరునుప్రజావాణిగా మార్చారు. అప్పటినుంచి ఒక్కోవారం ఒక్కోమంత్రి హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఒకవేళ వారు హాజరుకాలేకపోయినా ప్రజావాణి నోడల్ అధికారి దాసరి హరిచందన బాధిత ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం తరపున భరోసా ఇస్తున్నారు. అయితే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాభవన్‌లోనే నిర్వహించడంవల్ల రాష్ట్రం మొత్తం నుంచి ప్రజలందరూహైదరాబాద్‌కే రావాల్సి వస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో ప్రజాభవన్‌లోనే కాకుండా నియోజక వర్గాల్లోనూ ఎమ్మెల్యేలతో నిర్వహిస్తే బాగుంటుందన్న వాదనలు సైతం వినిస్తున్నాయి. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో నిర్వహించడంవల్ల స్థానిక సమస్యలు ఎక్కడికక్కడే త్వరగా పరిష్కారమవడమే కాకుండా ప్రజలకు హైదరాబాద్ దాకావచ్చే ఇబ్బంది కూడా తగ్గుతుందని పేర్కొంటున్నారు. సార్ నాకు అర్హత ఉన్నాపెన్షన్ రావడం లేదు..విఆర్‌వో, ఎమ్మార్వోలచుట్టూ తిరిగి తిరిగి కాళ్లు అరిగిపోయాయి. నన్ను ఎవరూ పట్టించు కోవడం లేదు. ఇక్కడికివస్తే పెన్షన్‌వస్తదని చెప్తే నల్గొండ నుంచి వచ్చినా ఎలాగైనా నాకు పెన్షన్ ఇప్పించండి సార్ అంటూ వృద్ధుడి ఆవేదన. లక్షలు పెట్టికొనుకున్న భూమిని ఒనేత కబ్జాచేసి మమ్మల్ని వేధిస్తున్నాడు. ఆయన నుంచి మమ్మల్ని, మా భూమిని కాపాడండి అంటూ అధికారులను వేడుకుంటున్న కుటుంబాలెన్నో. ధరణి పోర్టల్‌వల్ల తమ భూములు పోయాయని, సిట్టింగ్ ఎమ్మెల్యే లు తమ భూములను కబ్జా చేశారని వివిధ జిల్లాల నుంచి బాధితులు తమ సమస్యలను స్థానిక అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని దీంతో తమ సమస్య ఇక్కడ పరిష్కారమవుతున్న నమ్మకంతో వచ్చామని చెబుతున్నారు. కాగా ఇప్పటివరకు దాదాపు 20వేలకుపైగా దరఖాస్తులు ప్రజాభవన్‌కు వచ్చినట్లు తెలుస్తుంది. మంగళ, శుక్రవారాల్లో ఒక్కోరోజు 3నుంచి 4వేల దరఖాస్తులనుస్వీకరిస్తున్నట్లు సమాచారం. గతప్రభుత్వం పరిష్కారం చూపని ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వమైనా పరిష్కరిస్తుందన్న నమ్మకంతో వినతిపత్రాలతో ప్రజావాణికి వస్తున్నామని అర్జీదారులు చెబుతున్నారు. చాలా ఏళ్లుగా స్పౌజ్ బదిలీలపై ఉద్యోగులు అనేక



ధర్నాలు, ర్యాలీలు చేపట్టినా సమస్య తీరకపోవడంతో ప్రజావాణికి వచ్చామని తెలిపారు. ఈసర్కారైనా తమసమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో తాము నష్టపోతున్నామంటూ ఆటోడ్రైవర్లు తమగోడు వినిపించారు. అందరిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత ప్రయాణంవల్ల గిరాకీ లేక తాము భారీగా నష్టపోతున్నామంటున్నారు. తనతల్లికి ఫించన్ రాక ఇంటి పనులు చేస్తూ తనను పోషిస్తుందని, తమకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని ఓచిన్నారి దరఖాస్తుతో వచ్చి కన్నీటిపర్య తమైంది. అలాగే ధరణి పోర్టల్ వల్ల తనతండ్రి పేరిట ఉన్న భూమి కనిపించకుండా పోయిందని ఓరైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకమహిళ తనకు రెండుసార్లు గుండె సంబంధిత ఆప రేషన్ అయ్యిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని వినతి పత్రం సమర్పించింది. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్రంకోసం పోరాడి తనరెండు కాళ్లు, చేతులు పోగొట్టుకున్న నాగరాజు అనేవ్యక్తి ప్రజావాణిని ఆశ్రయించాడు. గత ప్రభుత్వం తనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని, కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చిందని తెలిపారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తనను ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే కరీంనగర్ నుంచి వచ్చిన 62ఏళ్ల వితంతువు లక్ష్మమ్మ డబుల్ బెడ్‌రూం ఇళ్లు కావాలని దరఖాస్తు పెట్టుకుంది. బిఆర్‌ఎస్ ప్రభుత్వం తనకు ఇళ్లు ఇస్తామని హామీఇచ్చింది. కానీ ఓడిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నాకుసాయం చేస్తుందని ఆశిస్తున్న అని పేర్కొంది. అలాగే నగరంలోని బోరబండ నుంచి వచ్చిన శారీ రక వికలాంగురాలు హరిత సిఎం రేవంత్‌రెడ్డి రజినీకి అందించిన విధంగానే తనకు మద్దుతుఇస్తారని ఆశిస్తున్నానంటూ వినతిసమర్పించింది. తానుకూడా ఇంటర్మీడియట్ పూర్తిచేశానని తనకుటుంబాన్ని నడపడానికి ఎలాంటి ఉద్యోగం లేదని తెలిపింది. అలాగే మెదక్ నుంచిఇద్దరు దంపతులు వచ్చి ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పోరాడుతున్న తమ 10 ఏళ్ల కుమారుడికి చికిత్సకోసం ప్రభుత్వం నుంచి 10లక్షల సహాయం చేయాలని కోరారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్క రించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిపై ఇటీవల సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన రేవంత్‌రెడ్డి అటుప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించడంతోపాటు, సచివాలయానికి వచ్చే ప్రజలకోసంమంత్రుల ఛాంబర్స్‌లో నిర్దిష్టమైన సమయం ప్రత్యేకఅనుమతులు కల్పించేందుకు అధ్యయం చేయాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతినెల మొదటివారంలో ఒకటిలేదా రెండు రోజులపాటు నిర్వహించి వారిసమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరాబాద్ వరకు వచ్చే అవసరం తగ్గుతుందన్నారు. ఇందుకుగానూ ప్రతినెలా రెండు రోజులపాటు పట్టణాలు, గ్రామాల్లో సభలు నిర్వహించి, వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగుచర్యలు తీసుకోవాలనిఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని, సమస్యల పరిష్కారానికి సమయం నిర్దేశించుకోవాలని సూచించారు. ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్యమంచి సంబంధాలు ఏర్పాడుతాయని సుహృదయవాతావరణంలో ప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులు, ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదు స్టేటస్‌ను వారికి తెలియజేయాలని పేర్కొన్నారు. ●

# 'చేతి'కి మరో గాయం!

మధ్యప్రదేశ్

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికల ఫలితాలు నేతల భవిష్యత్తును మార్చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో ఆ నాయకులు పూర్తిగా మరుగునపడే పరిస్థితి కూడా ఏర్పడుతూంటుంది. మరికొన్ని సందర్భాలలో ఊహించని విధంగా రాజయోగం పడుతుంది కూడా. రాజస్థాన్ విషయంలో గతవారం అది చూశాం. తాజాగా అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాలలో మరొక పెద్ద రాష్ట్రం మధ్యప్రదేశ్. ఇక్కడ బిజెపి అధికారంలో ఉంది, ఎన్నికలలో మళ్లీ లభించిన విజయంతో ఆ పార్టీయే అధికారంలో కొనసాగుతోంది. కానీ మరింతగా నష్టపోయింది కాంగ్రెస్‌పార్టీయే. గతంలో రాష్ట్రంనుంచి ఎందరో జాతీయస్థాయి నాయకులున్న కాంగ్రెస్ కనీసం గత ఎన్నికలలో లభించిన సీట్లనైనా తాజా ఎన్నికలలో సాధించలేకపోయింది. ఓట్లశాతం కూడా పెంచుకోలేకపోయింది. కమల్‌నాథ్ వంటి మాజీ సిఎంలు, సీనియర్ లీడర్లు కాంగ్రెస్ పార్టీకి మధ్యప్రదేశ్‌లో అధికంగానే ఉన్నారు. అంతేగాక పార్టీకి నిరంతరం వెన్నుదన్నుగా ఉండే రాహుల్‌గాంధీ ఈసారి మధ్యప్రదేశ్‌పై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించి, ఏవిధంగానైనా విజయం సాధించాలనే దీక్షతో కృషి చేశారు. అయినా పార్టీ అనుకొన్న రీతిలో ఫలితాలు సాధించలేకపోవడం గమనించవలసిన విషయం. అంతకుముందు పరిస్థితి ఎలా ఉన్నా, గత20యేళ్లలో మాత్రం రాష్ట్రంలో కాంగ్రెస్ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నదనే చెప్పాలి. వరుసగా ఐదవసారి (మధ్యలో స్వల్పకాలం మినహా)బిజెపి అధికారంలోకి వస్తే, కాంగ్రెస్ వరుసగా మరోసారి తన ఓటు శాతాన్ని మరింతగా పోగొట్టుకొంది. దిగ్విజయ్ సింగ్, కమల్‌నాథ్ తదితర నేతలు కాలికిబలం కట్టుకొని పార్టీవిజయం కోసం ప్రచారం చేసినా సింహాసనం అందనంత దూరంలోనే ఉండిపోయింది. ప్రభుత్వ వ్యతిరేక పవనాలువీస్తున్నాయనీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వ్యతిరేకంగా నిర్ణయం ప్రకటించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారనీ భావించిన కాంగ్రెస్ నేతలు ఆ అవకాశాన్ని జారవిడుచుకోరాదనే భావించారుగాని, ఐదు ప్రధాన ప్రాంతాలలో ఒక్కచోట కూడా ఆశించిన రీతిలో సీట్లు సాధించలేకపోయారు. అత్యధిక సీట్లు ఉన్న మాల్వా ప్రాంతం కాంగ్రెస్‌కు కొంత ఆశాజనకంగా కనిపించింది కానీ, మిగిలిన నాలుగుప్రాంతాలు మొండిచేయి చూపించాయి. మాల్వాలో 66 సీట్లు ఉండగా గత ఎన్నికల కంటె కాంగ్రెస్ 12సీట్లను పెంచుకోగలిగింది. 2018 ఎన్నికల్లో పార్టీకి 356 సీట్లురాగా, ఈ ఎన్నికల్లో అవి47కు పెరిగాయి. అదే సమయంలో బిజెపికి 28 నుంచి 18కి తగ్గాయి. ఈ ఒక్క ప్రాంతంలో మాత్రమే కాంగ్రెస్ ఓట్ల శాతాన్ని కూడా పెంచుకోగలిగింది. బుందేల్‌ఖండ్‌లోని 56 సీట్లలో కాంగ్రెస్‌కు 16 నుంచి 10 సీట్లకు తగ్గగా, బిజెపికి 38 నుంచి 46కు పెరిగాయి. అలాగే మహాకౌశల్ ప్రాంతంలోని43సీట్లలో కాంగ్రెస్‌కు 28నుంచి 17కుపడిపోగా, బిజెపికి 14 నుంచి 26కు పెరిగాయి. గ్వాలియర్-చంబల్‌ప్రాంతంలో 34 సీట్లు ఉండగా కాంగ్రెస్‌కు 26నుంచి 16కు పడిపోగా, బిజెపికి 7నుంచి 18కి పెరిగాయి. ఇక మధ్య భారత్ ప్రాంతంలో 31 సీట్లు ఉండగా కాంగ్రెస్‌కు 9నుంచి 5కు పడిపోగా, బిజెపికి 22నుంచి 26కు పెరిగాయి. ఇలా నాలుగు ప్రాంతాలలో బిజెపి తన సీట్లు గణనీయంగా పెంచుకోగా, కాంగ్రెస్ గత ఎన్నికల్లోవచ్చిన సీట్లను సైతం పోగొట్టుకొంది. అసెంబ్లీలోని మొత్తం 230సీట్లలో అత్యధికంగా 163సీట్లతో బిజెపి విజయం సాధించగా, కాంగ్రెస్ అతి తక్కువగా 66సీట్లు మాత్రమే సాధించగలిగింది. గతంలో అధికారంలో ఉన్న రాజస్థాన్‌లోనూ కాంగ్రెస్ 69సీట్లకు పడిపోవడం గమనించవలసిన మరో అంశం. 2013 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపికి165 స్థానాలు రాగా మళ్లీ ఆ సంఖ్యకు దగ్గరగా ఈఎన్నికల్లో సీట్లను సాధించగలిగింది. ఆఎన్నికల్లో కాంగ్రెస్‌కు 58సీట్లు మాత్రమే వచ్చాయి. బిజెపికి 44.8 శాతం, కాంగ్రెస్‌కు 36.38 శాతం ఓట్లు లభించాయి. ఇక 2018 ఎన్నికల్లో కాంగ్రెస్40.8 శాతం ఓట్లతో 114 సీట్లు సాధించి బిఎస్‌పి, స్వతంత్రుల మద్దతుతో అధికారాన్నిచేపట్టింది. కమల్ నాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, తర్వాత 15నెలలకే కాంగ్రెస్ అగ్రనేత జ్యోతిరాదిత్యసింధియా తనవర్గం ఎమ్మెల్యేలతో బిజెపిలోకి ఫిరాయించారు. దానితో కమల్‌నాథ్ ప్రభుత్వం కుప్ప కూలింది. శివరాజ్ సిఎంగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నిజానికి రాష్ట్రంలో బిజెపిలోకూడా అంత సంతృప్తికరమైన పరిస్థితులు ఏమిలేవు. గత రెండేళ్లుగా గ్రూపుతగాదాలు పెరిగిపో యాయి. వాటి మధ్య బిజెపి అత్యధిక మెజారిటీ సాధించగలిగిందంటే ఆ విజయంలో అధికశాతం శివరాజ్ సింగ్‌కే లభిస్తుంది. కానీ కాంగ్రెస్‌లో అటు దిగ్విజయ్‌గాని, కమల్‌నాథ్‌గాని పార్టీకి పూర్వవైభవం తేలేకపోయారంటే దానికి వారిద్దరే ప్రధాన కారణంగా కనిపిస్తారు. తెలంగాణలో సాధించిన విజయం ఒక్కటే కాంగ్రెస్‌కు దక్కిన ఊరటగా భావించవచ్చు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నఅధికారాన్ని కోల్పోవడం, మధ్యప్రదేశ్‌లోనూ అధికారం దక్కకపోవడంతో ఈఐదురాష్ట్రాల ఎన్నికలు కాంగ్రెస్‌కు ఎక్కువ నిరాశను కలిగించాయనే చెప్పాలి. ఆయా రాష్ట్రాలలో బిజెపికి గట్టిపోటీఇచ్చి ఓడిపోయామనే సంతృప్తి సైతం మిగలకుండా కాంగ్రెస్‌కు సీట్ల సంఖ్య కుదించుకుపోయింది. మధ్యప్రదేశ్‌లో దాదాపు మూడింట రెండువంతుల సీట్లు బిజెపికే దక్కగా, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో గెలుపురేఖకు ఆమడ దూరంలోనే కాంగ్రెస్ ఆగిపోయింది. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని ప్రిపోల్ సర్వేలు బిజెపితో హోరాహోరీ పోరు ఉంటుందని ఎగ్జిట్ పోల్ సర్వేలుపేర్కొన్నాయి. అయోధ్యలోనిర్మిస్తున్న రామాలయం ప్రభావం వల్ల తాముసీట్లు గెలుచుకోలేకపోయామనికాంగ్రెస్ నేతలు చెబుతున్నా, కమల్‌నాథ్ పూర్తిబాధ్యత వహించవలసి ఉంటుందనే చెప్పాలి పార్టీ పగ్గాలు కమల్‌నాథ్ నుంచి తప్పించి తాజాగా మాజీ మంత్రి జితుపట్వారీకి అప్పగించారు. ఎన్నికల ముందే ఈ మార్పు జరిగి ఉంటే కనీసం మరి కొన్ని సీట్లయినా కాంగ్రెస్ పెంచుకొని ఉండేదేమో అనిపిస్తుంది. కాంగ్రెస్ తన వ్యూహాలను మరింత మెరుగుపరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●



కమల్‌నాథ్

# పాక్ రాజకీయాల్లో ఇమ్రాన్ ఎదురీత

పాకిస్థాన్

గన్ని మోహన్

రాజకీయాల్లోకిప్రవేశించి ప్రజలకు సేవచేయాలనుకునే నాయకులకు ఇటీవలికాలంలో జైలుగండం ఎక్కువైంది. వీటిలో పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఇప్పుడు ఎదురీత తప్పడం లేదు. అధికారపక్షం నమోదుచేసిన కేసులు ఆయన్ను వెంటాడుతున్నాయి. అధికారపక్షం కాకపోయినా సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో దర్యాప్తు సంస్థలు నమోదుచేసిన కేసులే175కిపైగా ఉన్నాయి. వీటిలో కొన్ని శిక్షలుపడ్డాయి కూడా. వాటిలో తోషాఖానా కేసు ఒకటి. వాటిలో జైలుశిక్ష అనుభవిస్తున్న తరుణంలోనే మరో కేసు వెంటాడింది. ప్రభుత్వరహస్యాలు ఇతరదేశాలకు వ్యాపింప చేసారన్న అభియోగాలపై మరోకేసు ఆయన్ను వెంటాడింది. ఈకేసులో ఆయనకు బెయిల్ లభించినా ఇతరత్రా కేసులు ఇంకా వెంటాడుతున్నాయి. అయినా కూడా రాజకీయాల్లో మడమ తిప్పేదిలేదని చెపుతున్నాడు క్రికెట్ నుంచి ప్రజా జీవితంలోకి ప్రవేశించిన ఇమ్రాన్‌ఖాన్. క్రికెట్‌లో కెప్టెన్సీతో రాణించినా రాజకీయాల్లో తనకెప్టెన్సీ కొంతకాలంపాటే నడిచింది. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్(పిటిఐ) పార్టీ పెట్టినప్పటినుంచి వెనుదిరిగి చూడకపోయినా ఇపుడు పదవీచ్యుతితోఆయనపై సంకీర్ణ ప్రభుత్వం ఫోకస్ పెంచిందనడంలో ఎలాంటి అనుమానం లేదు. బెయిల్ లభించడం ద్వారా పిటిఐ అధినేత తనపార్టీని పటిష్టంచేయడంతోపాటు ఎన్నికల్లో పోటీచేసి మళ్లీ గెలిచే పట్టుదలతో కనిపిస్తున్నాడు. క్రికెట్ నుంచి ప్రధానిగా ఎదిగిన 71 ఏళ్ల ఇమ్రాన్ ఎన్నికల కమిషన్ దాఖలుచేసిన కేసులోనేప్రస్తుతం అరెస్టు అయ్యారు. అయితే ఇస్లామాబాద్ హైకోర్టు మాత్రం ఆయన మూడేళ్ల జైలుశిక్షను కొట్టివేసింది. ఇతర కేసులదృష్ట్యా ఆయన ఇంకా జైలులోనే మగ్గాల్సి వస్తోంది. శిక్ష పక్కకుపోకపోవడంతో ఆయన ఇప్పటికీ ఎన్నికల అనర్హతవేటులోనే కొనసాగుతున్నాడు. ఓపక్క అనర్హత కేసులు కొనసాగుతున్నా పిటిఐ నాయకుడు ఈసారి ఎన్నికల్లో మూడు స్థానాల నుంచి పోటీచేస్తారని పార్టీనేతలు ప్రకటించారు. వచ్చే ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఇమ్రాన్ మూడు కేంద్రాలనుంచి పోటీచేస్తారు. జైలులోఉన్న పిటిఐ నేతస్థానంలో ఇపుడు పిటిఐ చీఫ్‌గా బారిష్టర్ గోహర్‌ఖాన్ వ్యవహరిస్తున్నారు. ఆయన నామినేషన్ పత్రాలను మేమే దాఖలుచేస్తామని, ఆ దేవుడు ఆయన్ను పోటీచేయాలని కోరుకుంటున్నాడని చెప్పుకుంటూ వచ్చారు. అధికార పార్టీ ముస్లింలీగ్ ప్రధాని అభ్యర్థిగా నవాజ్ షరీఫ్‌పోటీచేయనున్న ఖైబర్ ఫక్తూన్‌క్వాలోని బునేర్ నియోజకవర్గంనుంచి పోటీచేస్తానని ప్రకటించారు. ఐదేళ్లపాటు పాక్ ఎన్నికల సంఘం ఇమ్రాన్‌పై అనర్హతవేటు వేసింది. తోషాఖానా కేసులోనే ఆయన ఈశిక్ష అనుభవించాల్సి వస్తోంది. అంతేకాకుండా ఆయన పదవీచ్యుతి తర్వాతనే మరిన్ని కేసులు ఆయన్ను వెంటాడుతున్నారు. ఇప్పటికీ తమపై అధికారపక్షం అడ్డంకులు సృష్టిస్తోందని, తమ ఉపాధ్యక్షుడు షా ముహ్మద్‌ఖురేషి నామినేషన్ పత్రాలను ఆడియాలా జైలులో చించివేసారని ఆరోపించారు. సైఫర్ కేసులో ఇమ్రాన్‌తోపాటు ఖురేషికూడా శిక్ష అనుభవిస్తున్నారు. అందువల్లనే పార్టీకోసం త్యాగాలు చేసినవారికే ముందు ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని గోహర్‌ఖాన్ ప్రకటించారు. ఇతర అభ్యర్థులుకూడా పోటీకి అవకాశం ఉంటుందని, అయితే ఎక్కువ శాతం పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకుని ఉన్న వారికే దక్కుతాయన్న సంకేతాలు ఇవ్వడంతో నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఇపుడు పార్టీ పత్రం కోసం ఎగబడుతున్నారు. పిటిఐ పరంగా ఎన్నికల్లో ఇమ్రాన్ పోటీపైనే సర్వత్రా ఉత్కంఠ రేకెత్తుతోంది. బెయిల్ వచ్చినా ఆయన ఇప్పటికీ జైలులోనే ఉండాల్సి రావడం, ఈలోపు మరోకేసును సత్వర విచారణ జరిపి తీర్పువచ్చేవిధంగా చేయాలని చూస్తోందని పిటిఐ నేతలు చేస్తున్న ఆరోపణలకు అనుగుణంగానే పాక్‌లో పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక చోట్ల పిటిఐ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని, నామినేషన్లు చించివేస్తున్నారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వచ్చే ఫిబ్రవరిలోపు ఇమ్రాన్ జైలునుంచి విడుదలకాగలిగితేనే ఆయన ఎన్నికల్లో పోటీచేయగలుగుతారు. ఈలోపు మరోకేసు తీర్పు వచ్చిందంటే ఆయన భవిష్యత్తు కారాగారంలోనే తెల్లవారిపోతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పుడున్న సైఫర్ కేసులో పదిలక్షలపాక్‌రూపాయల పూచీకత్తును సమర్పించినా ఇపుడు తోషాఖాన కేసు ఇప్పటికీ ఆయన్ను వెంటాడుతోంది. ఈ కేసులో ఎఫ్ఐఎ తన ఛార్జిషీటులో ఇమ్రాన్‌ఖాన్ ఆ పత్రాలను ఇప్పటికీ వెనక్కి ఇవ్వలేదని ఆరోపించింది. అధికారిక రహస్యాల చట్టం కింద విచారణ జరిగిన ఈ సైఫర్‌కేసులో రెండుసార్లు ఆయన జైలుకువెళ్లాల్సి వచ్చింది. ఆడియాలా జిల్లా జైలులో గత అక్టోబరులో ఒకసారి, తిరిగి డిసెంబరులో రెండోసారి జైలుకువెళ్లాల్సి వచ్చింది. 2022 ఏప్రిల్‌లో పదవీచ్యుతి పొందిన తర్వాత పిటిఐ అధినేతపై సుమారు 150కిపైగా కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ కూడా ఇపుడు విచారణకు వస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా ఆయన్ను సైఫర్ కేసులో అరెస్టు చేసినపుడు మిలిటరీస్థావరాలపై దాడులు చేసారన్న అభియోగాలతో కేసులు ఎక్కువ నమోదయ్యాయి. ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసాలు సృష్టించే విధంగా ప్రేరేపించారని, కుట్రలు చేసారన్న అభియోగాలు తీవ్రస్థాయిలో నమోదుకావడంతో ఇమ్రాన్ రాజకీయ జీవితం మొత్తం అగమ్యగోచరంగా మారింది. అయినా కూడా పాక్‌లో ఇవన్నీ మామూలే నవాజ్‌షరీఫ్ కూడా జైలుజీవితం గడిపిన నాయకుడే. రాజద్రోహం కేసులకింద మాజీఅధ్యక్షుడు పర్వేజ్‌ముషారఫ్ పైనా కేసులు విచారణజరిగాయి. అయితే ఆయన సౌదీకి వెళ్లి అక్కడే ఆశ్రయం పొందారు. ఇపుడు తాజాగా పొలిటికల్ గ్లామర్‌హీరోగా పేరుపడ్డ ఇమ్రాన్ వచ్చే ఎన్నికల్లో పోటీచేసే వీలుంటుందా? మూడు నియోజకవర్గాల్లో నామినేషన్ పత్రాలు దాఖలయినా ఎన్నికల నాటికి విడుదలయి వస్తారా అన్నవి ఇప్పటికీ వెంటాడుతున్న ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. ●



ఇమ్రాన్ ఖాన్

# గత ఎన్నికల నుండి గుణపాఠాలు నేర్చుకోవాలి

బి.లలితానంద ప్రసాద్

మినీ జనరల్ ఎన్నికల లాంటివి ముగిసి ఫలితాలు వచ్చాయి. ఆయా రాష్ట్రాల్లో నూతన ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో ఒక్క మధ్యప్రదేశ్ తప్ప గతంలోని ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయి. తద్వారా నూతనంగా ఏర్పడిన, ఏర్పడుతున్న ప్రభుత్వాలకు దిగిపోయిన పాలకులు అనేక పాఠాలు నేర్పుతున్నారు. వాటిలో అనేకం గుణపాఠాలు లాంటివి. వాటిని నిశితంగా గమనించి అవి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత, కర్తవ్యం అధికారంలోకి వచ్చిన వారికి, వారిని ఎంపిక చేసుకున్న వారి అవసరాలు తీర్చడంలో ఎంతగానోఉంది. అప్పుడే వారి ఎంపికకు అర్థం ఉంటుంది. ఏ కొంతైనా ప్రజాస్వామ్యం బతికి బట్ట కడుతుంది. అప్పుడే బడుగుల చీకటి జీవితాల్లో ఏ కొంతైనా వెలుగురేఖలు ప్రసరించే అవకాశం ఉంటుంది. 'రాజకీయాల్లో ఆత్మహత్యలు తప్పహత్యలుండవు' అనటానికి ఈ ఫలితాలు మరోసారి రుజువు పరుస్తున్నాయి. ఇది పాలకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాల్సిన అంశం. ఇక తెలంగాణకు సంబంధించి ఎందరెందరో పరిశీలకులు, విశ్లేషకులు, మేధావులు దిగిపోయిన నాయకత్వంపై సునిశిత అంశాల ప్రస్తావనతో పదునైన బాణాలు టీవీలు, పత్రికలు, సోషల్ మీడియా సాక్షిగా ఎక్కు పెడుతున్నారు. వాటిలో అనేకానేకం వాస్తవాలే. ఎవరు కాదనలేనివే. అయితే ఇవన్నీ వీరంతా చెబుతున్నట్లు వారిలో కొత్తగా ఈఎన్నికల సందర్భంలోనే వెలికిరాలేదు. వారి వాచాలత, ప్రత్యర్థుల పట్ల ఉపయోగించే భాష, బహిరంగ ప్రవర్తన, నిర్ణయాలలో నిరంకుశ ధోరణి, కార్యాచరణలో నియంతృత్వం పోకడలు, ఎవరికీ అందుబాటులో లేకపోవడం, చెప్పేవాటికి చేసేవాటికి పొంతన లేకుండా ఉండడం, రాజ్యాంగ వ్యవస్థలపట్ల దృక్పథం/ వాటితో నెలకొల్పిన సంబంధాలు, నోరు ఉన్నవారిని వశం చేసుకునే తీరు, ప్రజలపట్ల/ ప్రత్యర్థుల పట్ల కనీస గౌరవ మర్యాదలు ఏ కోశానా లేకుండటం లాంటివి అనేకానేకం తొలి నుండి ఉన్నవి. అవి అధికారంలో ఉన్నంతకాలం పరాకాష్టకు చేరాయి. ఇవన్నీ వీరందరికీ వారిలో ఇప్పుడే ఏదో కొత్తగా ఉన్నట్లు, వచ్చినట్లు, వీరు ఇప్పుడే కనుకొన్నట్లు గొంతేత్తి ప్రచారం చేయడం ఎంతో వింతగా ఉంది. అంతకు మించి విడ్డూరంగాను ఉంది. దీన్నిబట్టి అధికారం పోగానే అంతవరకు సలక్షణాలుగా ఉన్నవన్నీ ఈ మేధావులకి విశ్లేషకులకు దుర్లక్షణాలుగా కనిపించడం వారివారి నైతిక స్థాయికి ప్రామాణిక కొలబద్ధ ఇదే తీరు కొత్తవారి విషయంలోనూ ఉండదు అనడానికి గ్యారెంటీలేదు. కావున నూతనంగా అధికారంలోకి వచ్చినవారు ఇలాంటి 'ఏ ఎండా ఆగొడుగు పట్టే' వారి విషయంలో ఎంతైనా అప్రమత్తంగా ఉండాలి. పాలనకు సంబంధించి గతంలో లాగా ఒంటెద్దు పోకడలకు పోకుండా ప్రతిపక్షాలతో సహా అందర్నీ అన్ని విధాల అన్ని అంశాల్లో కలుపుకోవాలి. భిన్న అభిప్రాయాలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా వారి వలన కలిగే అడ్డంకులన్నీ ఆది నుండి అధిగమించవచ్చు. పరిమాణాలలో వారు భాగస్వాములు అవుతారు. అంతిమంగా ఎన్నుకున్న ప్రజానీకానికి అపారమేలు జరుగుతుంది. ఈప్రక్రియలో భాగస్తులస్థాయిని బట్టికాక విషయం ప్రాధాన్యతకు నిర్ణయాల నాణ్యతకి ప్రాముఖ్యతను ఇవ్వాలి. ఇది సర్వత్రా వర్తింప చేయాలి. ఈ విషయాల్లో గతంలో ఎలా జరిగింది? అందువల్ల ఏమి జరిగింది తెలుసు కాబట్టివాటి నుండి తెలుసుకున్న, నేర్చుకున్న గుణపాఠాలతో తొలినుంచి అన్నివిధాలా జాగ్రత్త పడాలి. ఎల్లకాలం కేవలం ఆక్షేపణలతో, ఆరోపణలతో కాలక్షేపం చేయటం సాధ్యంకాదని గుర్తుంచుకోవాలి. ప్రతీదీ సభ్య సమాజం వేయికన్నులతో గమనిస్తుందనేది మరవరాదు. వారిని ఏ రూపంలోనూ ఏ మార్చడం కాదు చేయాల్సింది. నమ్ముకుని అందలం ఎక్కించినందుకు ఎవరూ చేయనంత చేయలేనంత చేయగలగాలి. వారి బ్రతుకు పోరాటంలో ఆపన్న హస్తం అందివ్వాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా పాలనా పగ్గాలు, అనంతర ఫలితాలు వస్తాయి. వీటన్నింటికీ భూమిక రాజకీయాలు. ఇంతటి గురుతర బాధ్యత గల 'రాజకీయాలు' అనేవి అపభ్రంశంగా మారటం ఆందోళనకరం. వీటిని ఆరోగ్యకరంగా మార్చుకుంటే 'జీవితంలో ఎందుకు పనికిరానివారికి రాజకీయలు' నానుడి సార్థకం అయ్యే ప్రమాదం ఉంది. దానినుండి తప్పుకోవడానికి, తప్పించడానికి రాజకీయాలలో విలువలు, నైతికతలు నానాటికి గతంలో ఏ విధంగా ఎంతగా లుప్తమయ్యాయో గమనించి తిరిగి వాటిని పునః ప్రవేశ పెట్టేందుకు కంకణం కట్టుకుని ఈ ప్రయత్నంలో అందరినీ కలుపుకొని మరీ ప్రయత్నించాలి. ఇందుకు ప్రాతిపదికగా పాలనలో ద్వంద్వ ప్రయాణాలు రాగద్వేషాలు, సంకుచితత్వాన్ని, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, అవినీతి, ఆలస్యం, లాంటివి ఏమాత్రం ఉండరాదు. ఇవి ఏ ఒక్కరిలోనూ కాదు. పాలనలో ప్రత్యక్ష పరోక్ష ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కొరిలోనూ గతంలో ఇందుకు ప్రతిబంధకాలుగా ఉన్న సమస్తాన్ని నిర్బంధంగా ఛేదించాలి. అప్పుడే నవశకానికి నాంది పలకగలిగేది. ఇందులో భాగంగా ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అనేది ప్రజలందరిది. ప్రతి ఒక్కరికి చెందినది. కేవలం ఎన్నికైన పార్టీదేకాదు. ఈ వివేకం, విజ్ఞత, విచక్షణ పాలకులు ప్రతిఒక్కరిలో తప్పక ఉండాలి. అధినేతలు అలా ఉండేటట్లు చూడాలి. ఏ రకంగానూ ఏ రూపంలోనూ వివక్షతఅనేది తొలగిపోవడం సర్వసామాన్యమైంది. దీనిలో మార్పు తీసుకురాగలిగితేనే ప్రజాస్వామ్యానికి న్యాయం చేసినట్లు అవుతుంది. ప్రజలకు మేలు చేకూరుతుంది. సత్పరిపాలనలో అందరితో సత్సంబంధాలు అంతర్భాగం కాబట్టి తప్పని సరి. అందుకు అందరితో ఎల్లప్పుడు సుహృద్భావ సంబంధాలు నెలకొల్పాలి. ఘర్షణలు, ఒత్తిళ్ల వాతావరణం ఎవరికి ఏవిధంగానూ మంచికి దోహదపడదు పైగా హానికరం. పాలన కుంటుపడుతుంది. అవస్థల పాలవుతుంది. అవినీతి, రాజకీయాలు జంటపదాలుగా స్థిరపడ్డాయి. ఈ అపవాదును రూపుమాపు ప్రయత్నం ప్రారంభించకపోతే అది ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చగా మిగుతుంది. ఈ ప్రయత్నంలో పిల్లిమెడలో గంట కట్టడానికి' ఎవరోపూనుకోవాలి. అందుకు కంకణం కట్టుకోవాలి. గతంలో వాటిలో ఎక్కడెక్కడ, ఏమేమి, ఎన్నెన్ని రూపాల అవకతవకలతో ఎంతటి స్థాయిలో ఈ అవినీతి జరిగిందో తగు ఆధారాలతో వెలికి తీయాలి. అలాంటివి ఎలాంటి పరిస్థితుల్లోనూ తిరిగి జరక్కుండా చూడాలి. కొత్తవి జరగాలని కాదు. అవినీతికి సంబంధించి మాటలకన్నా చేతలు ముఖ్యం. ఇందులో భాగంగా అన్నింట పారదర్శకత తగినంతగా పాటిస్తే దానికి అవకాశం తక్కువ. అలాగే ఎన్నికలలో డబ్బు పాత్ర జాడ్యం తగ్గించే మార్గాలు అన్వేషించాలి. పాతకుపోయిన ఈవ్యవస్థలోని అవినీతి కారకులు, ప్రేరకులు ఆస్వాదకులు అంతా హాయిగానే ఉంటారు. సామాన్యులే అన్నివిధాల వీటికి మూల్యం చెల్లిస్తుంటారు. పాలనాపరంగా అన్నింటా సమర్థులకు అవకాశాలిచ్చి వారి ప్రతిభా సామర్థ్యాలు గరిష్టంగా విస్తృత ప్రజా ప్రయోజనాలకు వినియోగించుకోవాలి. గతంతీలో అనేకులు లాగా తామే సర్వజ్ఞులమని నియంతలా ప్రతిదానిలో జొరబడరాదు. ప్రతిచోట అర్హత, సమర్థత, నైపుణ్యం, అనుభవం, నిబద్ధతలే ఎంపికకు కొలబద్దలు కావాలి. వీటికిప విధేయత ప్రత్యామ్నాయం కాదు. కాబోదు అనేకానేక మన నిరంతర పాలనా పరమైన రుగ్మతలకు అతి ముఖ్యకారణం ప్రతి దానిలో మిగతా అన్నింటికీ అతీతరంగా ఎంపికలు అన్నింటా, నియమాల అన్నింటిలో 'విధేయతకే' అధికాక వైభోగ కిరీటాలన్ని దక్కుతున్నాయి అనేది నిత్యం ఎవరు కాదనలేని సత్యం. దీని ఫలితాలు గత పాలకులతో సహా అందరూ చవి చూశారు. చూస్తునే ఉన్నారు. కనీసం కొత్త పాలనలోనైనా ఈ దుస్థితి నుండి దూరంగా జరిగితే అది అశేష అట్టడుగు ప్రజానీకానికి ఎన్నో విధాల ప్రయోజనకారి కాగలదు. పదికాలాల పాటు ప్రజా హృదయాల్లో సుస్థిరస్థానం ఏర్పరుచుకుంటారు. ఏదైనా రాష్ట్రంఅంటే కేవలం రాజధాని లేక కొన్ని పట్టణాలేకాదు. విస్తృతంగా ఉన్న గ్రామీణ ప్రాంతం కూడా. అందుకే 'గ్రామ సౌభాగ్యం దేశసౌభాగ్యం' అన్నారు. మహాత్ముడు. అలాంటి గ్రామాలను ఏకారణంగానైనా నిర్లక్ష్యంచేయరాదు. వాటి అభివృద్ధి కోసం అక్కడి అవసరాలు తీర్చడంలో ఏమాత్రం అలక్ష్యం చేయకూడదు. అక్కడ వారి ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాల్లో వచ్చే ఎదుగుదల మెరుగుదలలే నిజమైన అభివృద్ధి సూచికలు. గతంలో వీటిపట్ల గల ఉదాసీనత స్థానంలో అక్కడ విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, రవాణాకు సంబంధించిన సమస్యలన్నింటి పరిష్కారానికి, వారి సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. తమ గోడును తాముచెప్పుకోలేని నోరులేని వారినిఎల్లకాలం అన్నివిధాల ఆదుకో వడమే నిజమైన సమర్థపాలన పేదల బ్రతులను ఏకొంతైనా ఉద్ధరించగలిగితేనే అది ప్రజా ప్రభుత్వం అవుతుంది. అదే అసలు సిసలైన ప్రజాస్వామ్యం. పాలనాపరంగా నిత్యం జనజీవనంలో మమేకమయ్యే వారు స్వీయవ్యక్తిత్వ లక్షణా లను అవసరమేరా, అవసరానికి మించి నిరంతరం మెరుగు పరుచుకునే దృష్టికలిగి ఉండాలి. అవి పలువురికి ఆదర్శప్రాయంగా ఉండాలి. వీటిలో మాట్లాడే భాష, పది మందిలో (తో)ప్రవర్తన ఎంతో ప్రభావశీలత కలిగి ఉంటాయి. ఎలాంటి విశ్వాసంతో వారికి అవకాశం ఇచ్చారో అలాంటి వారి విశ్వాసాన్ని అన్నివిధాల కాపాడడానికి కావలసిన సమస్త, సత్వర, సమిష్టి, నిర్మాణాత్మక చర్యలు సమర్థవంతగా తక్షణం తీసుకోవాలి. ●

# గుజరాత్‌లో మద్యపాన నిషేధం సడలింపు



## 60 యేళ్ల కట్టుబాటును బ్రేక్‌చేసిన ప్రభుత్వం

**గాంధీనగర్, డిసెంబర్ 23:** గుజరాత్ రాష్ట్రం ఆవిర్భావం నుంచి అక్కడ మద్యపాన నిషేధం అమల్లో ఉంది. మహారాష్ట్రలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతా లను వేరేచేసి 1960 మే 1న గుజరాత్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అక్కడ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నారు. అయితే ఆరు దశాబ్దాల తర్వాత ఈ నిబంధనను గుజరాత్ ప్రభుత్వం బ్రేక్ చేసింది. గాంధీనగర్‌లోని మొట్టమొదటి దేశీయ ఆర్థిక సేవల కేంద్రం గుజ రాత్ ఇంటర్నే షనల్ ఫైనాన్స్ టెక్,సిటీలో మద్యం సేవించేందుకు బిజెపి సర్కార్ అనుమ తించింది. పన్ను రహిత ఆర్థిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన గిఫ్ట్ సిటీ ఆర్థిక ప్రోత్సాహకాలు, మరింత సౌకర్య వంతమైన నియంత్రణ వాతావరణాన్ని అందించడం ద్వారా సింగపూర్ వంటి అంతర్జాతీయ హబ్‌లతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో మద్యపాన సేవనంపై పరిమితులను సడలించే నిర్ణయం వెనుక ఆధునిక యుగంలో ఆర్థిక సేవలు, సాంకేతిక కేంద్రంగా రూపొందించే వ్యూహంలో భాగం. సంప్రదాయ ఆర్థిక సేవలకు మించిన హబ్‌గా ఇది అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్తు కోసం దానిదృష్టిలో ఆవిష్కరణ, స్థిరత్వాన్ని స్వీకరించింది. ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా వైన్ అండ్ డైన్‌కి నిబంధనలు సడలించినట్లు నార్కోటిక్స్ అండ్ ఎక్సైజ్ విభాగం తెలిపింది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు ప్రపంచస్థాయి అనుకూల వ్యాపార వ్యవస్థను అందించడానికి గిఫ్ట్ సిటీ ప్రాంతంలో వైన్ అండ్ డైన్ సౌకర్యాలను అనుమతించేలా మద్య నిషేధం నిబంధనలను మార్చడానికి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటించింది.

గిఫ్ట్‌సిటీలో పనిచేసే వ్యక్తులందరికీ మద్యం యాక్సెస్ పర్మిట్, సేవనానికి అనుమతిస్తాం, ప్రతి కంపెనీ అథరైజ్డ్ విజిటర్స్‌కు తమ శాశ్వత ఉద్యోగుల సమక్షంలో తాత్కాలిక అనుమతులు కలిగిన హోటళ్లు, రెస్టారెంట్లు లేదా క్లబ్‌లలో మద్యం సేవించేందుకు అనుమతించే నిబంధన కూడా రూపొందించాం అని పేర్కొన్నారు. పన్ను తటస్థ స్థితి, నియంత్రణ సౌలభ్యం, ఇప్పుడు వైన్ అండ్ సౌకర్యాలతో గిఫ్ట్ సిటీ అగ్రశ్రేణి ప్రపంచ సంస్థలను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.



# ఉగ్రవాదుల భారీ చొరబాటు కుట్ర భగ్నం

**శ్రీనగర్,డిసెంబరు 23:** భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు సమర్థంగా ఎదుర్కొన్నాయి. వారిపై కాల్పులు జరిపి తరిమికొట్టాయి. చీకట్లో చొర బాటుకు యత్నించిన ముష్కరులను తరిమి కొట్టారు. ఈ మేరకు అధికారులు శనివారం వెల్లడించారు. అఖ్నూర్‌లోని ఖోర్ సెక్టార్‌లో నలుగురు ఉగ్రవాదులు భారీ ఎత్తున ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటేందుకు యత్నించారు నిఘా పరికరాల సాయంతో వీరిని గుర్తించి భద్రతా సిబ్బంది అప్రమత్తమై కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. ముష్కరులపై కాల్పులు చేపట్టారు. ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మృతిచెందినట్లు తెలుస్తోంది. భద్రతా సిబ్బంది కాల్పులతో ఉగ్రవాదులు వెనక్కి పారిపోయారని అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఓ మృతదేహాన్ని ముష్కరులు తమతోపాటు లాక్కెళ్లినట్లు తెలిపారు. కాగా జమ్ములోని పూంచ్ జిల్లాలో ఇటీవల చేసుకున్న భీకర ఉగ్రదాడి వేళ ఉగ్రవాదుల చొరబాటు ఘటన కలకలం రేపింది. పూంచ్ జిల్లాలో జవాన్లను తరలిస్తున్న సైనిక వాహనాలపై పక్కా ప్రణాళికతోనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ దాడికిపాల్పడిన ముష్కరుల కోసం భద్రతా దళాలు ముమ్మర వేట సాగిస్తున్నాయి. మరోవైపు పూంచ్ సెక్టార్‌లో దాదాపు 25 నుంచి 30 మంది పాకిస్తానీ ఉగ్రవాదులు నక్కినట్లు భారత సైన్యం అంచనా వేస్తోంది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి దాదాపు 300 మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు నక్కినట్లు భారత్‌సైన్యం అంచనా వేస్తోంది.



# ఇకపై ఆధార్‌కు పాస్‌పోర్ట్ తరహా వెరిఫికేషన్ !

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** కొత్తగా ఆధార్ కార్డ్ తీసుకునేవారిని పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ మాదిరే ప్రభుత్వ అధికారులు ఇంటికొచ్చి ఫిజికల్‌గా వెరిఫై చేయనున్నారు. 18 యేళ్లు దాటిన వారికి ఈ నిబంధన వర్తిస్తుందని అధికారులు తెలిపారు. కొన్ని మీడియా కథనాలప్రకారం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించిన ఏ అంశాన్నైనా యూఐడిఎఐ నిర్వహిస్తోంది. కానీ ఫిజికల్ వెరిఫికేషన్ ప్రాసెస్‌ను యూఐడిఎఐకి బదులు రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. కొత్తగా ఆధార్‌కార్డు తీసుకోవాలనుకునే వారు తమకు స్థానికంగా కేటాయించిన ఆధార్ కేంద్రాల్లోకి వెళ్లి ఈ సర్వీస్ పొందవచ్చు. ఆన్‌లైన్‌లో వెరిఫికేషన్ ప్రాసెస్‌ను పూర్తి చేసే ముందు అన్ని ఆధార్ అప్లికేషన్లలోని డేటాను క్వాలిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ ఈ వెరిఫికేషన్ విధానాన్ని పరిశీలిస్తారు. అన్ని వివరాలు సవ్యంగా ఉన్నాయని భావిస్తే 180 రోజుల్లో ఆధార్ కార్డును ఇష్యూ చేస్తారు. ఒక్కసారి ఆధార్ కార్డు ఇష్యూ అయితే ఆ తర్వాత ఏదైనా మార్పులు చేసుకోవాలనుకుంటే యథావిధిగా పాత పద్ధతినే పాటించాలన్నారు.

# 'ర్యాట్‌హోల్ మైనర్ల'కు లభించని ప్రయోజనం!



## రూ. 50వేల సాయంపై అసంతృప్తి

**డెహ్రాడూన్, డిసెంబరు 23:** సిల్క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను బయటకు తీసుకురావడంలో కీలక పాత్రపోషించిన ర్యాట్ హోల్ మైనర్లు 'ఉత్తరాఖండ్ ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల తమకు అందజేసిన 50వేల సాయం సముచితం కాదని పేర్కొన్నారు. ఉత్తర్‌కాశీలోని సిల్క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను విజయవంతంగా బయటకు తీసుకురావడంలో 'ర్యాట్ హోల్ మైనర్ల'ది కీలక పాత్ర ఆరు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. అత్యంత ప్రమాదకరమైన 'ర్యాట్ హోల్ మైనింగ్' విధానంలోనే సొరంగంలో చిక్కుకున్న కూలీలను రెస్క్యూ బృందాలు చేరుకోగలిగారు. ఈ క్రమంలోనే 'ర్యాట్‌హోల్ మైనర్ల' సేవలకు ప్రతిఫలంగా ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి ఇటీవల 12 మందిని రూ.50వేల చొప్పున చెక్కులతో సత్కరించారు.అయితే, ఈ ఆపరేషన్ తాము పోషించిన పాత్రకు సాయానికి ఏమాత్రం పొంతన లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెక్కులను తిరిగి ఇచ్చేస్తామని చెప్పారు.'ఆ రోజు చాలా అసాధ్యకరమైన పరిస్థితి యంత్రాలు విఫలమైన వేళ ..మేం సొరంగంలోకి అడుగుపెట్టాం. ఎటువంటి ముందస్తు షరతులు విధించకుండా .. మా ప్రాణాలు పణంగా పెట్టి శిథిలాలు తొలగించాం. ఈ ఆపరేషన్‌లో 'ర్యాట్‌హోల్ మైనర్లది'ఈ క్రమంలో సీఎం చూపిన చొరవకు కృతజ్ఞతలు కానీ,మా సేవలను లెక్కలోకి తీసుకుంటే ..ప్రభుత్వం అందించిన మొత్తంతో సంతృప్తిగా లేం. ఇది మా మనోధైర్యాన్ని తగ్గిస్తుంది.

చెక్కులు అందజేసిన రోజే మా అసంతృప్తి తెలియజేశాం.దీంతో త్వరలోనే ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వారు తమ మాట నిలబెట్టుకోకుంటే .. చెక్కులను తిరిగి ఇచ్చేస్తాం' అని ర్యాట్ హోల్ మైనర్ల బృందం నాయకత్వం వహించిన వకీల్ హసన్ పిటిఐకి చెప్పారు. శాశ్వత ఉద్యోగం లేదా నివసించడానికి ఇల్లు ఇస్తే మరింత సముచితంగా ఉండేదని.. ఆరోజు సొరంగంలోని కార్మికుల వద్దకు మొదటగా చేరుకున్న మున్నా ఆకాంక్షించారు.

# ప్రధానిమోడీ అయోధ్యపర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు



## అధికారులతో యుపి సిఎం యోగి సమీక్ష

**లక్నో, డిసెంబరు 23:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 30వ తేదీ నిర్వహించే ఉత్తరప్రదేశ్ పర్యటనలో సుమారు 29 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. వీటి విలువ 3284.609 కోట్ల రూపాయలు విలువైనవిగా ఉంటున్నట్లుయుపి ప్రభుత్వంప్రకటించింది. ఈనెల 30వ తేదీ ప్రధాని అయోధ్యకు రావడంతో పాటు అక్కడ శ్రీరామ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా ప్రారంభోత్సవంచేస్తారు. మర్యాదపురుషోత్తమ్ శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు అయోధ్య రైల్వేస్టేషన్‌ను కూడాప్రారంభిస్తారు. జనవరి 22వ తేదీ అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాలకు మోడీ హాజరుకానున్నారు. అయోధ్యను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగామార్చేందుకు వీలుగా పలు అభివృద్ధిప్రాజెక్టులు కూడా చేపట్టారు. అయోధ్యలో నిర్మాణం పూర్తయిన 23 ప్రాజెక్టులను కూడా రాష్ట్రప్రజలకు అంకితంచేస్తారని బిజెపి ఎమ్మెల్యే వేద్‌ప్రకాష్ గుప్తా వెల్లడించారు. ఈకార్యక్రమాలను సమీక్షించేందుకు సిఎంయోగి ఆదిత్యానాథ్ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. మోడీ పర్యటన ఏర్పాట్లు, మార్గదర్శకాలను జారీచేసారు. డిసెంబరు 30వ తేదీ ప్రధాని అయోధ్యకు వస్తారని, శ్రీరామజన్మభూమి మందిరంలో రామవిగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొంటారని తెలిపారు. రామోత్సవ్‌కోసం రాష్ట్రప్రభుత్వం 100 కోట్లను కేటాయించిందని చెప్పారు. ఈనెల 30వ తేదీనుంచి జనవరి 22వ తేదీవరకూ కూడా అయోధ్యలో వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగిస్తారు. అయోధ్యట్రస్టు నుంచి ఇప్పటికే ఏడువేలమందికి ఆహ్వానాలుపంపించింది. వారిలో మూడువేలమంది వివిఐపిలు కూడా ఉన్నారు. వీరిలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ, బాలివుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్; బిలియనీర్ పారిశ్రామికవేత్త ముకేష్‌అంబాని, గౌతమ్ ఆదానిలు కూడా ఉన్నారు. దేశ వ్యాప్తంగా నాలుగువేలమంది సాధువులను కూడా ఈ పవిత్రోత్సవానికి ట్రస్టు ఆహ్వానాలు పంపించింది.

# భారత్ మూలాలు తెలియనివారిపై చర్యలు తీసుకోవాల్సిందే

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**డెహ్రాడూన్,డిసెంబరు 23:** భారత్‌కున్న ఐదువేల ఏళ్లనాటి చరిత్ర పట్లగౌరవం లేకుండా కొందరుప్రవర్తిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. అలాంటివారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. హరిద్వార్‌లోని గురుకుల్ కంగ్రీ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జగదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో తక్కువ సంఖ్యలో ఉన్న ఒక వర్గం అంటే ప్రతిపక్షాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ వాళ్లు భారత్‌కు ఉన్న ఐదు వేల ఏళ్లనాటి చరిత్ర తెలియకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. దేశప్రతిష్టను దిగజారుస్తున్న ఆటువంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. మన దేశ మూలాలు సంస్కృతి పట్ల గౌరవమున్న ప్రతి ఒకనకరూ దేశ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు అర్హులేనని ధన్‌ఖడ్ అన్నారు. తప్పుదారిపట్టిన కొందరు వ్యక్తులు ఇటీవలి ఏళ్లలో మనదేశం సాధించిన అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారని జగదీప్ అన్నారు. భారత్‌లో అన్ని రకాల విద్యలను మాతృభాషలో అందించే రోజు ఎంతో దూరంలోలేరన్నారు.

# మమతాబెనర్జీ.. మోడీపై పోటీ చేయండి

## బెంగాల్ సిఎంకు బిజెపి నేత సవాల్

**కోల్‌కతా, డిసెంబరు 23:** సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్న వేళ అధికార ఎన్డీఎ, ప్రతిపక్ష ఇండియా కూటమిల మధ్య సవాలు ప్రతిసవాళ్లు సాగుతున్నాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తాజాగా ఓ బిజెపి నాయకురాలు సవాల్ విసిరారు. బిజెపి ఎమ్మెల్యే, మహిళా మోర్చా నాయకురాలైన అగ్నిమిత్రాపాల్ మమతా బెనర్జీకి సవాల్ చేశారు. 'దీదీ వారణాసి నుంచి ఎందుకు పోటీ చేయరు. వారణాసిలో ప్రధాని మోడీపై ప్రయాంకగాంధీ బదులు దీదీ పోటీలో నిల్చోవాలి. ప్రధానిపీఠం ఆశిస్తున్నవారిలో మమతా బెనర్జీ కూడా ఉన్నారు. అలాంటప్పుడు ప్రధానిపై పోటీ చేయడంలో ఎందుకు వెనకాడుతున్నారు.' అని సవాల్ విసిరారు. వారణాసిలో ప్రియాంక గాంధీ పోటీ చేయాలని మమతా ప్రతిపాదిం చినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఆమె ఇలా స్పందించారు. ఇటీవల ఇండియా కూటమి సమావేశం జరిగింది. అందులో కూటమి సీట్ల సర్దుబాటు, లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నేతలు చర్చించారు.

# కెనడాలో విష వాయువు పీల్చి భారతీయ విద్యార్థి దుర్మరణం

**ఒట్టువా,డిసెంబరు 23:** కెనడాలోని అంటేరియా ప్రావిన్సు కిచెనా నగరంలో విషవాయువైన కార్బన్ మోనక్సైడ్(సీవో) పీల్చి భారతీయ విద్యార్థి(28) దుర్మరణం చెందాడు.ఇంట్లోని గ్యారేజీలో కారును రాత్రంతా ఆన్‌లోనే ఉంచి వదిలేయడం వల్ల ఈ వాయువు ప్రబలింది.గ్యాస్ లీకైందన్న సమాచారంతో సత్వరం అక్కడికి చేరుకున్న అత్యవసర సహాయక దళాలు ఇంట్లో ఊపిరాడక ఇబ్బంది పడుతున్న మరో ఏడుగురిని ఆసుపత్రికి తరలించాయి. నాలుగేళ్ల క్రితం ఇక్కడికి వచ్చిన ఆ విద్యార్థి ఇటీవలే పట్టుభద్రుడైనట్లు బాధిత కుటుంబానికి సన్నిహితుడైన డాన్ పటేల్ తెలిపారు. ఉదయాన్నే మొదట నిద్రలేచిన విద్యార్థి గ్యారేజీ తలుపు తెరవగానే చుట్టిముట్టిన కార్బన్ మోనాక్సైడ్ పీల్చి కుప్పకూలిపోయాడు.అంటేరియో ప్రావిన్సు నిబంధన మేరకు ప్రతి ఇంట్లో ఫైర్, కార్బన్ మోనాక్సైడ్ అలారంలో తప్పనిసరిగా ఉండాలి ప్రమాదం జరిగిన ఇంట్లో అటువంటి అలారంలు కనిపించలేదని డిప్యూటీ ఫైర్ చీఫ్ డేవిస్‌సన్ తెలిపారు.

# భూములిస్తే ఉద్యోగం కేసు



## బీహార్ డిప్యూటి సిఎం తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు తాజా సమన్లు జారీచేసారు. రైల్వేల్లో ఉద్యోగాలకు భూములిచ్చిన కుంభకోణంకేసులో ఇడి అధికారులు వచ్చే నెల ఐదవ తేదీ తమవద్ద హాజరుకావాలని నోటీసులు జారీచేసింది. అంతకుముందు ఇడి అధికారులు డిసెంబరు 22వ తేదీ సమన్లుజారీచేసారు. అయితే 34 ఏళ్ల డిప్యూటి సిఎం ఈసమన్లను పట్టించుకోలేదు. ఇడి నోటీసులు ఇదొక రోజువారీ వ్యవహారంగా మారిపోయిందని అన్నారు. అదే కేసులో ఆయన తండ్రి ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌ను ఈనెల 27వ తేదీ ఈడీ కేంద్ర కార్యాలయానికి రావాలని నోటీసులు జారీచేసారు. రైల్వేమంత్రిగా యుపిఎ వన్ ప్రభుత్వంలో లాలూప్రసాద్ పనిచేసిన కాలంలో ఈ కుంభకోణం జరిగిందని ఇడి కేసులునమోదుచేసింది. ఆర్జేడీ నాయకుడు ఇడి సమన్లపై మాట్లాడుతూ ఇడి, సిబిఐ, ఐటి శాఖల నోటీసులు కొత్తేమీ కాదని, ఇప్పటికే పలు పర్యాయాలు తమకు వచ్చాయని క్రమం తప్పకుండా ప్రతిసారి హాజరు అయ్యానని ఆర్జేడీ నేత పాట్నాలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. లాలూప్రసాద్‌ను ఇప్పటికే గత ఏప్రిల్ 11వ తేదీ ప్రశ్నించింది. నవంబరులో ఇడి లాలూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడయిన అమిత్ కత్యాల్‌ను అరెస్టుచేసిన తర్వాత మరింత సమాచారం రాబట్టిందని వినికిడి. అందుకోసమే మళ్లీ ఇరువురికీ సమన్లు జారీచేసింది. 2004 నుంచి 2009 వరకూ అనేకమందిని రైల్వేల్లోని వివిధ జోన్లలో గ్రూప్ డి ఉద్యోగాల్లో నియామకాలు చేసారు.

అందుకు బదులుగా లాలూప్రసాద్ కుటుంబసభ్యుల పేరిట భూములు బదలాయించారని అభియోగాలున్నాయి. అంతేకాకుండా ఆయనకు అనుబంధంగా ఉన్న ఎకె ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపైనా కేసులునమోదు చేసారు. కత్యాల్ ఈకంపెనీకే డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయనే లాలూ కుటుంబం తరపున ఉద్యోగాలుపొందిన అభ్యర్థులనుంచి భూములు సేకరించారు. ఈ కంపెనీ అడ్రస్ డి 1088గా ఉంది. న్యూఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కాలనీలో ఉంది. ఈ ఇల్లు లాలూప్రసాద్‌కు టుంబసభ్యులకు చెందినదనే చెప్పాలి. అలాగే అమిత్‌కత్యాల్ అనేక ఇతర భూములు కూడా లాలూ కుటుంబానికి సేకరించారు. భూములు సేకరించిన తర్వాత కంపెనీ షేర్లను లాలూప్రసాద్ కుటుంబసభ్యులకు 2014లో బదలాయించినట్లు ఈడీ గుర్తించింది.

పిఎంఎల్ఎ చట్టంలోని వివిధ సెక్షన్లకింద ఈడీ కేసులు నమోదు చేసింది. అంతకుముందే సిబిఐ దర్యాప్తుచేసింది. లాలూప్రసాద్, ఆయన భార్య రబ్రీదేవి, తేజస్వియాదవ్‌లకు గత అక్టోబరులో దిగువ కోర్టు బెయిల్‌మంజూరుచేసింది. ఇండియా కూటమిలో ఆర్జేడీ కీలక భాగస్వామిగా ఉంది. ఆరోజు జరిగినకఉంభకోణంలో ఉద్యోగార్థులను విభిన్న జోనల్ రైల్వేలు ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్; హాజీపూర్ ప్రాంతాల్లో నియామకాలు చేసినట్లుఈడీ గుర్తించింది. రబ్రీదేవి, ఆమె కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లనుంచి కూడా ఈడీ అధికారులు వాంగ్మూలాలను నమోదుచేసారు. ఇపుడు తాజాగా మళ్లీ లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌లను హాజరుకావాలని నోటీసులు జారీచేసారు.

# ఫ్రాన్స్ అధీనంలో భారతీయులున్న విమానం..

**పారిస్,డిసెంబర్ 23 :** మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న అనుమానంతో భారత ప్రయాణికులతో వెళ్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఘటనపై భారత దౌత్యకార్యాలయం స్పందించింది. సమాచారంతో 303 మంది భారతీయులు ప్రయాణిస్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ విమానాశ్రయంలో స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఈ మేరకు ఫ్రాన్స్ అధికారులు మీడియాకు వెల్లడించారు. 303 మంది ప్రయాణికులు, సిబ్బంది గుర్తింపు పత్రాలను తనిఖీ చేస్తున్నాం. అలాగే ప్రయాణానికి కారణాలు పరిశీలిస్తున్నామ్ని అని తెలిపారు. జాతీయ వ్యవస్థీకృత నేర నిరోధక విభాగం నేతృత్వంలో ఈ దర్యాప్తు కొనసాగుతోంది. రొమేనియా సంస్థ లెజెండ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి నికరాగువాకు బయల్దేరింది. ఇంధనం నింపడం కోసం ఫ్రాన్స్ వాట్రీ ఎయిర్‌పోర్టులో దిగింది. అప్పటికే మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం అందుకున్న ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో మైనర్లు ఉన్నారని సమాచారం. అమెరికా లేదా కెనడాలో అక్రమంగాప్రవేశించాలనే ప్రణాళికలో భాగంగా వారు నికరాగువాకు వెళ్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# వివో ఇండియా కేసులో మరో ముగ్గురు అరెస్టు




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చైనా స్మార్ట్‌ఫోన్ తయారీదారు వివో మరికొన్ని సంస్థలపై నమోదుచేసిన కేసులో మరో ముగ్గురిని అరెస్టుచేసింది. అయితే వారు ఎవరన్నవివరాలను మాత్రం బయటికి వెల్లడించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ అంతకుముందు నలుగురిని అరెస్టుచేసింది. మొబైల్ కంపెనీ లావా ఇంటర్నేషనల్ ఎండి హరి ఓంరాయ్, చైనానేషనల్ గువాంగ్వెన్ అలియాస్ ఆండ్రూ కువాంగ్, ఛార్టెడ్ అకౌంటెంట్స్ నితిన్ గార్గ్, రాజన్ మాలిక్‌లను అరెస్టుచేసింది. ప్రస్తుతం వీరంతా జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్నారు. వచ్చే ఫిబ్రవరి 19వ తేదీ వీరిని ప్రత్యేక న్యాయ మూర్తి రన్‌గుప్తా ఎదుట హాజరుపరచాల్సి ఉంది. వీరందరిపైనా ఇడి అధికారులు ఛార్జిషీట్‌కూడా దాఖలు చేసారు.

ఢిల్లీలోని పిఎంఎల్ఎ కోర్టులో దాఖలు చేసిన ఈ అభియోగపత్రాన్ని కోర్టు విచారణకు స్వీకరించింది. కొందరు సిబ్బంది, అధికారులు కుమ్మక్కు కావడం వల్ల చైనా కంపెనీకి అనుచిత లబ్దిని చేకూర్చారని ఈడీ తన ఛార్జిషీట్‌లో ఆరోపించింది. గత ఏడాది జులైనెలలోనే ఈడీ అధికారులు వివిఓ ఇండియా సంస్థ, సంబంధిత వ్యక్తులుఇళ్లు ఆఫీసులపై దాడులుచేసి సోదాలు నిర్వహించింది. మరిన్ని భారతీయ మొబైల్‌కంపెనీ లపైనా దాడులుచేసింది. కేంద్ర ఏజెన్సీ తన నివేదికలో వివో ఇండియా అనరకమంగా 62,476 కోట్ల రూపాయలు చైనాకు బదలాయించిందని, భారత్‌లోని పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అభియోగాలు నమోదుచేసింది.

ఈ చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ మరికొన్ని నగరాల్లో 19 కంపెనీలను ఏర్పాటుచేసిందని, 2014లో భారత్‌లోకి ప్రవేశించినప్పటినుంచీ భారీ ఎత్తున లాభాలు ఆర్జించినట్లు ఈడీ గుర్తించింది. ఈ కంపెనీలన్నింటినీ భారత్‌లోని వివో మొబైల్ సప్లయిచెయిన్ పర్యవేక్షణచేస్తోందని, ఈ కంపెనీలకు చైనా జాతీయులు డైరెక్టర్లుగాను, వాటాదారులుగాకూడా ఉంటున్నారని గుర్తించింది.

# అయోధ్యలో అడుగుపెట్టిన తొలి విమానం




**అయోధ్య,డిసెంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌర విమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ విషయాన్ని వెల్లడించారు. అయోధ్య మందిర ప్రారంభోత్సవం వేళ ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతు న్నాయి. ఈ క్రమంలోనే స్థానికంగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌరవిమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు. శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో తొలిసారి ఓ విమానం ల్యాండ్ అయింది. భార తీయ సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక పునరుజ్జీవం పట్ల ప్రభుత్వ నిబద్ధత, అయోధ్యను ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా మలిచే విషయంలో ప్రధాని మోడీ అంకితభావానికి ఇది నిదర్శనం' అని పేర్కొన్నారు. అయోధ్యలో గతంలో 178 ఎకరాల విస్తీర్ణంలో చిన్న ఎయిర్‌స్ట్రిప్‌ను రూ.350 కోట్లతో మర్యాద పురుషోత్తం శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దిన విషయం తెలిసిందే. ఈ నెల 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా దీన్ని ప్రారంభించనున్నట్లు ఇటీవల కేంద్ర మంత్రి సింధియా వెల్లడించారు.తొలి విడతలో 65వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విమానాశ్రయం అందుబాటులోకి రానుందని తెలిపారు. గంటకు రెండు మూడు విమానాలను హ్యాండిల్ చేయగలదన్నారు. 2,200 మీటర్ల రన్‌వే అందుబాటులోకి రానుందని ఇక్కడ ల్యాండ్ చేయొచ్చని చెప్పారు.

# ఎయిర్‌లైన్స్ ఉద్యోగులకు క్రిస్మస్ డిన్నర్

## 700 మందికి అస్వస్థత

**ఫ్రాన్స్, డిసెంబరు 23:** క్రిస్మస్ సందర్భంగా ఓ విమానయాన సంస్థ తమ ఉద్యోగులను ఖుషీ చేయాలని నిర్ణయించింది. ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ అట్లాంటిక్ కంపెనీ తమ వద్ద పనిచేసే వారికి పసందైన విందు ఇవ్వాలని ప్లాన్ చేసింది. అనుకున్నట్లుగానే గ్రాండ్‌గా డిన్నర్ పార్టీ ఇచ్చింది. అయితే క్రిస్మస్ డిన్నర్ ప్లాన్ బెడిసి కొట్టింది. భోజనం చేసిన ఉద్యోగుల్లో దాదాపు 700 మంది అస్వస్థతకు లోనయ్యారు. డిన్నర్ చేసిన తర్వాత ఉద్యోగులు.. వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు. అయితే డిన్నర్‌కు ఇచ్చిన మెనూలో ఏయే వంటకాలు ఉన్నాయన్న విషయం తెలియరాలేదు. అంతేగాక భారీ సంఖ్యలో ఉద్యోగులు అనారోగ్యానికి గురవడం వెనక ఉన్న నిర్దిష్ట కారణం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఎయిర్‌బస్ సంస్థ కూడా ఇప్పటి వరకు స్పందించలేదు.

కాగా, ప్రపంచంలోని అతిపెద్ద విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌కు అనుబంధ సంస్థే ఎయిర్‌బస్ అట్లాంటిక్. ఆ సంస్థ కింద అయిదు దేశాల్లో సుమారు 15,000 మంది పనిచేస్తున్నారు. ఎయిర్‌బస్ సంస్థలో సుమారు లక్షా 34వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్, హెలికాప్టర్, డిఫెన్స్, స్పేస్, సెక్యూరిటీ పరిశ్రమలు ఆ కంపెనీ పరిధిలో ఉన్నాయి.

# సాహసోపేత నిర్ణయాల ధీశాలి మాజీ ప్రధాని పివి



శనివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మాజీప్రధాని పివి వర్ధంతిని కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పివి వర్ధంతి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాని పివి 19వ వర్ధంతిని నిర్వహిం చారు. తెలంగాణ భవన్‌లోని అంబేడ్కర్ ఆడిటోరి యంలో రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పివి నరసింహా రావు దేశ ప్రధానిగా, దేశ ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టార న్నారు. అలాంటి గొప్ప నాయకుడు పివి తెలంగాణలో పుట్టడం గర్వంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే పివికి దేశం అంటే చాలాప్రేమ అన్నారు. పివి నర్సింహా రావు ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న ప్పుడు ఎన్నో సాహసోపేతమైన నిర్ణ యాలు తీసుకున్నా రన్నారు. పివి పాలనా దక్షణ ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచిందన్నారు. ఆయన పాలనా అనుభవం అందరికి స్ఫూర్తిదాయమన్నారు. దేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొం టున్న సమయంలో ప్రధానిగా పివి కీలక భూమిక పోషించారన్నారు. అదేవిధంగా పివి పాలనా దక్షత అనితర సాధ్యం అన్నారు. పివి ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసు కెళ్లేందుకు భవిష్యత్తు తరాలు నడుం బిగించడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు.

**గాంధీభవన్‌లో నివాళులు అర్పించిన టిపిసిసి మహేష్‌కుమార్‌గౌడ్**

భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు చేపట్టి వాటిని పకడ్బందీగా అమలు చేసిన మేధావి పివి నర్సింహారావు అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని పివి నర్సింహారావు 19వ వర్ధంతి సందర్భం గా గాంధీభవన్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పివి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచ మేధావి ఆర్థిక నిపుణులు, బహుభాషా కోవిదులు పివి అని, అందులో మన తెలంగాణ వారు కావడం గమనార్హం అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అనిల్‌యాదవ్, ఆదిలాబాద్ కంది శ్రీనివాస్‌రెడ్డి, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు.



శనివారం హుస్నాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

# అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్

## క్రైస్తవుల హక్కులను కాపాడుతాం

## క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ అని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో కలసి హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కానుకలు అందజేసి మాట్లాడారు. హుస్నా బాద్‌లోని మోడల్ పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు కారం పెట్టిన ఘటన తెలియగానే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు చెప్పానని గుర్తు చేశారు. మెడికల్ కళాశాల నిర్మాణంతోపాటు ఆర్టీవో కార్యాలయ ఏర్పాటుకు స్థల సేకరణ చేస్తున్నా మన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన గౌరవెల్లి ప్రాజెక్టును భూనిర్వాసితులతో మాట్లాడి వారికున్న సమస్యలన్నిటిని పరిష్కరించి పెండింగ్ పనులన్ని పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాన న్నారు. తనకు అందే ప్రతీ సమస్యను పరిష్కరిస్తాన న్నారు. క్రైస్తవులు, మతపెద్దలు చెప్పిన సమస్యలు పరిష్కరించడంతోపాటు వారి హక్కులను కాపాడతానని హామీ ఇచ్చారు. వారి కోరిక మేరకు హుస్నాబాద్‌లో క్రైస్తవకమ్యూనిటీహాల్ నిర్మా ణం కొరకు స్థలం సేకరించాలని ఆర్డీవోను ఆదేశించారు

**సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించండి**

**సముద్రాల అంబేద్కర్ సంఘం వినతి**

హుస్నాబాద్ నియోజక వర్గంలోని కోహెడ మండ లం సముద్రాల గ్రామానికి 60 యేళ్ల నుండి ఒక్కసారి కూడా సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ రాలేదని, వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కచ్చితంగా ఎస్సిలకు రిజర్వేషన్ కల్పిం చాలని కోరుతూ శనివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌకు వినతి పత్రాన్ని అందజేశారు.

## జైలుకెళ్లొచ్చిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌ను

# సర్వీస్ నుంచి తొలగించాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టిఐజిఎల్‌ఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఇంటర్ విద్య శాఖలో అక్రమాస్తుల సంపాదన కేసులో ఏసీబీ కేసులో జైలుకెళ్లి, సస్పెన్షన్‌లో కొనసాగుతున్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌ను శాశ్వతంగా సర్వీస్ నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలం గాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్(టీఐజీఎల్‌ఏ) విజ్ఞప్తి చేసింది. అవినీతి కేసులతోపాటు.. ఉద్యోగులు బెదిరించిన కేసుల్లో పోలీసు కేసులను ఎదుర్కొంటున్న గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డిని సర్వీస్ నుంచి తొలగించాలని టీఐజీఎల్‌ఏ రాష్ట్ర అధ్య క్షులు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్ సీఎంకు విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. అక్రమ ఆస్తుల సంపాదనపై 2019 లో ఏసీబీ దాడులు జరిగి 2 నెలలకుపైగా జైలు జీవితం అనుభవించి.. అప్పటి నుంచీ ఇప్పటి వరకు సస్పెన్షన్‌లో కొనసాగుతూ వివిధ కేసులు ఎదుర్కొంటూ సీనియర్ ఐఏఎస్ అధికారులను, ఉన్నతాధికారులను నానా దుర్భాషలాడి, మహిళలను, అధికారులను వేధించడం కేసు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, సెక్సువల్ వేధింపుల కేసు, పత్రికా విలేకరులను దుర్భాలాడిన కేసు, ఉన్నతాధికారుల విధులకు ఆటంకం కల్పించిన కేసు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయన్నారు. అలాగే సైబర్ క్రైం కేసులతోపాటు, సీఐఈ, బీఐఈ కార్యాలయాల ఆవరణలోకి నిషేధ ఉత్తర్వులు అమలులో ఉండి విచ్చల విడిగా దౌర్జన్యాలకు, అవినీతికి పాల్పడుతూ అధికారు లను బెదిరిస్తూ వేధింపులకు గురిచేస్తున్న అతన్ని వెంటనే ప్రభుత్వ సర్వీస్‌ల నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ ఆధారాలతో కూడిన లేఖను ప్రభుత్వానికి ఏప్రిల్ నెలలోనే పంపించారని వారు గుర్తు చేశారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో తనను ఎవరు ఏమీ చేయలేరని రెచ్చిపోయి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని.. కావను ముఖ్యమంత్రి స్పందించి తగిన చర్యలు తీసు కోవాలని ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## ఆర్టీసి సిబ్బందికి సహకరించండి

### మహిళా ప్రయాణికులకు ఎండి సజ్జనార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళా ప్రయాణికులకు ఆర్‌టిసి ఎండి సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. మహిళా ప్రయా ణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిస్తున్న టిఎస్‌ఎస్ ఆర్‌టిసి కీలక విజ్ఞప్తి చేసింది. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లె బస్సులు ఎక్కాలని కోరారు.

తక్కువ దూరం ప్రయాణించే వారు, ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్కుతు న్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని తెలిపింది. తద్వారా ఎక్కువ దూరం వెళ్లే ప్రయా ణికులు, ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఎండి సజ్జనార్ వేదికగా వెల్లడించారు. ఈ సమస్యను అధిగమించేందుకు తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లెవెలుగు బస్సులు ఎక్కాలన్నారు. ఈ విషయమైన ప్రయాణికులు ఆర్‌టిసి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## బదలీలు, పదోన్నతులతో నిమిత్తం లేకుండా

# మెగా డిఎస్సీ ప్రకటించాలి

### డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధం లేకుండా వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వంలో విడుదల చేసిన 5089 టీచర్ పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ ద్వారా మెగా డీఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్న 15వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీచర్లకు టెట్, బదలీలు, ప్రమోషన్స్, కోర్టు కేసులు, లోక్‌సభ ఎన్నికల కోడ్, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అంటూ ఈ ప్రక్రియ చాలా కాలయాపన అయ్యే అవకాశం ఉందని.. కావున వీటికి సంబంధం లేకుండా రాబోయే 6 నెలల వరకు పదవి విరమణ అయ్యే ఖాళీలు కూడా అనుబంధ నోటిఫికేషన్‌లో జత చేయాలని ప్రమోషన్ ద్వారా ఎలాగూ మరో 9 వేల టీచర్ పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి డీఎస్సీ నియామకాలు పూర్తయ్యేలోపు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆ ఖాళీలు కూడా ఇప్పుడే జత చేస్తే మెగా డీఎస్సీ ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కావున అసెంబ్లీలో గవర్నర్, సీఎం చెప్పినట్టుగా మెగా డీఎస్సీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. మెగా డీఎస్సీ అనుబంధ ప్రకటన ఇచ్చి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి మరొక అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్య శక్తులను ఏకంచేసి బిజెపిని ఓడిస్తాం

### సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డిమాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపిని ఓడించేందుకు ప్రజాస్వామ్యశక్తులను ఏకం చేసి వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్‌లోని అణబేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో సిపిఐ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల 5రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో సిపిఐ పార్టీ పొత్తుపెట్టుకున్న ఒక్క తెలంగాణలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మిగతా రాష్ట్రాలలో కూడా పొత్తు ఉంటే అక్కడ కూడా అధికారంలోకి వచ్చేవారన్నారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు అన్ని వామపక్ష, ప్రజాస్వామిక పార్టీలు, ప్రజాతంత్ర శక్తులనే ఏకం చేసి బిజెపిని చిత్తుగా ఓడిస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని గ్రామాల్లో పోటీ చేసేందుకు తమ కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26న జరిగే సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్స వేడుకలను దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మంద పవన్. కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, హన్మకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి, పార్టీ నాయకులు గడిపె మల్లేష్, శ్రీనివాస్, కొయ్యడ సృజన్‌కుమార్, అందె స్వామి, జేరిపోతుల జనార్ధన్, కొమ్ముల భాస్కర్, బాబు, ఎడల వనేష్, పద్మ, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన 83 మంది విద్యార్థుల సస్పెన్షన్

**ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ హాస్టల్‌లో ర్యాగింగ్ జరిగిందంటూ వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. విశ్వవిద్యాలయంలోని కామర్స్, జంతుశాస్త్రం విభాగాల్లోని సీనియర్ విద్యార్థినిలు మొదటగా కాలేజీలో పరిచయ కార్యక్రమం జరిగింది. హాస్టల్‌కు వచ్చిన తరువాత మళ్లీ జూనియర్ విద్యార్థినిలను పరిచయ కార్యక్రమం పేరుతో ర్యాగింగ్ చేయడానికి ప్రయత్నం చేసినట్లు కొంతమంది విద్యార్థినిలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెంటనే యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, అకాడమిక్ ఆడిట్ డీన్, హాస్టల్ డైరెక్టర్ అడిషనల్ హాస్టల్ డైరెక్టర్‌లతో కూడిన యాంటీ ర్యాగింగ్ మానిటరింగ్ కమిటీ ప్రాథమిక విచారణ జరిపి రిజిస్ట్రార్‌కు నివేదిక అందచేసింది. నివారణచర్యల్లో భాగంగా 83మంది విద్యార్థినిలను వారంరోజులపాటు మొదటి హెచ్చరికగా హాస్టల్‌నుంచి సస్పెండ్ చేశారు. భవిష్యత్‌లో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వెల్లడించారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో వెంటిలేటర్ల పనితీరును పరిశీలించండి




శనివారం సచివాలయంలో కొవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

## పిఎస్‌ఎ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్ధరించాలి

## అధికారులకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొవిడ్ నియంత్రణపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న వెంటిలేటర్ల పనితీరును పరిశీలిం చాలని, కరోనా బాధితుల చికిత్సకు అవసరమయ్యే ఆక్సిజన్ కన్సన్ట్రేటర్స్‌లను తక్షణమే ఉపయోగంలోకి తేవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాడుకలో లేని వివిధ ఆసుపత్రుల్లో ఉన్న పీఎస్‌ఏ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్దరించాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని కొవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్‌చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న కరోనా వార్డుల్లో అవసరమైన యంత్రాలను, డ్రగ్స్‌ను, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్‌లను సమకూర్చు కోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆర్‌టీపీసీఆర్ ల్యాబ్స్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో 34, ప్రైవేటు ఆసుపత్రుల్లో 84 అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు 16500 మందికి ఆర్‌టీపీసీఆర్ ద్వారా టెస్ట్ శాంపిల్స్ సేకరించే సామర్థ్యం కలిగి ఉన్నట్టు మంత్రి తెలిపారు. గత రెండు వారాలుగా వివిధ హాస్పిటల్స్ ద్వారా ఏర్పాటు చేసిన వార్డుల్లో 6344 శాంపిల్స్‌ను కలెక్ట్ చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. డిసెంబర్ నెలా ముగిసేనాటికి 4000 మందికి టెస్ట్‌లు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొవిడ్-19పై ప్రతిరోజు మీడియాకు బులెటిన్ విడుదల చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, సత్యం తదితరులు

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన కులగణన తక్షణమే చేపట్టాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎం.పి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం, నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కులాల వారీగా లెక్కలు తీయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.


ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల జరగనున్న నేపథ్యంలో కులాల వారీగా లెక్కలు తీసి 22 శాతం ఉన్న బిసి రిజర్వేషనల్లను 42 శాతానికి పెంచాలన్నారు. గతంలో సుప్రీంకోర్టు, హై కోర్టులు కూడా కులాల వారీగా లెక్కలు ఉంటే రిజర్వేషన్లు పెంచుకోవచ్చునని చెప్పిందన్నారు. అయితే కులగణన వలన సమాజంలో విభజన జరుగుతుందని కేంద్రమంత్రి గబ్కరీ మహా రాష్ట్రలో ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నా మన్నారు. బిసి కులాల మధ్య వ్యత్యాసాలు తొల గించడానికి గ్రూపులుగా వర్గీకరించడానికి కులాల వారి జనాభా లెక్కలు ఉపయోగ పడుతాయని కృష్ణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, సుధా కర్, కోట్ల శ్రీనివాస్, మధుసూధన్, రామకృష్ణ, పృథ్వీగౌడ్, బలరామ్, కమలాకర్, కోటేశ్వరీ, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం.. అమోఘం.. భూలోక వైకుంఠం

## ఉత్తరద్వారం నుండి భక్తకోటికి దర్శనమిచ్చిన వైకుంఠ రాముడు

## కనులారా వీక్షించి తరించిన భక్త జనం

## వైకుంఠ రాముడిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు





ఉత్తరద్వారంలో దర్శనమిస్తున్న స్వామి వారు, తిరువీధి సేవలో దర్శనమిస్తున్న సీతారామలక్ష్మణులు

**భద్రాచలం, ప్రభాతవార్త :** బంగారు గరుఢ వాహనంపై శ్రీమన్నారాయణుడు, స్వర్ణగజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, పసిడి హనుమద్ వాహనంపై లక్ష్మణస్వామి భక్తుల జయ జయ ధ్వానాలతో మంగళ వాయిద్యాలతో శ్రీస్వామి వారి అంతరాలయం నుండి విహరిస్తూ శనివారం ఉదయం 5 గంటలకు వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం ద్వారా భక్తజనులకు దర్శనమిచ్చిన దృశ్యం భూలోక వైకుంఠాన్ని తలపించింది. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినంన, అతి ప్రధానమైన ఘట్టం ఉత్తరద్వార దర్శన మహోత్సవంగా వైభవోపేతంగా జరిగింది. వేకువజామున భద్రాద్రి రాముడు సీతా, లక్ష్మణ సమేతుడై ఉత్తరద్వారంలో దర్శనమిచ్చారు. ఈ ఘట్టానికి మిథిలా స్టేడియం ఎదురుగా ఉన్న ఉత్తరద్వారం వేదికైంది. ముందుగా గరుఢ వాహనంపై శ్రీరామచంద్రుడు, గజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, హనుమత్‌వాహనంపై లక్ష్మణ స్వామి వారలు ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవం భూలోకంలో వైకుంఠాన్ని తలపించింది. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదఘోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరిని కనువిందు చేశాయి. తెల్లవారుజామున 4.30 నిమిషాల నుండి శ్రీవైకుంఠ ఏకాదశి వైభవము (ప్రవచనము)ను అర్చకస్వాములు నిర్వహిస్తుండగా భక్తులందరూ భక్తి పారవశ్యంతో శ్రీస్వామి వారి దర్శనభాగ్యం కోసం ఎదురుచూస్తుండగా సరిగ్గా 5 గంటలకు వివిధ మంగళవాద్య - ఘంటా- వేద ఘోషా నడుమ వైకుంఠ ద్వారం తెరుచుకుంది. వైకుంఠ ద్వారం నుండి భద్రాద్రి రాముడు వైకుంఠ రాముడై భక్తులను ఆశీర్వదించారు. దీంతో భక్తులను తన్మయత్వంతో పులకరించిపోయారు. ఉదయం 5 గంటల నుండి 5 గంటల 11 నిమిషాల వరకు వినతాసుతవాహన కీర్తనతో నాదసర్వము, 5 గంటల 11 నిమిషాల నుండి 5 గంటల 20 నిమిషాల వరకు ఆరాధన, శ్రీరామ షడక్షరీ శతనామార్చనను అర్చకస్వాములు వైభవోపేతంగా జరిపారు. అదేవిధంగా 5.20 గంటల నుండి 5.30 గంటల వరకు చతుర్వేదముల విన్నపములు, 5.30 గంటల నుండి 5.40 గంటల వరకు ద్వార దర్శన ప్రాశస్త్యంను వివరించారు. అనంతరం 5.40 గంటల నుండి 6 గంటల వరకు గద్యత్రయము విన్నపము, తిరుప్పల్లాండు మంగళాశాసనమ్, 108 వత్తులతో హారతులు ఇచ్చారు. భక్త రామదాసు కాలం నుండి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. 6 గంటల నుండి 'అదుగో ! కోదండపాణి' కీర్తనతో వైకుంఠద్వాం నుండి శ్రీస్వామి వారి ఉత్థాపన అనంతరం తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందాకమ్మవారు, హనుమద్ వాహనంపై లక్ష్మణస్వామి, గజ వాహనంపై సీతమ్మవారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్ర మూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమంత్రోచ్చారణల మధ్య శోభయమానంగా సాగింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వేదికపై శ్రీస్వామి వారికి జరుగుతున్న పూజా కైంకర్యాలను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ డా.ప్రియాంక ఆల అన్ని ఏర్పాట్లు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ డా.వినీత్ పర్యవేక్షించారు. వేడుకలకు ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని భట్టివిక్రమార్క, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్‌రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, ఖమ్మం కలెక్టర్ వీ.పీ.గౌతం దంపతులు, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ దంపతులు, అదనపు కలెక్టర్‌లు డా.రాంబాబు, మధుసూదన్‌రాజు, ఏఎస్పీ పంకజ్ పరితోష్ ఉత్తరద్వార ఘటాన్ని తిలకించారు. భక్తులందరికి లడ్డూ, పులిహోర తదితర ప్రసాదాలు అందేలా దేవస్థాన అధికారులు పలు కూడళ్లల్లోని ప్రసాద కౌంటర్‌లను పర్యవేక్షిం చారు. అదేవిధంగా శనివారం సాయంత్రం నుండి శ్రీస్వామి వారికి నిర్వహించే రాపత్తు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.

# రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణస్థలాన్ని పరిశీలించిన న్యాయమూర్తులు, మంత్రులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ మండలంలో హైకోర్టు భవన నిర్మాణానికి కేటాయించిన 100 ఎకరాల స్థలాన్ని హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ అభినంద్ కుమార్ శావలి, జస్టిస్ టి.వినోద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయసేనారెడ్డితో కలిసి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారంనాడు పరిశీలించారు. గత ప్రభుత్వం సత్వర న్యాయం అందించడానికి కావాల్సిన మౌలిక వసుతల కల్పనలో పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని,దీని వల్ల ప్రజలకు తీరని ఇబ్బందులు కలిగాయని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అందాల్సిన న్యాయ సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా హైకోర్టు భవనం నిర్మిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరిలో హైకోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. నూతన భవనం... కక్షిదారులకు,న్యాయమూర్తులకు, న్యాయవాదుల అవసరాలకు అనుగుణంగా ఉండేలా, అన్ని సౌకర్యాలతో హైకోర్టు నూతన భవన నిర్మాణం చేపడతామని వివరించారు.

# వరంగల్లు జిల్లాలో కరోనా కలకలం

## ఎంజిఎంలో రెండు కేసులు

## ఆస్పత్రుల్లో అందుబాటులో బెడ్లు, వెంటిలేటర్లు

## అప్రత్తమైన వైద్య ఆరోగ్య శాఖ

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** దేశాన్ని గడగడలాడిస్తున్న కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 వరంగల్‌లోకి ప్రవేశించింది. జిల్లా రెండు కరోనా కేసులు నమోదైయయ్యాయని స్వయంగా ఎంజీఎం సూపరింటెండెంట్ వి.చంద్రశేఖర్ శుక్రవారం విలేకరులో సమావేశం లో తెలపడంలో ఒక్క సారి జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. భూపాలపల్లికి చెందిన ఇద్దరికి పాజిటివ్ వచ్చినట్టు ఆయన వెల్లడించారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అలర్ట్ అయింది. ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా వేరియంట్ వల్ల పెద్దగా ప్రాణహాని జరిగే అవకాశం లేదని వారు సూచిస్తున్నారు.

**వాతావరణ మార్పులే కారణం..**

దేశవ్యాప్తంగా వాతావరణంలో వచ్చిన మార్పుల కారణాంగా ఈ వైరస్ వ్యాప్తికి అనుకూలంగా మరిందని వైద్య శాఖ అధికారులు తెలుపుతు న్నారు. అలాగే పండుగల సీజన్‌తో పాటు చలి కాలం నేపథ్యంలో వైరస్ వ్యాప్తికి అనుకూలంగా ఉందని అంటున్నారు. కేరళలోనూ కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు. తప్పని సరిగా మస్కులు ధరించి కొవడ్ మార్గదర్శకులు పాటించాలని పేర్కొన్నారు. జిల్లాలో కరోనా విస్తరిస్తున్న క్రమంలో ఇప్పటికే విద్యాశాఖ అప్రమత్తమైంది. చాలా పాఠశాలల్లో తగు జాగ్రతలు పాటిస్తున్నారు, విద్యార్థులు మాస్కులు మస్టుగా పాటించాలని ఆదేశించారు.

**ఎంజిఎం అన్ని ఏర్పాట్లు..**

కరోనా సోకిన వ్యక్తులకు అవసరమైన వైద్యసేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. ఎంజీఎంలో ప్రస్తుతం 50 పడకలతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు 70 వెంటిలేటర్లు,10వేల సర్జికల్ మాస్కులు,5వేల ఎన్5 మాస్కులు, శానిటైజర్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంజీఎంలో ర్యాపిడ్ టెస్టులు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా వేరియంట్‌తో పెద్దగా ప్రాణహానీ జరిగే అవకాశంలో లేదన్నారు, వాతవరణ మార్పుల మూలంగా వచ్చే జలుబుతో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తప్పనిసరిగా మాస్కులు, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్‌చే అన్నదాన కార్యక్రమం

## కంప్యూటర్లు, స్పోర్ట్స్ తదిరాలను అందించిన ప్రెసిడెంట్ రష్మి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సమాజంలో తక్కువ ప్రాధాన్యత కలిగిన వారిజీవితంలో మార్పు తీసుకు వచ్చేందుకు ఎస్‌బిఐ హైదరాబాద్ లేడీస్ క్లబ్ పలు దాతృత్వ కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని దేవరకొండబస్తీకి చెందిన ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రాష్మి సిన్హా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం మూడు పర్సనల్ కంప్యూటర్లు, ఉచిత నీటి సరఫరా కోసం సబ్‌మెర్సిబుల్ పంప్ సెట్, స్పోర్ట్స్ మెటీస్, షూస్, సాక్స్, స్టేషనరీ వస్తువులను అందచేశారు. ఈ నేపథ్యంలో రాష్మి సిన్హా మాట్లాడుతూ ఈ యువ విద్యార్థులేమన దేశ భవిష్యత్ అన్నారు. విద్యార్థులు తమ




నైపుణ్యాలను, విజ్ఞానాన్ని మెరుగుపరచుకునేందుకు కంప్యూటర్ సౌకర్యాలను ఉత్తమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఫ్రీ ట్యూటోరియల్స్ కోసం కంప్యూటర్లను ఉపయోగించినట్లయితే వారికి మరింత చురుకుగా పాల్గొనేందుకు సహాయ పడుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని తీసుకురావాలనే లక్ష్యంతో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ షటిల్ రాకెట్లు, షటిల్ కాక్స్ వంటి క్రీడా సామాగ్రిని అందిస్తున్నట్లు చెప్పారు. కాగా పరిశుభ్రత, నీటి సంరక్షణ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. మనతో పాటు, మన చుట్టు పక్కల ఉన్నవారు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంతోషకరమైన సమాజాన్ని నిర్మించగలమని వెల్లడించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ చర్యలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి కిషోర్ ఎస్‌బిఐ లేడీస్ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయానికి కొత్త మెట్రో మార్గాల అన్వేషణ

## దగ్గరిదారితోపాటు ఆదాయం లభించే మార్గంపై మెట్రోరైల్ అధికారుల దృష్టి

## పరిశీలనలో ఎల్‌బినగర్, ఫలక్‌నుమా, ఆరాంఘర్, గగన్‌పహాడ్, శంషాబాద్ రూట్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** శంషాబాద్ విమానాశ్రయానికి నూతన మెట్రో రైల్ మార్గం నిర్మాణం విషయంలో కొత్త రూట్‌లను పరిశీలించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో మూడు మార్గాలపై మెట్రో రైల్ అధికారులు దృష్టి సారించారు. విమానాశ్రయానికి నిర్మించే మెట్రో రైల్ మార్గం దూరం తక్కువగా వుండడం తో పాటు ఆర్థికంగా ఏమేరకు గిట్టుబాటు అవుతుందనే దానిపైనా మెట్రో రైల్ అధికారులు పరిశీలించ సాగారు. మెట్రో రైల్ అధికారులు ఇప్పటి వరకు అనుకున్న కొత్త రూట్‌లలో మొదటిది ఎల్‌బి నగర్ నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా చాంద్రాయణగుట్ట చౌరస్తా అటు నుంచి బార్కాస్, పహాడిషరీఫ్, మామిడిపల్లి మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు ఏర్పాటు చేయడం. రెండవది ఎంజిబిఎస్ నుంచి పాతబస్తీలోని పలు ప్రాంతాల నుంచి ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవుపల్లి, జల్‌పల్లి ,మామిడిపల్లి మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు ఏర్పాటు చేయడం. అయితే ఈ రెండు మార్గాలలో కొన్ని ప్రాంతాల వరకే బస్తీలు వుండగా ఆ తరువాత పెద్ద గా కాలనీలు లేకపోవడంతో ఆర్థికంగా గిట్టుబాటు కాదని మెట్రో రైల్ అధికారులు గతంలోనే నిర్ణయానికి వచ్చారు. ఇక మూడవది నాగోల్ నుంచి ఎల్‌బి నగర్ మీదుగా ఇన్నర్ రింగు రోడ్డుపై గల చాంద్రాయణగుట్ట నుంచి ఆరాంఘర్ చౌరస్తా అక్కడి నుంచి బెంగళూరు జాతీయ రహదారి మీదుగా గగన్‌పహాడ్, సాతంరాయిల నుంచి శం షాబాద్ విమానాశ్రయం వరకు ఏర్పాటు చేయడం. మొదటి రెండు మార్గాలతో పోలిస్తే మూడవ మార్గంపై రహదారి పొడవునా వందల సంఖ్యలో బస్తీలు, కాలనీలతో పాటు 24 గంటల పాటు జనసంచారం వుండే చౌరస్తాలు వుండడంతో ఆర్థికంగా బాగా లాభదాయకంగా వుంటుందని మెట్రో అధికారులు అంచనాకు వచ్చారు. ఈ మూడు మార్గాలపై మెట్రో అధికారులు క్షేత్ర స్థాయిలో కసరత్తులు మొదలుపెట్టారు. దీనిపై సిఎం పేషీకి త్వరలో ఒక నివేదిక ఇచ్చి మూడింటిలో ఒకదానిని ఖరారు చేయాలని కోరనున్నారు.

దశాబ్దంన్నర క్రితం ఏర్పాటై పదేళ్ల క్రితమే అంతర్జాతీయ విమానాశ్రయంగా గుర్తింపు పొందిన శంషాబాద్ రాజీవ్‌గాంధీ విమానాశ్రయం వరకు మెట్రో రైల్, ఎంఎంటి ఎస్ రైలు ఏర్పాటు దశాబ్దకాలంగా కలగానే మిగిలింది. మొదట ఎంఎంటిఎస్ రైలు ఏర్పాటుకు పరిస్థితులు అనుకూలంగా లేకున్నా మూడేళ్ల క్రితం అన్నీ కుదిరినా కూ డా ఇది ఏర్పాటు కాలేదు. దీనికి రైల్వే, విమానాశ్రయ అధికారుల సమిష్టి వైఫల్యంగా చెప్పాలి. ఒకవేళ ఎంఎంటిఎస్ రైలు ఏర్పాటై వుంటే శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోని అనేక ప్రాంతాలకు అరగంట నుంచి గంట వ్యవధిలోనే చేరుకునే వీలుండేది. ఇదే సమయంలో ఈ మార్గంలోని రహదారులపై ట్రాఫిక్ రద్దీ బాగా తగ్గే వీలుండేది. ఇక రెండవదైన మెట్రో రైల్ పథకం ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కు అన్నట్లుగా సాగుతోంది. నగరంలో మెట్రో రైల్ ప్రారంభమై పదేళ్లు కావస్తున్నా శంషాబాద్‌కు మెట్రో రైల్ ఏర్పాటు కాకపోవడం ఒక వింత అయితే ఇది ఏ మార్గంలో నిర్మించాలనే దానిపై ఇప్పటి వరకు సర్కారు ఒక నిర్ణయానికి రాలేక పోవడం మరో వింతగా చెప్పాలి. వాస్తవానికి శంషా బాద్ విమా నాశ్రయానికి ఇప్పటి వరకు రోడ్డు మార్గమే ప్రయాణీకులకు శర ణ్యంగా మారింది. ఇందులో మొ దటిది ఓఆర్ఆర్, రెండవది బెంగళూరు జాతీయ రహదారి మార్గం. మెట్రో రైల్ ఎలా ఏర్పాటు చేయాలనే దానిపై గతంలో వున్న బిఆర్ఎస్ సర్కారు ఒక నిర్ణయానికి రాలేక చివరకు ఓఆర్ఆర్ మీదుగా ఏర్పాటుకు సంకల్పించింది. ఇప్పుడు కొత్త సర్కారు దీనిని రద్దు చేసి మరో మార్గంలో తక్కువ దూరంతో పాటు తక్కువ వ్యయంతో నిర్మించేలా చూడాలని మెట్రో రైల్ అధికారులను కోరింది. సర్కారు ఆదేశానుసారం రంగంలో దిగిన మెట్రో రైల్ అధికారులు గతంలో నిర్ణయించిన రెండు మార్గాలతో పాటు ఆదాయం బాగా వచ్చే మూడవ మార్గంపై దృష్టి సారించారు. గతంలో ఎంపిక చేసిన రెండు మార్గాలు రాజకీయ ప్రయోజనాల వరకు అయితే పరవాలేదు కానీ ఆర్థికంగా గిట్టుబాటు కావని మెట్రో రైల్ అధికారులు భావిస్తున్నారు. మూడవ మార్గంగా నాగోల్ నుంచి ఎల్‌బి నగర్ మీదుగా ఇన్నర్ రింగు రోడ్డుపై గల చాంద్రాయణ గుట్ట నుంచి ఆరాంఘర్ చౌరస్తా, అక్కడి నుంచి బెంగళూరు జాతీయ రహదారి మీదుగా గగన్‌పహాడ్, సాతంరాయిల నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు ఏర్పాటు చేయడం. మొదటి రెండు మార్గాలతో పోలిస్తే ఇది కొంతదూరం ఎక్కువే అయినా ఆర్థికంగా లాభాదాయకంగా వుంటుందని అధికారులు



అంచనా వేస్తున్నారు. ఈ మా ర్గం మొత్తం 35 కిలోమీటర్ల దూరం వరకు వుంటుందని అంచనా. ఇదే సమయంలో ఈ మార్గం పొడవునా అనేక బస్తీలు, కాలనీలు వుండడంతో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుండే వీలుంటుందని మెట్రో రైల్ అధికారులు భావిస్తున్నారు. మొదటి రెండు మార్గాలలో భూసేకరణ ఎక్కువగా వుండగా మూడవ మార్గంలో భూ సేకరణ అవసరం పెద్దగా వుండక పోవచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే సర్కారు ఆదేశానుసారం మెట్రో రైల్ అధికారులు మూడు మార్గాలలో మెట్రో రైల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయసాగారు. ఏ మార్గంలో ఎంత ఖర్చు అవు తుందనే దానిపైనా కసర త్తులు చేయసాగారు. ఈ మూడు మార్గాలలో సర్కారు దేనిని ఒకే చెబుతుందో...? చూడాల్సి వుంది. ఈ మూడిం టింటో దేనిని ఒకే చేసినా వెంటనే పనులు మొదలు పెట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయగలి గితేనే నిర్మాణ వ్యయం అనుకున్నంతగానే వుం టుందని, లేకుంటే వ్యయం భారీగా పెరిగిపో తుందని అధికారులు చెబుతున్నారు.

# రాష్ట్రంలో పారదర్శక పాలన అందించే దిశగా అడుగులు

## ప్రజా పాలనపై దిశానిర్దేశం చేయనున్న సిఎం రేవంత్

## నేడు కలెక్టర్లు,ఎస్పీలతో సచివాలయంలో విస్తృత భేటీ

## ధరణి సమస్యలు జిల్లాల్లోనే పరిష్కరించేలా చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** గత ప్రభుత్వానికి పూర్తిగా భిన్నంగా కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాల నను పరుగెత్తిస్తున్నారు. అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించడం, మంత్రివర్గ సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయడం అన్నీ కూడా చకచకా జరిగిపోతున్నాయి. సిఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ లోపాలను అరికట్టడంతో పాటు తమ ప్రభుత్వం ప్రకటించిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు,పాలనా యంత్రాంగాన్ని గ్రామ స్థాయికి తీసుకుని పోయే 'ప్రజా పాలన' కార్యక్రమాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేయనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తున్న రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రతి మంగళ,శుక్ర వారాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ ప్రజావాణి జిల్లా, డివిజన్, మండల,గ్రామ స్థాయిలో మరింత పకడ్బందీగా నిర్వహించడానికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఈ కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ ప్రకటించనున్నారు. దీనితో పాటు ఆర్థిక సాధికారిత కల్పించడం ద్వారా సామాజిక న్యాయం కల్పించేందుకు ప్రకటించిన ఆరు హామీల అమలుపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నారు. నిరుపేదలు, అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ ఫలాలు దక్కేలా పాలనా యంత్రాంగాన్ని గ్రామ స్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రభుత్వ పనితీరును మరింత మెరుగుపర్చడం, జవాబుదారిగా ఉండేందుకు ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లను కూడా ఆహ్వానించారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు (సెలవు రోజులు మినహాయించి మొత్తం 8 పనిదినాలు) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు,తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తారు. అన్ని గ్రామ పంచాయితీలు, మున్సిపల్ వార్డులలో రోజుకు రెండు చొప్పున అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తాయి. ఈ ప్రజా పాలన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్, కార్పొరేటర్, కౌన్సిలర్లను ఆహ్వానించడంతో పాటు సంబంధిత ప్రజాప్రతినిధులందరూ విధిగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటారు. ఈ గ్రామ సభల్లో వచ్చిన ప్రతీ దరఖాస్తును ప్రత్యేకంగా పరిశీలించడానికి ఒక్కోదానికి ఒక్కొక్క ప్రత్యేకమైన నెంబర్ ఇవ్వడంతో పాటు వాటిని కంప్యూటరైజ్ చేస్తారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే కలెక్టర్లు,ఎస్పీల సమావేశంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు,వివిధ శాఖల కార్యదర్శులు,సంబంధిత అదధికారులు పాల్గొంటారు. ప్రజా దర్బార్‌లో జిల్లాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు వచ్చి తమ సమస్యలు చెప్పుకోడంతో పాటు పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నారు. ఈ వినతుల్లో ధరణి సమస్యలే ఎక్కువగా రావడంతో వాటిని పరిష్కరించేందుకు జిల్లాల్లోనే కలెక్టరేట్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. ధరణి సమస్యలు కాకుండా ఇతరత్రా సమస్యలపై ప్రజా ధర్బార్‌లో వినతులను స్వీకరించాలని యోచన చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం సచివాలయంలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఈ మేరకు దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది.

# నేడు బిఆర్ఎస్ 'స్వేద పత్రం' విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** తొమ్మిదిన్నరేళ్ల పాలనపై బిఆర్ఎస్ పార్టీ విడుదల చేస్తామన్న 'స్వేద పత్రం' వాయిదా పడింది. శనివారం కాకుండా ఆదివారం విడుదల చేస్తామని ప్రకటించింది. తమ పాలలోని రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని తెలంగాణ భవన్ వేదికగా శనివారం ఉదయం 11 గంటలకు పీపీటీ ద్వారా ప్రజలకు వివరిస్తామని శుక్రవారంనాడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన నేపథ్యంలో కౌంటర్‌గా బిఆర్ఎస్ స్వేద పత్రం విడుదలకు సిద్ధమైంది.

తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించమని, ఇన్నాళ్లు తెలంగాణలో అప్పులు కాదు ఆస్తులు సృష్టించామని అన్ని వివరాలు స్వేదపత్రం ద్వారా ప్రజల ముందు ఉంచుతామని ప్రకటించారు.

# పివికి భారతరత్న ఇచ్చి గౌరవించాలి

## మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** తెలుగు వారికి, తెలంగాణ రాష్ట్రానికి, భారత దేశానికి వన్నె తెచ్చిన నేత పీవీ నర్సింహా రావు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు పేర్కొన్నారు. శనివారం ఆయన సహచర ఎమ్మెల్యేలతో కలిసి పీవీ ఘాట్‌కు వెళ్లి పివీ నర్సింహారావుకు నివాళులు అర్పించారు.



శనివారం సహచర ఎమ్మెల్యేలతో కలిసి పివి ఘాట్‌కు వెళ్లి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్

అనాటి ప్రధానిగా మన్మోహన్‌సింగ్‌తో కలిసి అప్పట్లో కూరుకుపోయిన భారతాన్ని గాడిన పెట్టి తన వంతుగా దేశానికి సేవలు చేశారన్నారు. ఆయన ఆదర్శాలకు అనుగుణంగా పనిచేయాలని, ఢిల్లీలో పీవీ ఘాట్ నిర్మించాలని సూచించారు. పీవీకి భారత రత్న ఇచ్చి గౌరవించాలని కేంద్రాన్నికోరారు. పీవికి కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏదైతే డిమాండ్ చేశామో ఇప్పుడు కూడా అదే అడుగుతున్నామని, పీవీ నర్సింహారావుకు భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా గౌరవప్రదమైన సముచిత స్థానం కల్పించాలన్నారు.

# పెట్రోల్‌పోసి హత్యాయత్నం

## నిందితునికి పదేళ్ల జైలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 23, ప్రభాతవార్త:** పూలు అమ్ముకుని జీవిస్తున్న ఒకరిపై పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిపై చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన హత్య కేసులో నాంపల్లి రెండవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి జస్టిస్ వినోద్‌కుమార్ పది సంవత్స రాల కఠిన కారాగార జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారు.

బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసులు నమోదు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరిచి పై విధంగా న్యాయస్థానం తీర్పునిచ్చింది. శుక్రవారం ఇరువురి వాదనలు విన్న న్యాయ స్థానంపై సాయిపై 10 సంవత్సరాల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. ఒక వేళ రూ.2వేల జరిమానా కట్టని పక్షంలో మరో రెండు సంవత్సరాలు సాధారణ జైలు శిక్ష విధించింది

# నీటిపారుదల సెక్రెటరీ అధికారిపై కొనసాగుతున్న అనిశ్చితి

## స్మితాసబర్వాల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారా! లేదా?



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నీళ్లు, నిధులు, నియామకాలు అనే సైదాంతిక పునాదిపై ఏర్పాటైన తెలంగాణలో నీటి పారుదలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పోస్టుపై అనిశ్చితి నెలకొంది. తెలంగాణ నీటిపారుదలశాఖ సెక్రటరీ అధికారి స్మితాసబర్‌వాల్ ఇంతకు బాధ్యతలు నిర్వహిస్తున్నట్టా? నిర్వహించడంలేదా అనే సందిగ్ధంలో ఉంది. నీటి పారుదలశాఖ సెక్రటరీ రజత్‌కుమార్ నవంబర్ 30న పదవి విరమణ పొందిన తరువాత స్మితాసబర్వాల్‌కు నీటిపాదరుదలశాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారిపోవడం తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. నీటిపారుదలశాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. నీటిపారుదల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహించే కార్యదర్శి స్మితాసభర్వాల్ మాత్రం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించే రోజు మాత్రమే హాజరైనారు, మంత్రితోఫైల్‌పై సంతకం మాత్రం ఇఎన్‌సి మురళీధర్ చేయించారు. తదనంతరం నీటిపారుదల బాధ్యతలపై ఆమె అంతగా ఆసక్తి చూపడంలేదు .గత ఇరువై ఐదు రోజులుగా పూర్తి స్థాయి కార్యదర్శిగా ఎవ్వరిని రాష్ట్రప్రభుత్వం నియ మించలేదు. తెలంగాణకు నీటి పారుదలశాఖ అత్యంత కీలకమైనశాఖ. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సరిహద్దును విడగొడుతూ కృష్ణానది పారుతూ వుండటంతో దానిపై నిర్మించిన ప్రాజెక్టులు నిత్యం వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. నాగార్జునసాగర్‌పై ఇరు రాష్ట్రాల పోలీసులు వీరాంగం సృష్టించిన ఘటనలు వున్నాయి. నవంబర్ 30 ఆంధ్రప్రదేశ్ పోలీసులు నాగార్జునసాగర్‌పై దూసుకొచ్చి సగం డ్యామ్‌ను ఆక్రమించారు. మరోవైపు మేడిగడ్డ బ్యారేజి కుంగి పోగా ఎల్ అండ్ టి సంస్థ మాకు కుంగుబాటుకు సంబంధంలేదని ఖరాఖండిగా తప్పించుకుంటున్న ఈ సమయంలో ప్రభుత్వ కార్యదర్శి అంటి ముట్టనట్లు వుండటం పరిపాలపరంగా ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామా వంటి మెగా ప్రాజెక్టుపేరుతో బడ్జెట్ వెలుపల రుణాలు తీసుకొని గత ప్రభుత్వం రాష్ట్రపరిస్థితిని డోలాయా మనాంలోకి నెట్టివేసింది. 17 స్పెషల్ పర్పస్ వెహికిల్ సృష్టించి1,85,029 కోట్ల రుణాలు తీసుకొచ్చి ఇందులో భారీగా ఖర్చుచేశారు. తెలంగాణలో గోదావరి, కృష్ణానది వాటి ఉపనదులపై అనేక భారీ, మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులు వున్నాయి.ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు, కాకతీయుల కాలం నుంచి వస్తున్నగొలుసు కట్టు చెరువులతో నీటిపారుదలశాఖ అత్యంత కీలకమైనది. క్షేత్రస్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించే కాలువలు వాటిని కాపాడేందుకు లష్కర్‌లు అనే యంత్రాంగంతోపాటు జెఇలు,ఏఇలు, డిప్యూటీ ఇఇలు, ఎస్ఇలు,సిఇలు ఇలా సాంకేతిక నిపుణలు ఇన్‌సిల వరకు వుంటారు. మరోవైపు పరిపాలన పరమైన బాధ్యతలు నిర్వహించే మినిస్టీరియల్ స్టాఫ్‌తో అతి పెద్ద నీటిపారుదల శాఖ వ్యవస్థ వుంటుంది. సాంకేతిక అంశాలు ఇంజనీర్లు చూసుకున్నా పరిపాలనపరమైన అంశాలు రాష్ట్రప్రభుత్వం తరుపున ముఖ్యకార్యదర్శి పర్యవేక్షణ చేస్తారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు తో చర్చలు జరుపాల్సిన కీలక సమయంలో ఉన్నాం. మరోవైపు రానున్న ఆర్థిక సంవత్సరం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడానికి కొత్త ప్రభుత్వంకు చేయూత నివ్వడానికి కూడా సీనియర్ ఐఎఎస్ అధికారి పాత్ర కూడా అత్యవసరంగా వున్న ప్రత్యేక పరిస్థితిలో కూడా సెక్రటరీ ఆశాఖ వ్యవహారాలను ఉదాసీనంగా తీసుకొంటున్నారు. చాలా ఫైళ్ళు ఇఎన్‌సి స్థాయి లోనే ఆగిపోతున్నాయి. సెక్రటరీగా ఒకటి, రెండు ఫైళ్ళు మాత్రమే ఇప్పటి వరకు ఆమె సంతకాలు చేశారని నీటిపారుదలశాఖ అధికారులు చర్చించు కుంటున్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజిల నాసిరకం పనులపై సమీక్ష జరిగినపుడు జల సౌధకు ఆమె హాజరుకాలేదు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇన్‌ఎసితో సమీక్షలు చేశారు. అనంతరం అదే రోజు సాయంత్రం నీటిపారదులశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నిర్వహించిన నీటిపారుదల శాఖ సమీక్షా సమావేశాలకు ఆమె హాజరుకావడంలేదు.

### లోక్‌సభ ఎన్నికలే ప్రాధాన్యతాంశంగా

# జనవరి తొలి వారంలో టిపిసిసి విస్తృత కార్యవర్గ సమావేశం

**హైదరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జనవరి మొదటి వారంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ విస్తృత కార్యవర్గ సమావేశం జరగ నుంది. ఇండియా కూటమికి నాయకత్వం మహిస్తున్న కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు పొందేందుకు కార్యాచరణ రూపొందించడం క్షేత్రస్థాయిలో కార్యర్తల నుంచి జిల్లా స్థాయి నాయకులను కార్యోణుములు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరగుబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావర్ణం వుండటంతో 17 లోక్‌సభ స్థానాలలో 16 సీట్లు ఎలాగైనా కైవసం చేసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు దృష్ఠిని పెట్టారు. ఇప్పటికే వారం రోజుల క్రితం టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరిగింది. ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటి అంశాలపై చర్చలు కూడా చేశారు. మరోవైపు లోక్‌సభ నియోజకవర్గ ఇంచార్జీలను కూడా నియించారు. లోక్‌సభ నియోజకవర్గాలకు మంత్రులను, ఒక ఎమ్మెల్సీ, ఒక ఎమ్మెల్యేను కూడా ఇంచార్జీలుగా నియమించారు. జనవరి మొదటి వారంలో ఇందిరాభవన్‌లో జరనున్న విస్తృతస్థాయి సమావేశంలో పిఎసి సభ్యులు, డిసిసి అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్య క్షులు, ప్రధానకార్యదర్శులు పాల్గొంటారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. అదే రోజు ప్రకాశం హాల్‌లో మండల,సమితిబ్లాక్ సంఘాలు అనుబంధ అసంఘాల అధ్యక్షుల సమావేశం జరుగుతుంది. ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ నూతన ఇన్‌చార్జ్ కూడా ఈ సమావేశంలో పాల్గొంటారని సమాచారం. సిఎం రేవంత్ అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం ఉన్న నేపథ్యంలో ఆదివారం జరగాల్సిన సమావేశం జనవరి మొదటి వారానికి వాయిదా పడినట్లు గాంధీభవన్ వర్గాలు శనివారం సాయంత్రం పేర్కొన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ఓవైపు టిపిసిసి సన్నాహాలు చేస్తుంటే మరోవైపు ఏఐసిసి కూడా తెలంగాణలో సన్నాహాలు చేస్తున్నది ఇప్పటికే ఏఐసిసి కూడా ఇంచార్జీలను లోక్‌సభ నియోజకవర్గాల వారిగా నియమించింది. మరోవైపు జాతీయ స్థాయిలో ఎన్నికల మేనిఫెస్టో కమిటిని కూడా ఏర్పాటు చేసింది.



# అత్తారింట్లో పండుగ సంబరాలు

క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు దేశవ్యాప్తంగా ముమ్మరం అవుతున్న సంగతి తెలిసిందే.. ఇదిలా ఉండగా, అమెరికా కోడలు అయిన ప్రముఖ నటి ప్రియాంక చోప్రా తన అత్తారింట క్రిస్మస్ సంబరాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి సంబం ధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ప్రియాంక చోప్రా, నిక్ జోనాస్ తన సన్నిహిత మిత్రులతో కలిసి హాలిడే డిన్నర్‌ను ఆస్వాదిస్తున్నారు. ఈ వారం అంతా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఎంతో సంతోషంగా గడిపారు. అంతేకాదు ఒక ఆకట్టుకునే స్నాప్ షాట్‌లో ప్రియాంక చోప్రా, భర్త నిక్ జోనాస్ ఒడిలో కూర్చున్న ఫొటో అభిమానులను ఆకట్టుకుంటోంది.






# 'కన్నప్ప' తొలి షెడ్యూల్ కంప్లీట్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టుగా రాబోతున్న చిత్రం కన్నప్ప.. జాతీయస్థాయిలో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. కన్నప్ప పోస్టర్‌తో ఆ అంచనాలు మరింతగా పెరిగాయి.. ఇది వరకు ఎన్నడూ చూడని ఓ దృశ్యకావ్యంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్నారు.. న్యూజిలాండ్‌లో 90 రోజుల పాటు నిర్విరామంగా సాగిన తొలి షెడ్యూల్ ముగిసిందని కన్నప్ప యూనిట్ తెలిపింది.. న్యూజిలాండ్‌న, థాయ్ లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన 600 మంది ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో ఈ తొలి షెడ్యూల్‌ను పూర్తిచేశామని మేకర్స్ తెలిపారు. న్యూజి లాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో తొలి షెడ్యూల్ కంప్లీట్ చేసిన యూనిట్ ఇపుడు ఇండియాకు తిరిగి రాబోతోంది.. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, ప్రభాస్ వంటి స్టార్ నటులు నటిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈచిత్రాన్ని దాదాపు 80శాతం న్యూజిలాండ్ లో షూట్ చేయనున్నారు. ఈసందర్భంగా మోహన్‌బాబు తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్ చేశారు. న్యూజిలాండ్ లో 600 మంది హాలీవుడ్, భారత్‌లోని అతిరథ మహారథులైన నటీనటులతో, థాయ్‌లాండ్, న్యూజిలాండ్ సాంకేతిక నిపుణులతో విష్ణు మంచు హీరోగా నిర్మిస్తున్న చిత్రం కన్నప్ప అని అన్నారు. 90 రోజుల మొదటి షెడ్యూల్ న్యూజిలాండ్ లోని అద్భుతమైన లొకేషన్స్‌లో ఆ పరమేశ్వరుడు, షిర్డీసాయినాథుని ఆశీస్సులతో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్వి జయంగా షూటింగ్ పూర్తిచేసుకుని భారతదేశానికి తిరిగివస్తున్నామని తెలిపారు. ఈచిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై విష్ణు మంచు నిర్మిస్తున్నారు.

**నందమూరి కళ్యాణ్‌రామ్ తాజా చిత్రం డెవిల్.. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్లు.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా రూపొందిస్తున్నారు. డిసెంబర్ 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

డెవిల్ విషయంలో సంగీతం,నేపథ్య సంగీతానికి ఈ స్థాయిలో స్పందన వస్తుందని అనుకోలేదు... అందరికీ నచ్చుతుందని అనుకున్నాం. కానీ ఈ రేంజ్‌లో ప్రశంసలు వస్తాయని అనుకోలేదు.. అందరూ ఫోన్లు చేసి ప్రశంసిస్తున్నారు. అర్జున్‌రెడ్డి తర్వాత నన్ను బ్యాగ్రౌండ్ స్పెషలిస్ట్ చేశారు.. కానీ నాకు పాటలకు సంగీతం ఇవ్వటమే తెలుసు. అదే నాకు ఇష్టం... నాకు ఇపుడు ఆర్ఆర్ మ్యూజిక్ ఇలా అన్నింట్లో ఆఫర్లు వస్తున్నాయి..



# సహజంగా ఉండాలనే అలా చేశాం..!

డెవిల్ వరకు చాలా విదేశీ సంప్రదాయ వాయిద్యాలు వాడాం.. నాచురల్‌గా ఉండాలనే అలా ప్రయత్నించాం... ఇపుడు అది అందరికీ నచ్చేసింది.. 1940 నేపథ్యం కాబట్టి బాగానే రీసెర్చ్ చేయాల్సి వచ్చింది.. యానిమల్ ఇప్పటి తరం మూవీ.. డెవిల్ కోసం నాటి కాలానికి వెళ్ళాల్సి వచ్చింది.. యానిమల్‌కు పనిచేసి డెవిల్ కోసం రావటంతో ముందు రెండు మూడు రోజులు అడ్జస్ట్ కాలేకపోయాను.. ఆ తర్వాత డెవిల్ ప్రపంచంలోకి వచ్చేశాను. ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్‌గారి నట విశ్వరూపాన్ని చూస్తారు.. బింబిసారాను మించేలా ఉంటుంది. సంయుక్తమీనన్ అద్భుతంగా నటించారు.. అభిషేక్ నామాగారు నన్ను చాలా నమ్మారు.. కాస్త లేట్ అయినా పర్లేదు నా కోసం వాళ్లు వెయిట్‌చేశారు... ఆయన తలచుకుంటే ఎవరితోనైనా మ్యూజిక్ చేయించుకునేవారు..కానీ ఆయన నా మీదున్న నమ్మకతో ఆగారు.. నాకు చాలా సపోర్ట్‌గా నిలిచారు.. ఈచిత్రానికి జాతీయస్థాయిలో అవార్డులు కూడ వస్తాయేమో.. డెవిల్ చిత్రానికి కెమెరామెన్ సౌందర రాజన్ ప్రాణం పెట్టారు. అద్భుతమైన విజువల్స్ అందించారు. వాటికి తగ్గట్టుగానే ఆర్ఆర్ ఉంటుంది..మేంఎంత చేసినా విజువల్స్ లేకపోతే ఆ ప్రభావం కన్పించదు..డెవిల్‌లైన్‌నుఅభిషేక్‌గారే చెప్పారు.. ముందునుంచి ఆయనే ఇన్వాల్వ్ అయ్యారు.. మ్యూజిక్ సిట్టింగ్స్ లోనూ ఆయనే ఉన్నారు. నిర్మాతగా ఆయన గురించి అందరికీ తెలుసు..ఇపుడు దర్శకుడిగా ఆయన టాలెంట్ అందరూ చూస్తారు.. సందీప్ వంగాతో ఎలా సింక్ అయ్యానో. అభిషేక్‌గారితోనూ అలాగే సింక్ అయ్యాను. ఆయనకు మ్యూజిక్ మీద చాలా పట్టుంది.

# యుకెలో అడ్వాన్స్ బుకింగ్స్ ...

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజా చిత్రం 'గుంటూరు కారం'... జనవరి 12న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుందనే సంగతి తెలిసిందే.. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో రమ్యకృష్ణ, జగపతిబాబు, ప్రకాష్‌రాజ్, సునీల్, బ్రహ్మానందం కీలకపాత్రల్లో నటిస్తున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి యుకె టికెట్ బుకింగ్స్ ఓపెన్‌చేయగా హాట్‌కేకుల్లో అమ్ముడ వుతున్నాయని మేకర్స్ సమాచారం.. మొదటి 24 గంటల్లో 1000కి పైగా టిక్కెట్లు అమ్ముడుపోవటం విశేషమే.. ఇప్పటికే 3,600కుపైగా టికెట్లు అమ్మకం జరిగి 2900 పౌండ్స్‌ను సొంతం చేసుకుంది.. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 12న ఈచిత్రం విడుదల కానుంది.



# 'గేమ్ ఛేంజర్' విశేషాలు

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, కియారా అద్వానీ హీరోయిన్‌గా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం గేమ్ ఛేంజర్... బిగ్గెస్ట్ పొలిటికల్ యాక్షన్‌డ్రామాగా రూపొందు తోంది.. ఈచిత్రంపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారం తెలిసింది... తాజాగా నిర్మాత దిల్‌రాజు ఈచిత్రం రిలీజ్ టైం గురించి ఓపెన్ అయ్యా రు. ఆయన మాటల ప్రకారం వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో రిలీజ్ కానుందని తెలుస్తోంది.. దీంతో ఈ మాసివ్ ప్రాజెక్టు అప్పటికి రాబోతుందని తెలుస్తోంది.. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.




# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' నుంచి సెకండ్ సింగిల్...

జాతీయ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్ తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌ఓలనే అత్యంత భారీ బడ్జెట్‌మూవీ... ఇప్పటికే విడుదలైన టీజర్ నేషనల్‌వైడ్‌గా ట్రెండ్ అయ్యింది.. ఫస్ట్‌సింగిల్ కిల్లర్ క్లిర్.. పాటకు మంచి స్పందన వచ్చింది.. శనివారం మేకర్స్ సెకండ్ సింగిల్ ' క్రీనీ డలే..' పాటను విడుదల చేశారు.. స్టార్ కంపోజర్ జివి ప్రకాష్ ఈపాటకోసం హార్ట్ టచింగ్ నెంబర్‌ను స్కోర్‌చేశారు. రాకేందుమౌళి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి.. జావేద్ ఆలీ ఆలపించారు... ధనుష్, ప్రియాకం అరుళ్‌మోహన్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. 1930-40 బ్యాక్‌డ్రాప్‌లో హ్యూజ్ బడ్జెట్‌తో ఈచిత్రం రూపొందుతోంది.. డాక్టర్ శివరాజ్‌కుమార్, సందీప్ కిషన్ నటిస్తునానరు. పీరియడ్ ఫిల్మ్‌లో ప్రియాకం అరుళ్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. టిజీ త్యాగ రాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి.శరవణన్ సాయి సిద్ధార్థ సహనిర్మాతలు.. ఈచిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.



# జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డులు

జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డుల పోస్టర్ లాంచ్‌ను తెలం గాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు.. అనంతరం మంత్రి మాట్లాడారు.. సౌత్‌ఇండియన్ స్థాయిలో చేస్తున్న జోష్ నంది అవార్డుల కార్యక్రమానికి తమ ప్రభుత్వం తరపున విధాలుగా అండగా ఉంటామన్నారు... దక్షిణాదిలో ఉన్న అన్నిరంగాలను కలపుపుకుని ఇంతటి మహతనతర కార్యక్రమం చేస్తున్న చైర్మన్ సంజోష్ తగరంకు శుభాకాంక్షలు అని తెలిపారు. సంజోష్ మాట్లాడుతూ, అవార్డుల ప్రదానం జనవరి 26న హైదరాబాద్‌లో జరుగుతుందని తెలిపారు.




షారూక్‌ఖాన్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమారి హిరాని కలయికలో రూపొందిన భారీ చిత్రం డంకీ... క్రిస్మస్ కానుకగా ఈచిత్రం డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తు విడుదలైన సంగతి తెలి సిందే.. తొలి ఆట నుంచి పాజి టివ్ టాక్‌తో ప్రేక్షకుల హృద యాలను డంకీ చిత్రం గెలుచు కుంది.. ఎలాంటి యాక్షన్ సన్నివేశాలు లేకుండా ఫీల్‌గుడ్ ఎంటర్ టైనింగ్‌గా, ఎమోష నల్ కంటెంట్‌తో రూపొందింది.. ఈచిత్రం తొలిరోజు కంటే శుక్ర,శనివారాల్లో అత్యద్భు తమైన స్పందన రాబట్టుకుం టుందని మేకర్స్ తెలిపారు. ఈ రెండు రోజుల్లో సినిమాకు 40 నుంచి 50శాతం బుకింగ్స్ పెరగటమే అని అన్నారు.. అందుకు కారణం స్ట్రాంగ్ మౌత్‌టాక్, ఫీల్‌గుడ్ కంటెంట్‌కారణంగా ఈ హాలిడే సీజన్‌లో ప్రేక్షకులందరూ తమ కుటుంబాలతో కలిసి చూడటానికి డంకీనే మొదటి చాయిస్‌గా ఎంపిక చేసు కుంటున్నారని మేకర్స్ తెలిపారు.

# హాలిడే సీజన్‌లో ఫస్ట్‌చాయిస్‌గా...



# 'రోటి కపడా రొమాన్స్'

యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ సంస్థ లక్కీ మీడియా అధినేత బెక్కం వేణుగోనపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్.. హర్ష నర్రా, సందీప్ సరరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు... ఈచిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు. శనివారం ఫస్ట్‌డౌన్ పేరిట పబ్లిసిటీ వీడియోను విడుదల చేశారు..దీన్ని చూస్తుంటే ఇదొక వైవిధ్యమైన కథాంశంతో యూత్‌కు ఇది మంచి కిక్‌ఇచ్చేలా ఉంటుందని తెలుస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ, ఇది నలుగురుస్నేహితుల మధ్యకథ అని,, వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని తెలిపారు.





లేటెస్ట్ ఫొటో షూట్: హన్సిక

**ప్రముఖ దర్శకుడు రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్.. మానస చౌదరి హీరోయిన్...ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది.. డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు రవికాంత్ పేరేపు మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రం జర్నీఎలా స్టార్ట్ అయ్యింది?**

క్షణం తర్వాత కృష్ణ అండ్ లీల చేశాను.. నిజానికి కృష్ణ అండ్ లీల థియేటర్లలో రిలీజ్ కావాల్సి ఉంది.. కానీ కోవిడ్‌తో ఓటిటిలో విడుద లైంది.. లాక్‌డౌన్ కారణంగా యాక్టర్స్ షెడ్యూల్స్ మారిపోయాయి.. చేయాల్సిన ప్రాజెక్టులు ఎక్కువైపోయాయి.. ఈ క్రమంలో కొత్తవాళ్లతో చేయటానికి బబుల్‌గమ్ కథ రాశాను.. రోషన్ నాకు ముందే తెలుసు.. తను హీరోగా పరియం అవుతున్నాడని తెలిసి రోషన్‌ను కలిశాను. ఈ కథకు తను పర్ఫెక్ట్ ఫిట్ అన్పించాడు.. తర్వాత మా జర్నీ మొదలైంది.. జూలైలో షూటింగ్ స్టార్ట్‌చేసి ఫాస్ట్‌గా చేశాం.. బబుల్‌గమ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథ.

**కొత్తవాళ్లతో చేయటానికి కారణం?**

ఈసినిమాలో బబుల్‌గమ్‌పై ఒక డైలాగ్ ఉంది.. లవ్, రిలేషన్‌షిప్స్ బబుల్‌గమ్ లాంటిది... మొదట్లో తియ్యగా ఉంటుంది. తర్వాత అంటు కుంటుంది. (నవ్వుతూ)

**ఇది ప్రేమకథా? లేదా ఒక కుర్రాడి జీవితంలోని ప్రేమ ఒక భాగంగా ఉంటుందా?**

ఇది ప్రధానంగా ప్రేమకథ.. ట్రైలర్ రిలీజ్ చేసినపుడు కూడ ఇది రాక్‌స్టార్‌లా ఉంటుందా? లేదా ఒక మ్యూజీషియన్ ఫిల్మ్‌గా ఉంటుందా? అని అడిగారు.. అయితే ఇది ప్రేమకథ ప్రధానంగా ఉండే రిలేషన్‌షిప్ డ్రామా.

**రోషన్ నటనను చాలా మంది అప్రీషియేట్‌చేస్తున్నారు.. ఒక ఆడియన్‌గా మీరేం చెబుతారు?**

రోషన్ ఫెంటాస్టిక్, ట్రైలర్‌లో చూసింది పది శాతమే..సినిమాలో చాలా అద్భుతంగా చేశాడు. రోషన్, మానస ఇద్దరూ చాలా చక్కగా నటించారు. అలాగే ఇందులో నటించిన మిగతా నటీనటులు కూడ చక్కటి ప్రతిభను కనబర్చారు.



**బబుల్‌గమ్ అందరికీ కనెక్ట్ అవుతుంది:**

**సుమ రషెస్ చూసి ఏమైనా సూచనలు చెప్పారా? కొంచెం బోల్డ్‌కంటెంట్ కూడ ఉంది కదా?**

లేదండీ.వారి ఇన్వాల్వ్‌మెంట్ ఏమీ లేదు.మొత్తం రోషన్ కే వదిలేశారు. నన్ను రోషన్‌ను బలంగా నమ్మారు.

**హీరోయిన్ మానస గురించి చెప్పండి?**

మానస తెలుగమ్మాయి.. చాలా అద్భుతంగా నటించింది.. తనకి తెలుగు అర్థం కావటం వలన మన రైటింగ్‌లోని సబ్‌టెక్స్ట్ కూడ తనకు అర్థమవుతుంది.. దీంతో మరింత ఈజీ అయ్యింది..ఇపుడు తెలుగమ్మా యిలు హీరోయిన్లుగా వస్తున్నారు.. దీంతో నేటివిటీ ఇంకొంచెం బిలీవబుల్‌గా ఉంటుంది.

**ప్రొడక్షన్ హౌస్ గురించి?**

మహేశ్వరి మూవీస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వండర్‌ఫుల్ నిర్మాణ సంస్థలు. సినిమాకు కావాల్సిన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూ ర్చారు.. పెట్టాల్సిన దానికంటే ఎక్కువ బడ్జెట్ పెట్టారు. ప్రొడక్షన్, ప్రమోషన్స్ చాలా అద్భుతంగా చేశారు.

**మీ నుంచి కొత్త సినిమాల గురించి?**

ప్రస్తుతానికి నా దృష్టి బబుల్‌గమ్ విడుదలపై ఉంది.. ఈసినిమా విడుదలయ్యాక కొత్త ప్రాజెక్టుపై దృష్టిపెడతా.

# 'స్రవంతి'



ప్రేక్షకులకు నచ్చేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమైన మెగా డైలీ సీరియల్ 'స్రవంతి'.. డిసెంబర్ 25న సోమవారం రాత్రి జెమినిలో ప్రసారం కానుంది.. గతంలో చి.ల.సౌ స్రవంతి అత్యంత ప్రేక్షకారణ పొందిన సీరియల్‌గా నిలిచిందనే విషయం తెలిసిందే. పగ, ప్రతీకారాలతో రగిలిపోతున్న రిషి అమెరికా నుంచి ఇండియాకు వచ్చి స్రవంతికి తన ప్రేమతో దగ్గరై పెళ్లిచేసుకుని స్రవంతిని తన బందీగా తీసుకెళ్తాడు. ఇలా బందీ అయిన బంధ్ ఎలా కొనసాగుతుందనే కథాంశంతో నిర్మితమైన స్రవంతి సీరియల్‌లో భరణి, మీనా,నందకిశోర్, మౌని, తదితరులు నటించారు.ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటుందని జెమిని ఆశాభావం వ్యక్తం చేసింది.

# సత్తాచాటి కోట్లు అందుకున్నారు !

అమ్మానాన్నలకు భారం తగ్గించాలన్నది కొందరి తపన! తామేంటో నిరూపించుకోవాలన్నది మరికొందరి పట్టుదల. కారణం ఏదైతేనేం. పట్టుబట్టి సాధించారీ యువతులు. తమ సత్తా చాటి రూ.లక్షలు, కోట్ల విలువైన అవకాశాలు వాళ్లని వెతుక్కుంటూ వచ్చేలా చేసుకున్నారు. ఈ ఏడాది అలా అరుదైన ప్యాకేజీలను అందుకున్న వారిలో కొందరిని మీరూకలుసుకోండి..

**రూ.3 కోట్ల ఉపకారవేతనంతో...** విదేశాల్లో చదవడం ఛవీసింగ్ కల. ఈమెది ఉత్తర్‌ప్రదేశ్‌లోని చిన్నపల్లె. అమ్మానాన్న చిరుద్యోగులు. తన కల వాళ్లకి భారమని ఉచితంగా చదువుకునే అవకాశాల కోసం నెట్‌లో వెదికితే.. విదేశీ విశ్వవిద్యాలయాల స్కాలర్ షిప్‌ల గురించి తెలిసింది. ఓ వైపు డిగ్రీ చదరవుతూనే వీటికి సిద్ధమైంది.



చాలా పరీక్షలే రాసింది. తన ప్రయత్నం ఫలించి అమెరికాలోని బబర్లిన్ కాలేజ్ నుంచి రూ.3 కోట్ల స్కాలర్‌షిప్ అందుకుంది. దీంతో తను ఎంచుకున్న ఇంటర్నేషనల్ పాలిటిక్స్ అండ్ ఆస్ట్రాలజీ కోర్సును ఉచితంగా చదువుకోనుంది. ప్రయాణ ఖర్చులు సహా సంస్థే భరిస్తుంది. పదిహేనేళ్ల నిండకుండానే అమ్మాయిలకు పెళ్లిళ్ల చేయడం చూస్తూ పెరిగింది. ఆమె నాన్న ఉద్యోగి కాకపోయుంటే తనదీ అదే పరిస్థితి. ఎవరికీ లేని అవకాశం తనకు దక్కినపుడు నిరూపించుకోవాలనుకుంది. తనది ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన గ్రామం. వ్యవసాయమంటే ప్రాణం. రైతులకు మేలు చేయాలని అగ్రికల్చర్ విభాగంలో డిగ్రీ చేసింది. నిజానికి స్కూలు, కళాశాలలో సరిగా టీచర్లే ఉండేవారు కాదు. అయినా సొంతంగా పుస్తకాలు, నెట్ సాయంతో డిగ్రీ పూర్తిచేసింది. విదేశాల్లో వివిధ సాగు పద్ధతుల గురించి తెలుసుకోడానికి లింక్డ్ఇన్‌లో విదేశీల ప్రొఫెసర్లను కలుసుకుంది. వాళ్ల సలహాతో దరఖాస్తు చేసి, ఒహాయో స్టేట్ యూనివర్సిటీలో చదివే అవకాశంతోపాటు రూ.1.5 కోట్ల ఉపకారవేతనాన్నీ అందుకుంది. తమ గ్రామం నుంచి విదేశాలకు వెళ్లిన తొలి యువతిగా నిలిచింది. కెరియర్‌లో ముందుకు సాగడానికి అమ్మతనం అడ్డుకాదని నమ్మింది వాడపల్లి అనూష. అందుకూ విదేశాల్లో ఎంబిఎ కల నెరవేర్చుకోవడానికి శ్రమించింది. బాబుని చూసుకుంటూనే ప్రవేశపరీక్ష జీమ్యాట్‌కి సిద్ధమైంది. ఇంతలో కొవిడ్. ఉద్యోగం, బాబు ఆలనాపాలనా, చదువు.. వీలుకాకపోయినా మొండిగా కొనసాగింది. తొలిసారి మంచి ర్యాంకే! కానీ విదేశీ కల నెరవేరదు. మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తే స్కోరు తగ్గుతూ పోయింది. దానికితోడు మళ్లీ గర్భం దాల్చింది. అయినా ఈసారి పొరపాట్లపైనే దృష్టిపెట్టి మరీ 800కి 770 సాధించింది. ప్రసవమైన మూడోరోజే ఆసుపత్రి నుంచి ఇంటర్వ్యూ ఇచ్చి.. అమెరికాలోని టాప్ బిజినెస్ స్కూళ్లలో ప్రవేశావకాశంతోపాటు రూ.కోటి స్కాలర్‌షిప్‌నీ అందుకుంది.



**ఆఫర్లు.. కాదని ! ....** ఎన్ఐటి పట్నాలో చదువు. ప్రాంగణ నియామకాల్లో మంచి ఉద్యోగం ఖాయం. అంతటితో ఆగిపోవాలనుకోలేదు ఆమె. తనది పట్నా. ప్రాంగణ నియామకాల్లో రూ.60 లక్షల ఆఫర్ వచ్చినా.. అంతర్జాతీయ సంస్థల కోసం ప్రయత్నించింది. దీనికోసం చాలా కసరత్తే చేసింది. సీనియర్లు, ప్రొఫెసర్లతో పాటు లింక్డ్ఇన్ లో నిపుణుల సలహాలూ తీసుకొని ప్రయత్నిం చింది. ఫేస్‌బుక్ లండన్ ఆఫీస్‌లో ఫ్రంట్ ఎండ్ ఇంజినీర్‌గా రూ.1.6 కోట్ల వేతనంతో ఎంపికైంది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో తొలి ప్రయత్నం లోనే రూ.14 లక్షల ప్యాకేజీ వచ్చింది రాశిబగ్గాకి. తర్వాతా మరొకటి. కానీ వాటిని వదులుకుందామె. ఐఐటి నయా రాయ్‌పుర్‌లో బిఇ విద్యార్థిని తను. ఆమె తీరు చూసి.. అత్యాశ పనికి రాదన్నారంతా. ఆమేమో.. వచ్చినదాంతో సర్దుకుపోతే ఆగిపోతాం. ప్రయత్నిస్తూ వెళితేనే గొప్ప విజయాలు సాధ్య'మని ఇంటర్వ్యూలకు హాజరైంది. కోరుకున్నట్లు గానే అట్లాసియన్‌లో రూ.85 లక్షల వార్షికాదాయంతో ప్రొడక్ట్ సెక్యూరిటీ ఇంజినీర్‌గా ఎంపికైంది.

**కోడింగ్‌కీ సై !** కోడింగ్ అంటే అబ్బాయిలకే అనే తీరుని మారుస్తూ దూసుకొస్తున్నారు అమ్మాయిలు. కంప్యూటర్ ఇంజినీరింగ్ మొదటి ఏడాది నుంచే కోడింగ్‌పై దృష్టిపెట్టిన రేపాక ఈశ్వరీ ప్రియ. రోజూ కొన్ని కోడింగ్ సమస్యలను పరిష్కరించాలని నియమంగా పెట్టుకుంది. అమెజాన్ కోడింగ్ పోటీలో నెగ్గడమే కాదు. ఈ వైజాగ్ అమ్మాయి మూడో ఏడాదిలోనే 'అట్లాసియన్'లో రూ.84.5 లక్షల వార్షికవేతనంతో ఉద్యోగాన్నీ సంపాదించింది. లాక్‌డౌన్ కారణంగా రావూరి పూజితకు పాఠాలు అర్థమవలేదు. దీంతో ఈ గుంటూరమ్మాయి యూట్యూబ్ సాయంతో కోడింగ్‌పై పట్టు తెచ్చుకుంది. సీనియర్ల సాయంతో మాక్ ఇంటర్వ్యూలనూ సాధన చేసి గూగుల్‌లో రూ.60 లక్షల ప్యాకేజీతో కొలువు సాధించింది. టాప్ విమెన్ కోడర్ అంటే ముస్కాన్ అగర్వాల్ పేరే చెబుతారెవరైనా !



ఐఐటి ఉన్నా విద్యార్థి తను. కోడింగ్ పోటీల్లో పాల్గొని గెలవడమే కాదు. గుర్తింపునీ తెచ్చుకుంది. అందుకే లింక్డ్ఇన్ రూ.60 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం ఆఫర్ చేసింది. ❑

# 8వ పాశురం

కీళ్‌వానమ్ వెళ్లెన్రు ఎరుమై శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ల
పిళ్లైకళుమ్
పోవాన్ పోకిన్రారై ప్పోగామల్ కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్రోమ్, కోదుకలముడైయ
పావాయ్! ఎళున్దిరాయ్ పాడిప్పఱై కొండు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాదిదవేనై చ్చెన్రు నాం శేవిత్తాల్
ఆవావెన్రారాయ్‌న్దు అరుశేలో రెమ్బావాయ్॥

ఎనిమిదవ పాట

వెండి వెలుగుల తూర్పు వెడలుచుండ
నాల్గుదిక్కుల పశులుగ్రాసాలు
మేయుచుండ



## తిరుప్పావై

గోవర్ధనుని గొల్ల గోపికలు వెడల
నిను పిల్వ వచ్చితివి, కృష్ణప్రియురాలా!
కేశినే చంపిన కేశవుని కొల్చి
మల్లులను చంపిన మాధవుని కొల్చి
దేవాది దేవతల దేవుడై వెలుగు
కృష్ణావతారుని కీర్తించుదాము
దయచూపు మనపైన దామోదరుడు
కరమెత్తి దీవించి కనికరించు.

**భావం:** ఆకాశము తూర్పు దిక్కున తెల్ల బడుచున్నది. గోపాలురు మేత మేయుట కొరకు గేదెలను వదిలినారు. పిల్లలు పనులు చేయడానికి పోతున్నారు. వారిని నీ ఇంటి ముందు నిన్ను పిలుచుటకు ఆపినాము. కేశియను రాక్షసుని నోటిని చీల్చిన, చాణూర మల్లుల జంటను చంపిన, సర్వదేవతలకు దేవుడైన వానిని, కృష్ణాకృష్ణా అని పాటలు పాడి వ్రతమునకు కావలసిన 'పర'యను సాధనమును పొంది, మన మంతా కలిసి సేవించుదాం. అప్పుడు కృష్ణుడు అయ్యో, మీరే వచ్చి తిరని మనపై జాలిపడి మన మంచి చెడ్డలు ఆలోచించి మనపై కృప చూపు తాడు. అనుచు వెలుపలిగోపికలు లోపల నిదు రించు చున్న మరొక గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** పరజ్ఞానం కలుగుతుంది. ❑

# క్రిస్మస్ చెట్టు ఎలా పెంచాలి!



ఆనందనానికి పచ్చదనానికి ప్రతీక క్రిస్మస్ చెట్టు. సాధారణంగా కొనిఫెర్ జాతికి చెందిన మొక్కలను క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ ట్రీలుగా అలంకరిస్తారు. ఎందుకంటే ఈ రకమైన మొక్కలు ఏడాది పొడుగునా పచ్చగానే కనిపిస్తాయి. వీటిని ఉపయోగించడం వల్ల వాటిలాగే మన జీవితం కూడా ఎప్పటికీ పచ్చగానే ఉంటుందని చాలామంది భావిస్తారు. క్రిస్మస్ సందర్భంగా ఈ చెట్టును అందంగా అలంకరిస్తారు. ఈ చెట్టుకు ఎప్పుడూ ఇవ్వడం ఎప్పుడు తీసుకోవడం తెలీదని భావిస్తారు. ఇటీవలి కాలంలో ఆర్టిఫిషియల్ చెట్టు ఎక్కువగా కనిపిస్తున్నాయి.. గార్డెనింగ్ పట్ల మక్కువ ఉన్న వాళ్ల ఈ సమయంలో కొత్త మొక్కల్ని కొని వాటిని అలంకరించుకుంటూ ఉంటారు. మరి, క్రిస్మస్ ట్రీని ఎలా పెంచుకోవాలో చూద్దామా?

**నాటుకోవడం ఇలా...** సైజును బట్టి ఈ మొక్కను పెంచడానికి మూడు నుంచి నాలుగు అడుగుల స్థలం అవసరమవుతుంది. అదే కుండీ అయితే కొంచెం పెద్ద సైజు కుండీ ఎంచుకుంటే ఎక్కువ కాలం అందులోనే ఉంచడానికి వీలుగా ఉంటుంది. అయితే ఈ మొక్కను పెట్టే ప్రదేశం మరీ ఎక్కువ ఎండ తగలని బలమైన గాలి రాని చోటు అయి ఉండేలా చూసుకోవాలి. మొక్కను తెచ్చి నాటుకునే ముందు మట్టి మొత్తం మెత్తగా ఉండేలా చూసుకోవాలి. ఈ మొక్కకు ఉన్న రూట్ బాల్ మీద కనీసం నాలుగు అంగుళా మట్టి ఉండేలా గుంతను తవ్వి అందులో మొక్కను నాటుకోవాలి. నాటుకునే ముందు రూట్ బాల్ చుట్టూ ఉన్న సన్నని వేళ్లను కట్‌చేసినాటు కోవాలి. తర్వాత ఎక్కడా ఖాళీ లేకుండా నాలుగు అంగుళాల మందంలో మట్టి కప్పి తర్వాత నీళ్ల పోయడం వల్ల మట్టి సెట్ అవుతుంది. తర్వాత మీద గోనెసంచి లేదా గడ్డి వేసి దాని తడుపుతూ ఉండాలి. ఈ మొక్క వేళ్లదగ్గర ఎప్పుడూ తడిగా ఉండేలా చూసుకోవాలి.

**చీడపీడలు ఎక్కువే...** ఎప్పుడూ తడిగానే ఉంటుంది కాబట్టి ఈ మొక్కలకు చీడపీడలు కూడా ఎక్కువగా ఆశిస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు హెర్బిసైడ్లు ఉపయోగిస్తూ ఉండాలి. సహజసిద్ధంగా చీడపిడలను నివారించ వేపనూనె, వేపపిండి లాంటివి కూడా ఉపయోగించవచ్చు. తడిదనం ఉండటం వల్ల మొక్క చుట్టూ రకరకాల పిచ్చి మొక్కలు పెరిగే అవకాశం ఉంటుంది. వీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ మొక్కకు ప్రతి సంవత్సర వసంతకాలంలో ఎరువులు వేయడం వల్ల బాగా పెరుగుతుంది. ఎప్పటికప్పుడు ప్రూన్ చేసుకోవడం వల్ల సరైనషేప్‌లో పెంచుకోవచ్చు. ❑

# క్రిస్మస్ రుచులు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆనందించే పండుగలలో క్రిస్మస్ ఒకటి, ఇది యేసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడానికి కుటుంబాలు ఒకచోట చేరే సమయం, క్రిస్మస్ ట్రీని అలంకరించడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం నుండి కటుంబ సభ్యులు మరియు స్నేహతులతో కలిసి భోజనం చేయడం వరకు ఈ పండుగను చాలా ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఇతర పండుగల మాదిరిగానే క్రిస్మస్

## ఇటాలియన్ పీచ్ కుకీస్ ....

**కావలసినవి:** మైదా-మూడున్నర కప్పులు, వంటసోడా-టేబుల్ స్పూను, కోషర్ సాల్ట్- పావు టీస్పూను, బటర్ - అరకప్పు, పంచదార-రెండు కప్పులు, గుడ్లు -రెండు కప్పులు, వెనీలా ఎసెన్స్ - రెండు టీస్పూన్లు, పాలు - కప్పు, ఎరుపు, పసుపు ఫుడ్ కలర్ - నాలుగు చుక్కలు (ఒకోకటి రెండు చుక్కలు). పీనట్ బటర్ క్రీమ్ : బటర్ -పావు కప్పు, వెనీలా ఎసెన్స్ - అర టీస్పూను, కోషర్ సాల్ట్ । చిటికెడు, పంచదార పొడి - కప్పు, పీచ్ ప్యూరీ-రెండు టేబుల్ స్పూన్లు.



**తయారీ విధానమిలా : ....1.**

◆ఒక గిన్నెలో వంటసోడా, ఉప్పువేసి కలపాలి. దీనిలో బటర్, కప్పు పంచదార వేసి క్రీమ్‌లా మారేంత వరకు హ్యాండ్ మిక్సర్‌తో కలపాలి. తరువాత క్రీమ్‌ను పక్కన పెట్టుకోవాలి. మిక్సర్‌ను తక్కువ స్పీడ్‌లో పెట్టి గుడ్లసొన, వెనీలా ఎసెన్స్ వేసి రంఎడు నిమిషాలు బీట్ చేసుకోవాలి. తరువాత మైదా, బటర్ మిశ్రమం ఆరకప్పు పాలుపోసి అన్ని చక్కగా కలిసేంత వరకు బీట్ చేయాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని స్కూప్ పరిమాణంలో తీసుకుని గుండ్రని బాల్స్‌లా చేసి పైన కొద్దిగా వత్తి పీచ్ ఫ్రూట్ ఆకారంలోకి తీసుకురావాలి. ఇలా అన్ని కుకీస్ రెడీ అయన తరవుఆత అవెన్‌లో పెట్టి 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నమిషాలు బేక్ చేయాలి.

◆ పీచ్ క్రీమ్‌కోసం తీసుకున్న బటర్, వెనీలా ఎసెన్స్, కోషర్ సాల్ట్‌లను గిన్నెలో వేసి హ్యాండ్ మిక్సర్‌తో కలసాలి. ◆. ఇవన్నీ చక్కగా కలిపిన తరువాత మిక్సర్ స్పీడు తగ్గించి పంచదార పొడి, పీచ్ ప్యూరీవేసి మీడియం హైలో నిమిషం పాటు మిక్సర్‌తో కలపాలి. మిగిలిన అరకప్పు పాలను రెండు సగాలుగా చేసి రెండు వేర్వేరు గిన్నెల్లో పోయాలి. ఒకదానిలో ఎరుపు, మరోదానిలో పసుపు ఫుడ్ కలర్ వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. ◆ మరోగిన్నెలో మిగిలిన పంచదారను పెట్టుకోవాలి. కుకీస్ బేక్ అయిన తరువాత.. వేడిగా ఉన్నప్పుడేకుకీస్ మధ్యలో చిన్నగాటు పెట్టి.. మధ్లఓ పీచ్‌క్రీమ్‌ను వేసి శ్యాండ్‌విచ్‌లా కొద్దిగా వత్తాలి. ఇప్పుడు కుకీకి ఒకవైపు ఎరుపు రంగు కలిపిన పాలు, మరోవైపు పసుపు రంగు కలిపిన పాలు అద్దాలి. చివరిగా పంచదార అద్దితే ఇటాలియన్ పీచ్ కుకీస్ రెడీ.

## గ్రీన్ కేక్ మిక్స్ కుకీస్ ..

**తయారీకి కావల్సినవి : ....** వెనీలా కేక్ మిక్స్ - మూడు కప్పులు, నూనె-ముప్పావు కప్పు, గుడ్లు-రెండు, వెనీలా ఎసెన్స్-అరటీస్పూను, గ్రీన్ ఫుడ్ కలర్ - టీస్పూను (జెల్), పంచదారపొడి- ముప్పావు కప్పు, హార్డ్ షేప్ క్యాండీస్ - గార్నిష్‌కు సరిపడా.

**తయారీ విధానమిలా :.** కేక్ మిక్స్, నూనె, గుడ్ల సొన, వెనీలా ఎసెన్స్‌ను, గ్రీన్‌ఫుడ్ కలర్‌ను ఒక గిన్నెలో వేసి ముద్దలా కలపాలి. తరువాత రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. ఇరవై నిమిషాల తరువాత పిండి ముద్దను బయటకు తీసి స్కూప్ పరిమాణంలో పిండిని తీసుకుని ఉండలు చేయాలి. ఈ ఉండలను పంచదార పొడిలో ముంచి కోటింగ్‌లా అద్దాలి. తరవుఆత ఉండలను బేకిగ్ ట్రేలో పెట్టి, కుకీషేప్



వచ్చేలా వత్తుకోవాలి. కుకీ మద్యలో హార్డ్ ఆకారంలో ఉన్న క్యాండీని పెట్టి బేకింగ్ ట్రేని అవెన్‌లో పెట్టాలి. 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నిమిషాలు బేక్ చేస్తే గ్రీన్ కేక్ మిక్స్ కుకీస్ రెడీ.

## స్నీకర్ డూడుల్ కుకీస్

**తయారీకి కావల్సినవి :** మైదా-మూడు కప్పులు, టార్టారిక్ యాసిడ్ - రెండు టీస్పూన్లు, కోషర్



సాల్ట్ - టీ స్పూను, వంటసోడా - ముప్పావు టీస్పూను, బటర్-కప్పు, పంచదార-ఒకటిన్నర కప్పులు, వెనీలా ఎసెన్స్ - టీస్పూను, దాల్చినచెక్కపొడి - టేబుల్ స్పూను

**తయారీ విధానమిలా : ....** పెద్దగిన్నెలో మైదా, టార్టారిక్ యాసిడ్, వంటసోడా వేసి కలపాలి. అన్నీ కలిసిన తరువాత బటర్, ఒకటింబావు కప్పుల పంచదార వేసి మెషిన్ మిక్సర్‌తో కలపాలి. మిశ్రమం క్రీమ్‌లా మారిన తరువాత వెనీలా ఎసెన్స్ వేసి కలిపి రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. మిగిలిన పంచదారలో దాల్చినచెక్క పొడి వేసి బాగా కలిపి పక్కనపెట్టుకోవాలి. గంట తర్వాత రిఫ్రిజిరేటర్‌నుంచి తీసిన మిశ్రమాన్ని రెండు టేబుల్ స్పూన్ల చొప్పున తీసుకుని బాల్స్‌లా చేసి దాల్చినచెక్క పొడి అద్ది బేకింగ్ ట్రేలో పెట్టాలి.కుకీస్ అన్నీ తయారయ్యాక.. బేకింగ్ ట్రేని 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద, ఇరవై నిమిషాలు బేక్ చేస్తే స్నీకర్ డూడుల్ కుకీస్ రెడీ. ❑

# రక్తాన్ని శుద్ధిచేసే..

ఉదయాన్నే బద్దకంగా నిద్రలేవడం, వ్యాయామం చేసిన తరువాత కూడా అలసటగా ఉండడం అప్పుడప్పుడు కనిపించేదే. యాంటి ఆక్సిడెంట్లతో కూడిన బీట్‌రూట్ జ్యూస్‌తో శక్తి, ఉత్సాహం వస్తుదని అంటున్నారు డాక్టర్స్‌లు.

**కావలసినవి:** బీట్‌రూట్- ఒకటి, క్యారెట్-ఒకటి, పిడికెడు కొత్తిమీర, దానిమ్మ గింజలు-సగం కప్పు, కరివేపాకు రెమ్మలు - ఏడు లేదా ఎనిమిది, పుదీనా ఆకులు కొన్ని, అల్లం-చిన్నముక్క, నిమ్మకాయ-సగం **తయారీ :** వీటన్నిటిని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. తరువాత గ్లాసులో వడబోసి, నిమ్మరసం పిండాలి.

**లాభాలివి :** - ఈ ఎనర్జీ డ్రింక్ జీవక్రియలనుమెరుగు పరుస్తుంది. దీనిలోని పైటోన్యూట్రియెంట్స్ జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ డ్రింక్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రాడికల్స్‌ను తొలగించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. ఎర్రరక్తణాల సంఖ్యను పెంచుతుంది. దాంతో హీమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఈ డ్రింక్ ఈసుకం ఉంటే తొందరగా ఆకలి వేయదు. ❑

# పనిలో ఆసక్తి లేదా..

**పని మొదలుపెట్టాలి అనిపించడం లేదు..** విసుగ్గా ఉంది.. ఉద్యోగ విషయంలో ఇలాంటి భావనలొస్తున్నాయా? ఎంతసేపూ కంప్యూటర్, ఆ నాలుగు గోడలనీ చూసూ కూర్చొంటే అనాసక్తి కాక ఏం కలుగుతుంది? అదుకే కాస్త సృజనాత్మకతకు పనిచెప్పేయండి. పని ప్రదేశమూ ఉత్సాహం కలిగించడం ఖాయం.



◗డెస్క్ దగ్గర మొక్కను చేర్చేయండి. పూలతో ఉంటే ఇంకా మంచిది. కుండీ కూడా ఫెయింటింగ్ ఉండేలా చూసుకోండి. కొత్త అందమే కాదు.. మనసుకీ ప్రశాంతత. ఎండ లేకపోయినా బతకగలిగే, తక్కువ నిర్వహణ అవసరమైన మొక్కలను ఎంచుకోవాలి లేదంటే అదనపు శ్రమ అవుతుంది .

◗ నచ్చిన రాళ్ల తోడుంటే నరకమైనా సౌకర్యంగానే ఉంటుంది కదూ! అందుకే మీరు ప్రేమింప వాళ్ల ఫొటోకు సిస్టమ్ పక్కన చోటివ్వండి. చూడగానే మూడ్ మారిపోయే వాటికీ చోటివ్వొచు . అలా అని ఫ్రేములతో నింపేయకండి గడిబిజిగాకనిపిస్తే తర్వాత మీకే చిరాకు. చిన్న చిన్న ఫొటోలను, అంటించుకునే వీలున్నవైతే మంచిది. 3. ఒక్కోసారి గడువు ముంచుకొస్తున్నా పని మ్రామం కదలదు. దీంతో ఒకత్తి. మీకు నచ్చే, ముందుకు నడిపించే చిన్న చిన్న కోట్‌లను కళ్ల ముందు ఉంచుకోండి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

◗◗. సీరియస్‌గా అనిపిస్తుంది కాబట్టే.. పని ప్రదేశమంటే కృష్ణమన్న బావన కలగుతుంది. వాటర్ బాటిల్, కాఫీకప్.. పూలతో, కార్టూన్లతో ఉన్నవి ఎంచుకోండి. ఇన్నతనంలోకి వెళ్లొచ్చు. క్యూట్ బొమ్మల క్యాలెండర్‌ని తెచ్చుకున్నా ఆహ్లాదంగా ఉంటుంది.


◗ పెన్నులు, పేపర్లు, క్లిప్‌లు.. ఎన్ని అవసరం? ప్రతిదానికీ వెతుక్కోవడం చిరాకు. ఆర్గనైజర్లను తెచ్చిపెట్టుకోండి. వాటిలో సక్రమంగా సర్దుకుంటే చూడటానికీ బాగుంటుంది. మనసుకీ ప్రశాంతత. ◗ మరిచిపోవడం ఒత్తిడికి ప్రధాన కారణం. గుర్తుంచుకోవడానికి స్టిక్ నోట్‌లను తెచ్చుకోండి. ఆ మర్చిపోం అనుకోక ప్రతిదీ రాసి సిస్టమ్‌కి పెట్టుకోండి. వాటినీ కాస్త భిన్నరంగులు, పూలతో ఉన్నవి ఎంచుకుంటే చేసే పని మీదా ప్రేమ పుడుతుంది. అన్నీ చిన్న మార్పులే. పాటించి చూడండి ఉత్సాయం ఖాయం. ❑



**చెలి చిట్కా**

గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

15చుక్కలు
1 వచ్చే వరకు
సరి చుక్కలు






-సుజాత, పివిఎల్
సైనిక్‌పురి, సికింద్రాబాద్



18 చుక్కలు
6 వరుసలు
ఇటు అటు వదిలి
6 వరకు



- శాంతి నర్వా
సరూర్‌నగర్

**ముగ్గులకు ఆహ్వానం**

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com




## పునియాకు మద్దతుగా పహిల్వాన్ పద్మశ్రీ అప్పగింత

**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ రెజ్లింగ్ సమాఖ్యకు అధ్యక్షుడిగా ఎన్నికవడంతోమరోసారి వివాదం రేగింది. ఇప్పటికే ఒలింపియన్ సాక్షిమాలిక్ రెజ్లింగ్‌వదిలేస్తున్నట్లు ప్రకటించింది. బజరంగ్‌పూనియా పద్మశ్రీని వెనక్కి ఇచ్చేసారు. ప్రముఖ పారా రెజ్లర్ వీరేందర్‌సింగ్ సైతం వీరికి మద్దతు పలికారు. తన పద్మశ్రీని వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ దేశ పుత్రిక నాసోదరికోసం నేను కూడా నా పద్మశ్రీని తిరిగి ఇచ్చేస్తాను. ప్రధానమంత్రి నరేంద్రమోడీజీ నా సోదరి సాక్షిమాలిక్‌నుచూసి నేను గర్వపడుతున్నాను. దేశంలోని ఇతర అగ్రశ్రేణి క్రీడాకారులు కూడా దీనిపై తమ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరుతున్నానని చెప్పాడు. గూంగా పహల్వాన్‌గా గుర్తింపు పొందిన పారా రెజ్లర్ వీరేందర్‌కు 2021లో పద్మశ్రీ పురసానకరం లభించింది. అదే ఏడాది నవంబరులో అవార్డు అందుకున్న మర్నాడే పారా అథ్లెట్లకు న్యాయంచేయాలంటూ హరియాణా సిఎం ఇంటిముందు అవార్డులతో ఆందోళనకు దిగారు. అయితే ఈపరిణామాలపై తొలిసారి హర్యానాప్రభుత్వం స్పందించింది. ఉపముఖ్యమంత్రి దుశ్యంత్ చౌతాలా మాట్లాడుతూ ఉద్వేఘభరిత నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన క్రీడాకరులను కోరారు. మననిర్ణయాలు భావోద్వేగాలపై ఆధారపడకూడదని అన్నాడు. రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వచ్చాయి కానీ క్రీడాకారులు ఇలాంటి సంచలన ప్రకటనలుచేయడం సరికాదని చౌతాలా అన్నారు.

## ఆర్సీబీకి ఆడాలన్నది నాకల.. అది నెరవేరింది

### ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్ రాహుల్



**లక్నో:** టీమిండియా స్టార్ బానయటర్, ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచి తాను ఆర్సీబీ జట్టుకు ఆడాలని కలగన్నట్లు తెలిపాడు. అందుకు తగినట్లుగానే ఆర్సీబీ తనకు ఛాన్స్‌లిచ్చిందని గుర్తుచేసుకున్నాడు. 2013లో ఆదర్సీబీ తరపున ఐపిఎల్‌లోకివచ్చిన కర్ణాటక బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆమరుసటి ఏడాది టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఓపెనర్‌గా, వికెట్‌కీపర్‌గా సేవలందిస్తూ వైస్ కెప్టెన్‌స్థాయికి ఎదిగాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా వన్డే జట్టుకెప్టెన్‌గాకొనసాగి సిరీస్ గెలిపించాడు. తదుపరి టెస్టుసిరీస్‌కోసం సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్‌లో చాలాకాలంపాటు పంజాబ్‌కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. ఒక్కసారికూడా టైటిల్‌గెలవలేకపోయాడు. క్యాష్‌రిచ్‌లీగ్‌లోకిఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్‌జెయింట్స్‌కు నాయకుడిగా వచ్చాడు. గత రెండుసీజన్లలో లక్నో ప్లే ఆఫ్స్ చేరింది కానీ ఫైనల్‌వరకూ రాలేదు. తాజాగా ఆతడు చేసిన వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. యువకుడిగా ఉన్న సమయంలో నా ట్యాలెంట్ రుజువుకోసం ఆర్సీబీ నాకు ఎన్నో ఛాన్స్‌లిచినచందన్నాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచే ఆర్సీబీకి ఆడాలన్న కోరిక ఉండేది. ఆర్సీబీ ఎప్పుడూ నా హృదయానికి దగ్గరగా ఉంటుందని అన్నాడు. ఆర్సీబీ కూడా ఐపిఎల్‌లో ఇంతవరకూ ఒక్కసారి కూడా విజేతగా రాలేదన్న సంగతి తెలియందికాదు. ఆర్సీబీకి 19 మ్యాచ్‌లు ఆడిన రాహుల్ 417 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు అర్ధసెంచరీలున్నాయి. ఐపిఎల్ 2016 సపీజన్‌లో 397 పరుగులతోరాణించిన రాహుల్ జట్టును ఫైనల్‌కు చేర్చడంలో తనవంతుపాత్రపోషించాడు. ఈ ఏడాది ఐపిఎల్ ఎడిషన్‌లో గాయం కారణంగా రాహుల్‌మధ్యలోనే లక్నోను వీడితే కృనాల్‌పాండ్యా కెప్టెన్‌గా కొనసాగాడు.

## మూడుఫార్మాట్లలో టెస్టులంటేనే ఇష్టం: కోహ్లీ

**ముంబయి:** క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో తనకు టెస్టులంటేనే అమితమైన ఇష్టమని, టీమిండియా తరపున వందకంటే ఎక్కువ టెస్టులు ఆడటం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని రన్‌మెషిన్ కింగ్ విరాట్‌కోహ్లీ వానయఖానయనించాడు. టెస్టుక్రికెటర్ కావాలన్న నాకల నెరవేడమే కాకుండా ఇక్కడివరకూ వచ్చినందుకు గర్వంగా ఉందని వెల్లడించాడు. సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్‌లో విరాట్‌కోహ్లీ సత్తా చాటాడు. దిగ్గజ బానయటర్ సచిన్ టెండూల్కర్ వనేనడ సెంచరీల రికార్డును బద్దలుకొట్టి సరికొతనత చరిత్ర సృష్టించిన ఈరన్‌మెషీన్ ఐసిసి ఈవెంట్‌లో టాప్‌రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఫైనల్‌లో టీమిండియా ఆసీస్‌చేతిలో ఓటమిని జీర్ణించుకోలేక కన్నీటిపర్యంతం అయ్యాడు. సఫారీగడ్డపై ఒక్కసారికూడా భారత్ జట్టు గెలవలేదు. ఈ అపవాదు చెరిపేసేందుకే మళ్లీ రోహిత్‌తో కలిసి కోహ్లీ సఫారీ గడ్డపై అడుగుపెడుతున్నాడు. కోహ్లీ ఇంటికి వెళ్లడంపై స్పష్టమైన కారణం ఎమిటో తెలియకపోయినా ఈ విషయంపై ఆతడు ముందే బిసిసిఐ అనుమతి తీసుకున్నట్లు తేలింది. ఈనెల 26 నుంచి జరిగే తొలిటెస్టు సమయానికి మళ్లీ దక్షిణాఫ్రికాకు వస్తాడని, మ్యాచ్‌కూడా ఆడతాడని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌చేతివేలి గాయం కారణంగా టెస్టుసిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఆతడి స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు పిలుపునిచ్చారు సెలక్టర్లు.

## ఐపిఎల్ 2024కు పాండ్యా దూరం!



**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఏరికోరి గుజరాత్ టైటాన్స్ నుంచి తెచ్చుకుని కెప్టెన్సీ అప్పగించిన హార్థిక్ పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్ ఆడటం కష్టమేనని తెలుస్తోంది. గాయంతో ఆతడు లీగ్‌మొత్తానికి దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. వన్డేప్రపంచకప్ తర్వాత ఐపిఎల్ 2024కు సంబంధించిన అంశాలుక్రికెట్‌ఫ్యాన్స్‌కు చర్చనీయాంశం అవుతున్నాయి వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా గాయపడిన హార్థిక్ పాండ్యా తర్వాత ఆస్ట్రేఇయాతో సిరీస్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలు దూరమైన అంశం తెలిసిందే. ఈస్టార్ ఆల్‌రౌండర్‌కనీసం ఆఫ్ఘన్‌తోపరన యటననాటికైనా అందుబాటులోకి వస్తా డని భావించారు. గాయం తీవ్రత ఎకునకవగా ఉన్న కారణంగా ఆఫ్ఘన్‌తో సిరీస్‌తోపాటు ఐపిఎల్ 2024 సీజన్‌లోనూ ఆఇడటం కష్టమేనని తెలుస్తోంది. ఐపిఎల్ ముగిసిన వెంటనే టి20 ప్రపంచకప్ ఉన్న నేపథ్యంలో పాండ్యా పరంగా రిస్క్ తీసుకునేందుకు బిసిసిఐ ఇష్టపడటంలేదు. ఒకవేళ టీమిండియా టి20 జట్టు కెప్టెన్సీకి రోహిత్ ఆసకినతచూపించక పోతే ఆబాధనయతలను హార్థిక్ పాండ్యాచేపట్టాల్సి ఉంటుంది. అందుకే బిసిసిఐ ఆచితూచి వ్యవహరిస్తోంది. హార్థిక్ ఐపిఎల్‌కనఉ దైరం అయితే ముంబయి కెప్టెన్‌గా మళ్లీ రోహిత్ శర్మనే నియమిస్తారన్నది ఖాయం అయింది. అయితే తిరిగి రోహిత్ కెప్టెన్సీ చేపట్టడం కష్టమేనని కూడాచెపుతున్నారు. అదే జరిగితే జట్టులో సీనియర్ అజయిన జస్‌ప్రీత్‌బుమ్రా, సూర్యకుమార్‌లలో ఒకరికిముంబయి జట్టు కెప్టెన్సీ బాధ్యతలు వస్తాయి. అయితే బిసిసిఐనుంచి కానీ ముంబయి ఇండియన్స్‌నుంచి కానీ అధికారికప్రకటన మాత్రం రాలేదు.



## సిరీస్ సాధించినా మూడో వన్డేలో కివీస్‌కు షాక్

### 98 పరుగులకే ఆలౌట్ చేసిన బంగ్లాజట్టు.. 9 వికెట్ల తేడాతో బంగ్లా గెలుపు

**బెనోని:** న్యూజిలాండ్‌క్రికెట్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టిషాకిచ్చింది. మూడో వన్డేలో అనూహ్యంగా విజేతగా నిలిచింది. పటిష్టమైన కివీస్‌జట్టును సొంతగడ్డపై 98 పరుగులకే ఆలౌట్‌చేసి సతానతచూపించింది. ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొంది క్లీన్‌స్వీప్‌నుంచి తప్పించుకుంది. కాగామూడువన్డే, మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ న్యూజిలాండ్ పరనయటనకువెళ్లింది. ఇరుజట్లమధ్య ఈనెల 17నుంచి వన్డేసిరీస్ ఆరంభం అయింది. తొలిమ్యాచ్‌కు వర్షం ఆటంకం జరిగితేడక్‌వర్త్ లూయిస్ పద్ధతిప్రకారం కివీస్ బంగ్లాను 44 పరుగులతో ఓడించింది. ఇక రెండో విన్డేలోకూడా ఏడు వికెట్లతేడాతో ఓడించి సిరీస్ కైవసంచేసుకుంది. మూడో వన్డేలో కూడా జోరు కొనసాగించినా న్యూజిలాండ్‌కు బంగ్లాజట్టు గట్టిషాక్ ఇచ్చింది. నేపియర్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాజట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఆరంభంనుంచే దూకుడు పెంచిన బంగ్లా బౌలర్లు న్యూజిలాండ్ బ్యాటర్లను తిప్పలు పెట్టారు. పేసర్లు షోరిఫుల్ ఇస్లాతం మూడు, తాంజిం హాసన్‌సకీబ్‌మూడు, సౌమ్యాసర్కార్ మూడు వికెట్లతో చెలరేగితే ముస్తాఫిజుర్ ఒక వికెట్‌తీసాడు. బంగ్లా ఫాస్ట్‌బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటింగ్ ఆర్డర్ కుదేలయింది. ఓపెనర్ విల్‌యంగ్ 26 పరుగులతో కివీస్ ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్ర ఎనిమిదిపరుగులకే పరిమితం అయ్యాడు. కెప్టెన్ టామ్ లాథమ్ 21పరుగులచేసాడు. మిగిలినవారంతా విఫలం అయానయరు. దీనితో 31.4 ఓవర్లలో 98 పరుగులుమాత్రమే చేసిన కివీస్ ఆలౌట్ అయింది. లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. బౌలింగ్‌తో చెలరేగిన బ్యాటర్ సౌమ్యా సర్కార్ 167 బంతులతో నాలుగు పరుగులేచేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ అనముల్‌హక్ 37 పరుగులుచేసాడు. వన్‌డైన్ బ్యాటర్‌కెప్టెన్ నజ్ముల్ షాంటో అజేయఅర్ధసెంచరీచేసాడు. మొత్తంగా 42 బంతుల్లో ఎనిమిది ఫోర్లసాయంతో 51పరుగులుచేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కాగా బంగ్లాదేశ్‌కు న్యూజిలాండ్ గడ్డమీద ఇదే తొలివన్డే విజయం అవుతోంది. ఈ చారిత్రక విజయంతో బంగ్లా ఆటగాళ్ల సంబరాలు అంబరాన్ని తాకాయి.



## రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ జోరు

### ఐదు వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసిన మహిళలు

### అయినా కొనసాగుతున్న భారత్ టీమ్ ఆధిపత్యం

**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియాల మహిళాజట్లమధ్య జరుగుతున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్ ఆసకినతకరంగా మారుతోంది. మూడోరోజు ఆటముగిసే సమయానికి ఆసీస్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 233 పరుగులుచేసింది. క్రీజ్‌లో అన్నాబెల్ సదర్‌లాండ్ 12, గార్డనర్ ఏడు పరుగులతో ఉన్నారు. ప్రస్తుతం ఆసీస్ 46 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. తహ్లియా మెక్‌గ్రాత్ 73 పరుగులచేసి అర్ధసెంచరీతో మెరిసింది బెత్‌మూనీ 33, లిట్చ్‌ఫీల్డ్ 18, పెరీ 45, ఎలీసా హీలే 32 పరుగులుచేసారు. భారత బౌలర్లు హర్మన్‌ప్రీత్ కౌర్ రెండు, స్నేహ్‌రాణా రెండువికెట్లుతీసారు. ఓవర్‌నైట్ స్కోరు 376/7 స్కోరుతో మూడోరోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ స్టార్ పూజావస్త్రాకర్ 47 పరుగులతో వికెట్‌ను కోల్పోయింది. దీప్తిశర్మ 78 కూడా మరో ఎనిమిదిపరుగులు మాత్రమే జోడించి పెవిలియన్‌కు చేరింది. అనంతరం రేణుకా సింగ్ ఎనిమిదిపరుగులతో దూకుడుగా ఆడేక్రమంలో ఔట్ అయింది. దీనితో భారత్ 406 పరుగులకు పరిమితం కావాల్సి వచ్చింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 187 పరుగులకు చేరింది. చివరిమూడు వికెట్లను టీమిండియా 30 పరుగుల వ్యవధిలో చేజార్చుకుంది.

## ప్రభుత్వం చేసే వ్యయంపై నియంత్రణ అవసరం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రతి రాష్ట్రం తమ పరిధిలో ప్రజల శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌కు కేటాయిస్తుంది. ముఖ్యంగా రాష్ట్ర బడ్జెట్‌లు సామాజిక, ఆర్థిక ప్రాధాన్యతలను ప్రతిబింబించే విధంగా తయారు చేస్తుంది. అయితే రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ వ్యయం వినియోగం, పెట్టుబడి, బదలీ చెల్లింపుల ఆధారంగా ఉండాలి అనిగ్రహించాలి. ఎందుకంటే ప్రభుత్వ బడ్జెట్ ఆర్థిక వనరుల కేటాయింపు, వినియోగం ఒక ప్రాంతం శ్రేయస్సు, అభివృద్ధి పథాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవస్థాపక, సామాజిక వృద్ధికి వాస్తవికంగా దోహదపడే రంగాల్లోకి ప్రజా నిధులు న్యాయబద్ధంగా మళ్లించబడుతున్నాయని నిర్థారించడానికి రాష్ట్రస్థాయి వ్యయాలను పర్యవేక్షించడం అత్యవసరం. వృధా ఖర్చులు, ఆర్థిక దుర్వినియోగం, అవినీతిని నిరోధించడానికి, తద్వారా పౌరుల ప్రయోజనాలను కాపాడడానికి కఠినమైన ఆలోచనాత్మకతమైన నియంత్రణ అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ఖర్చులకు వారినే జవాబుదారీగా ఉంచడం వల్ల బడ్జెట్ కేటాయింపులో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. అంతే కాకుండా బాధ్యతాయుతమైన పాలనను ప్రోత్సహిస్తుంది. స్వల్పకాలిక రాజకీయ లాభాలను అందించగల కేటాయింపులు దీర్ఘకాలంలో రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను ప్రమాదంలో పడేసే ప్రజాకర్షక చర్యలను నిరోధించడంలో ప్రభుత్వం వ్యూహాత్మక దృష్టి కీలక సాధనంగా మారుతుంది. వ్యయం రెండు గ్రూపులుగా విభజించబడింది. అభివృద్ధి చెందినవి, అభివృద్ధి చెందనివిగా డివైడ్ చేశారు.



అభివృద్ధి వ్యయం ప్రధానంగా గ్రామీణ, పట్టణ అభివృద్ధి కోసం అంటే మౌలిక సదుపాయాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక సేవలపై దృష్టిపెడుతుంది. పంజాబ్, కేరళ మినహా చాలా పెద్ద రాష్ట్రాలలో అభివృద్ధి వ్యయం వాటా 50శాతానికి మించి ఉందని అధ్యయనం పేర్కొంది. అదే సమయంలో వ్యయం అతి తక్కువ స్థాయిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లు ఉన్నాయి. ఈ రాష్ట్రాలు 1990 నుంచి 2020 వరకు అభివృద్ధి వ్యయంలో క్షీణతను చవిచూశాయని అధ్యయనం వెల్లడించింది. రాష్ట్ర ఆర్థికవ్యవస్థల ఆర్థికకోణాన్ని, ముఖ్యంగా అభివృద్ధికి మూలధన వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి, మెరుగైన ఉత్పాదకతలో కీలకమైన అంశాలని రవి కపూర్ తలసరి మొత్తం మూలధన వ్యయం చేసే అధ్యయన సమయంలో గమనించినట్లు పేర్కొన్నారు. 1990-91లో 475 ఉండగా, 2008- 09లో 1553కి పెరగ్గా, 2010-11లో 1332కి తగ్గింది. ఆపై 2020-21లో 1926కి పెరిగింది.

## భారీ వర్షాలతో పెరిగిన పప్పుల ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలు, వరదలతో అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. కూరగాయల నుంచి పప్పు ధాన్యాల వరకు అన్ని రేట్లు పెరిగి పోయాయి. దీనికి తోడు ఇప్పటికే బియ్యం ధరలు ఆకాశానికి చేరడంతో ఆందోళన కలిగిస్తోంది. వర్షాభావ పరిస్థితులు ఉత్పత్తిపై ప్రభావం చూపితే సరఫరాలో కొరతఏర్పడుతుంది. దీంతో అన్ని రకాల రోజువారీ వినియోగ వస్తువుల ధరలు పెరగనున్నాయి. రవాణా ఖర్చుతో పాటు హోటల్ భోజనం కూడా పెరుగుతుంది. చివరికి ఇదంతా వినియోగదారుడి జేబులపై భారాన్ని మోపనుంది. రిటైల్ మార్కెట్లో పప్పులు ఒక ధర అయితే, జియో మార్ట్, డీమార్ట్, రిలయన్స్ మార్ట్, విశాల్ మార్ట్‌లలో ఈ ధర మళ్లీ మారడాన్ని చూడవచ్చు. మసాలా దినుసుల రేట్లు కూడా భారీగానే పెరుగుతున్నాయి. జీలకర్ర, పసుపు, మిర్చి, మిరియాలు, ఇతర మసాలా దినుసుల ధరలు పెరుగుతున్నాయి. సుగంధ ద్రవ్యాల ద్రవ్యోల్బణం జులై 20 నుంచి 22శాతంపైన ఉంది. ఇది డిసెంబర్, మార్చి మధ్య రిటైల్ ద్రవ్యోల్బణానికి మరో 0.6శాతం పాయింట్లను జోడించవచ్చని ఆర్థిక నిపుణులు చెప్పారు. ఎందుకంటే తదుపరి పంట వరకు ధరలు తగ్గే అవకాశం లేదు. అయితే అధిక ధరలు సాస్‌లు, ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులు, మసాలాలు, జామ్‌ల, మిఠాయిలు మొదలైన ఇతర ఆహార ఉత్పత్తుల ధరలపై ప్రభావం చూపుతాయి. వర్షాలు కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన కొద్దిపాటి పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు అవస్థలు పడుతున్నారు. వ్యవసాయోత్పత్తులు ఇప్పటికీ మార్కెట్‌కు సక్రమంగా సరఫరా కాకపోవడంతో కూరగాయలు, కిరాణా ఉత్పత్తులు, ఎండుమిర్చి, ఇతర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలు బతకలేని వాతావరణం ఏర్పడింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా వెల్లుల్లి దిగుబడి తగ్గి ఇటీవల కేజీ రేటు రూ.300 మార్కుకు చేరిన విషయం విదితమే.




## 2023లో బెస్ట్ ఎల్ఐసి స్కీమ్స్ ఇవే..

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద జీవిత బీమా సంస్థ. మన దేశంలో నంబర్ వన్. వీటిల్లో అధిక రాబడితో పాటు పన్ను ప్రయోజనాలు కూడా ఉంటున్నాయి. ఎల్ఐసి జీవన్ శాంతి అనేది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, సింగిల్ ప్రీమియం డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్. ఇది పాలసీ మెచ్యూరిటీకి వచ్చిన తర్వాత సాధారణ చెల్లింపులను పొందేందుకు కాలక్రమేణా నిధులనుసేకరించవచ్చు. ఇది పాలసీదారులకు పదవీ విరమణ ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. దీనిలో ఫండ్‌లకు గరిష్ట పరిమితి లేదు. ఫ్లెక్సిబుల్ ప్రీమియం చెల్లింపులు చేసిన తర్వాత వ్యక్తులు యాన్యుటీ చెల్లింపుల ద్వారా జీవితకాల ఆదాయాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది. 2023 జనవరిలో ఎల్ఐసి జీవన్ శాంతి ప్లాన్స్ కోసం యాన్యుటీ రేట్లను పెంచింది. జనవరి 20, 2023న ప్రారంభించబడిన జీవన్ ఆజాద్ ఇన్సూరెన్స్ పాలసీ అనేది పరిమితి ప్రీమియంతో లభించే ప్లాన్, ఇది రక్షణలు, పెట్టుబడులను సులభతరం చేయడానికి రూపొందించబడింది. జీవన్ ఆజాద్ పన్ను ఆదాయ, మెరుగైన రాబడి, మెచ్యూరిటీ ప్రయోజనాలు, మరణ ప్రయోజనాలు వంటి అనేక ఫీచర్‌లో వస్తుంది. పాలసీదారులు గరిష్టం గా 50 యేళ్ల మెచ్యూరిటీ కాలవ్యవధితో, 70 యేళ్ల వయస్సు వరకు తీసుకోవచ్చు. రైడర్ ప్రయోజనాలలో అదనపు ఎంపికలు యాక్సిడెంట్‌డెత్, లైదా వైకల్య ప్రయోజనం తీసుకోవచ్చు. ఎల్ఐసి ప్రీమియం మినహాయింపు పొందొచ్చు. రెండేళ్లకు మించి ప్రీమియంలను తప్పకుండా చెల్లించినట్లయితే, పాలసీదారు రుణ సౌకర్యాన్ని కూడా ఎంచుకోవచ్చు. ధన్ వృద్ధి అనేది నాన్-లింక్డ్ సేవింగ్స్ ఇన్సూరెన్స్ స్కీమ్. ఎండోమెంట్ ప్లాన్‌లతో పాలసీదారులకు పొదుపు క్రమశిక్షణను కలిగిస్తుంది. మెచ్యూరిటీ బెనిఫిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొటెక్షన్, సింగిల్ ప్రీమియం, టాక్స్ బెనిఫిట్స్ వంటి బహుళ ప్రయోజనాలతో పాటు పాలసీ హోల్డర్‌లు స్కీమ్‌లలో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే టర్మ్‌ని నిర్ణయించుకోవడానికి ఎంపికలు అందుబాటులోఉన్నాయి. అయితే హామీఇవ్వగల కనీసమొత్తం రూ.1,25,000 గరిష్టంగా రూ.5000 గణిజాల్లో ఎంతైనాఉండవచ్చు. పెట్టుబడిదారులు ఈ పథకంతో పాటు రైడర్ ప్రయోజనాలను కూడా ఎంచుకోవచ్చు. నిర్ణయించిన మెచ్యూరిటీ వ్యవధి ముగిసే సమయానికి అధిక రాబడిని పొందేలా చూసుకోవచ్చు. రక్షణ, పొదుపులను సులభతరం చేసే సంయుక్త చొరవతో 2023 జులైలో జీవన్ కిరణ్ పథకాన్ని ఎల్ఐసి ప్రారంభించింది.

## 200 మంది ఉద్యోగులకు షేర్ చాట్ ఉద్వాసన

**ముంబై, డిసెంబరు 23:** ఒకపక్క ఫండింగ్ సమస్యలతో పాటు మరోపక్క వ్యాపారాలు అనుకున్నంత స్థాయిలోవృద్ధిని సాధించకపోవడంతో స్టార్టప్ ఎకోసిస్టమ్ దెబ్బతింటోంది. దీంతో వరుసగా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగిస్తూ లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియా స్టార్టప్ కంపెనీ ఇప్పటి వరకు మొత్తంగా 1.4 బిలియన్ డాలర్ల మేర మూలధనాన్ని వివిధ సందర్భాల్లో పెట్టుబడిదారుల నుంచి సమీకరించింది. యేడాది మొదట్లో జనవరి నెలలో షేర్‌చాట్ 20శాతం అంటే 500 మంది ఉద్యోగులను తొలగించింది. దీని తర్వాత అదే నెలలో షేర్ చాట్ సహ వ్యవస్థాపకులు భాను ప్రతాప్ సింగ్, ఫరీద్ అహ్సాన్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ పాత్రల నుంచి తప్పుకున్నారు. షేర్‌చాట్ పెట్టుబడిదారుల్లో టైగర్ గ్లోబల్, స్నాప్, ట్విట్టర్, లైట్‌స్పీడ్, ఎలివేషన్ కేపిటల్‌తో పాటుగా పవన్ ముంజాల్, అజయ్ శ్రీధర్ శ్రీరామ్ వంటి పరిశ్రమ ప్రముఖులు ఉన్నారు. కంపెనీ విలువ 2021లో ఒక బిలియన్ డాలర్ల మార్కును అందుకోవడంతో యూనికార్న్ హోదాను దక్కించుకుంది. కంపెనీ కొత్తగా ఫాంటసీ స్పోర్ట్స్ యాప్, లైవ్ ఆడియో చాట్ సర్వీస్ కార్యక్రమాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటి నుంచి లాభదాయకతను కొనసాగించడానికి కష్టపడుతోంది. అయితే మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 65మిలియన్ డాలర్ల కంటే తక్కువగానే నమోదైంది. ప్రస్తుత తొలగింపుల తర్వాత కంపెనీ పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య 1,500కి చేరుకుంది.




యూనీకార్న్ దిగ్గజం షేర్ చాట్ సైతం ఇదే దారిని ఎంచుకుంది. కంపెనీ తమ మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం మంది అంటే దాదాపు 200 మందిని తొలగించింది. ఇదే క్రమంలో 2023 సంవత్సరంలో కంపెనీ వాల్యుయేషన్ కూడా 1.5 బిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీ ప్రకారం దాదాపు రూ.28,300 కోట్లు క్షీణించినట్లు వెల్లడైంది. తాజా లేఆఫ్స్ కారణంగా చాలా మంది ఉద్యోగులు పింక్ స్లిప్స్ అందుకోవాల్సి వచ్చింది. కంపెనీ తన ఖర్చులను క్రమబద్ధీకరించుకుని రానున్న 4-6 త్రైమాసికాల్లో వ్యాపారాన్ని లాభదాయకంగా మార్చాలనే ఆలోచనలో ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం గూగుల్, టెమాసెక్ సపోర్ట్ ఉన్న షేర్‌చాట్ సంస్థ కొత్తగా 50 మిలియన్ డాలర్లు ఫండింగ్ పొందేందుకు చివరి దశలో ఉన్నట్లు వెల్లడైంది. దాదాపు 8 యేళ్ల కిందట ప్రారంభమైన

## వాణిజ్యం

## హెచ్‌సిఎల్‌కు షాక్..4 లక్షల కోట్ల ఎంక్యాప్ ఆనందం ఆవిరి..

**ముంబై, డిసెంబరు 23:** భారతీయ సాంకేతిక రంగం అభివృద్ధిలో హెచ్‌సిఎల్ టెక్ పాత్ర ఎంతో ఉంది. తాజాగా ఈ కంపెనీ మార్కెట్ విలువ 4 లక్షల కోట్లను దాటింది. తద్వారా ఈ ఫీట్ సాధించిన 13వ అతిపెద్ద లిస్టెడ్ కంపెనీగా అవతరించింది. అయితే సంస్థకు ఆ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదని చెప్పవచ్చు. అకస్మాత్తుగా వచ్చిపడిన ఓ పెద్ద విపత్తు నుంచి బయటపడేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతోంది. తను హ్యాండిల్ చేస్తున్న ఓ క్లౌడ్ ప్రాజెక్టు రాన్సమ్‌వేర్ దాడికి గురైనట్లు హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ తెలిపింది. ఇందుకు గల కారణాలను, భద్రతా వైఫల్యాలను అర్థం చేసుకునేందుకు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపింది. సమస్య పరిష్కారంకోసం చర్యలు తీసుకుంటున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. 'సైబర్ భద్రత, డేటా ప్రొటెక్షన్‌కు మేము అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఘటనకు గల మూల కారణాన్ని అంచనా వేయడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి వాటాదారులతో సంప్రదింపులు జరుపుతున్నాం. దీని కారణంగా మా మొత్తం నెట్‌వర్క్‌పై ఎటువంటి ప్రభావం లేదు' అని హెచ్‌సిఎల్ టెక్ తెలిపింది. ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ ప్లానింగ్ నుంచి ఓ భారీ కాంట్రాక్టును పొందినట్లు ఈ నెల 14న హెచ్‌సిఎల్ ప్రకటించింది.

## మళ్లీ కొత్త సమరానికి ఉద్యోగులు..2024 గురించి షాకింగ్ నివేదిక!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక మందగమనం కారణంగా చాలామంది ఉద్యోగులు తమ ప్రస్తుత జాబ్స్ మానేందుకు కొద్దిగా సంకోచిస్తున్నారు. అయితే 2024లో ఈట్రెండ్ పూర్తిగా మారిపోనుందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 28శాతం మందిఉద్యోగులు తమ ప్రస్తుత యజమానులను విడిచిపెట్టాలని ఉద్యోగ మార్పు గురించి ఆలోచిస్తున్నారు. వీరు కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చురుకుగా వెతుకున్నట్లు బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) సర్వేలో వెల్లడైంది. అందువల్ల యజమానులు తమ ఉద్యోగులకు నిజంగా ముఖ్యమైనది ఏమిటో అర్థం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం, పెట్టుబడి పెట్టడం గతంలో కంటే చాలా క్లిష్టమైనదిగా మారినట్లు నివేదికలో పేర్కొంది. బిసిజి ఇండియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే, అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీతో సహా మరో 8 దేశాల్లో 11వేల మంది నుంచి సేకరించిన సర్వే సమాచారం ప్రకారం ఈ వివరాలను వెల్లడించింది. వీరిలో సగం మంది పని గంటలు, వేతన చెల్లింపులు, బెనిఫిట్స్ కోసం మారుతున్నట్లు వెల్లడించారు. మరికొందరు తమకు ఇష్టమైన పనికోసం, సపోర్ట్ కోసం మారుతున్నట్లు పేర్కొన్నారు. అసలు ఉద్యోగం మారడానికి ఏది పురికొల్పుతుందని ప్రశ్నించగా, ఎక్కువ మంది ఉద్యోగులు ఫంక్షనల్ విషయాలను ప్రస్తావించినట్లు వెల్లడైంది. సంస్థ నిర్వాహకుల పట్ల తీవ్ర అసంతృప్తి, అట్రిషన్ రిస్క్ రెట్టింపు కావడంతో ముడిపడి ఉంటుంది. ప్రపంచ సగటు 28శాతంతో పోలిస్తే, ఆ సెంటిమెంట్‌తో 56శాతం మంది ఉద్యోగులు ప్రమాదంలో ఉన్నారు. వాస్తవానికి తమ మేనేజర్‌లతో ఎక్కువగా సంతృప్తి కలిగి ఉండడం రాజీనామాలు రెండింతలు కావడానికి కారణం అవుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.